నిర్మల జగ్గారెడ్డికి కార్మిక పోరాట సమితి ఆధ్వర్యంలో సన్మానం

నవతెలంగాణ-సదాశివపేట



సదాశివపేట పట్టణంలోని బసవసేవ సదన్ ఫంక్షన్ హాల్‌లో టీజీ ఐఐసీ చైర్మెన్ తూర్పు నిర్మల జయప్రకాశ్ రెడ్డిని కార్మిక పోరాట సమితి అధ్యక్షులు కొత్తగొల్ల చంద్రశేఖర్, ఎంఆర్‌ఎఫ్ కార్మికుల సమక్షంలో సన్మానించారు. ఈ సందర్భంగా నిర్మల జయప్రకాశ్ రెడ్డి మాట్లాడుతూ.. కార్మికులకు ఎల్లవేళలా జగ్గారెడ్డి మద్దతు ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక పట్టణ మరియు మండల కాంగ్రెస్ నాయకులు మునిపల్లి సత్యనారాయణ, రామ్ రెడ్డి, కంది కృష్ణ, పట్నం సుభాష్, పిల్లోడి విశ్వనాథం, అరుణ్, చిరు, నాగరాజు, గుండు రవి, శంకర్ గౌడ్, వాజీద్ ,లతీఫ్, కూన సంతోష్, శోభ, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు మెడల్స్ బహుకరణ

నవతెలంగాణ-జోగిపేట



మిత్ర-88 తరపున పదో తరగతి టాపర్స్‌కు గత 11 ఏండ్లుగా మెరిట్ మెడల్స్‌తో పాటు క్యాష్ ఆవార్డ్స్ అందిస్తున్నట్టు మిత్ర-88 బృందం అధ్యక్షులు డాక్టర్ ఆకుల వెంకటేశం తెలిపారు. జోగిపేట ప్రభుత్వ ఉన్నత బాలుర పాఠశాల చెందిన పదో తరగతిలో మొదటి, ద్వితీయ స్థానాల్లో నిలిచిన దేవకి నందన్‌కు అల్లే చిన్న మల్లయ్య స్మారక బంగారు పతకంతో పాటు నగదు పురస్కారం, వివేక్‌కు ఆకుల శంకరమ్మ స్మారక సిల్వర్ మెడల్, ఇతరులకు షాజద్దీన్ స్మారక మెడల్స్ అందించినట్లు వెంకటేశం తెలిపారు. ఈ కార్యక్రమంలో అల్లే శ్రీకాంత్ (అడ్వకేట్), సార ప్రభాకర్, రాజగుప్తా, సాయిరాం, మల్లేశం, భగవాన్ రెడ్డి, సురేష్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు నరేష్ కుమార్ , ఉపాధ్యాయులు ఆకుల మానయ్య, నరోత్తం కుమార్, అనిల్ కుమార్, విబి శ్రీనివాస్, సుభద్రంగిదేవి, మంజుల, తదితరులు పాల్గొన్నారు.

ఇంటి వద్దనే ప్రసవం చేసిన 108 సిబ్బంది

నవతెలంగాణ-జహీరాబాద్



జహీరాబాద్ పట్టణంలోని మాణిక్ ప్రభు స్ట్రీట్‌కు చెందిన నందినికి గురు వారం రోజున పురిటి నొప్పులు రావడ ంతో 108కి సమాచారం అందచేశారు. 108 సిబ్బంది బాధితురాలి ఇంటికి వచ్చే సరికి.. నందిని తీవ్ర పురిటి నొప్పులతో బాధపడుతున్నది. దాంతో ఆమెను ఇంట్లోనే ఆమెకు ఆన్‌లైన్ ద్వారా సుఖ ప్రసవం చేశారు. ఈ కాన్పులో మగ బిడ్డ జన్మనిచ్చింది. ప్రసవం అనంతరం వారిని స్థానిక కమ్యూనిటీ వైద్యశాలకు తరలించి.. తల్లీబిడ్డకు చికిత్స అందించారు. చాకచక్యంతో వ్యవహరించి.. సుఖ ప్రసవానికి సేవలు అందించిన సంగమేశ్వర్‌ను స్థానికులు అభినందించారు.

నాగలిగిద్ద ఎంపీడీఓకు ఉత్తమ అవార్డు



నవతెలంగాణ-మనూర్

నాగలిగిద్ద ఎంపీడీఓకు ఉత్తమ ఉద్యోగి అవార్డు దక్కింది. ఈ మేరకు స్వసంత్ర దినోత్సవం సందర్భంగా గురు వారం సంగారెడ్డిలో మంత్రి దామోదర్ చేతుల మీదుగా ఆయన ప్రశంసా పత్రం అందుకున్నారు. ఆయనతో పాటు మనూర్ ఎంపీడీఓ కార్యాలయం సీనియర్ అసిస్టెంట్ వివేకానంద కూడా ప్రశంస పత్రం అందుకున్నారు. ఉమ్మడి మనూర్ మండల అధికారులు మంత్రి చేతుల మీదుగా ప్రశంస పత్రం అందుకోవడం పట్ల స్థానిక ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

ఉత్తమ సీఐగా శివలింగం..

నవతెలంగాణ-జహీరాబాద్



ఇటీవలే జహీరాబాద్ సీఐగా బాధ్యతలు చేపట్టిన శివలింగం ఉత్తమ సీఐ అవార్డుకు ఎంపికయ్యారు. 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా జిల్లా కేంద్రమైన సంగారెడ్డిలో మంత్రి దామోదర్ రాజా నరసింహ చేతుల మీదుగా ప్రశంసా పత్రాన్ని గురువారం అందుకున్నారు. జహీరాబాద్ సీఐగా బాధ్యతలు చేపట్టిన మరుసటి రోజే.. బస్సులో తరలిస్తున్న రెండు కిలోల బంగారం దొంగతనం కేసును చేధించడంలో చురుగ్గా వ్యవహరించినందుకు ఉత్తమ సీఐగా ఎంపిక చేసినట్లు తెలిసింది. ఈ సందర్భంగా శివలింగం మాట్లాడుతూ ఈ అవార్డుకు ఎంపిక చేసిన జిల్లా ఎస్పీ రూపేష్ మరియు జిల్లా ఉన్నత అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.

గుంజేటి పంచాయతీకి ఉత్తమ అవార్డు



నవతెలంగాణ-న్యాల్‌కల్

మండలంలోని గుంజెటికి ఉత్తమ పంచాయతీ అవార్డు దక్కింది. జిల్లా కేంద్రంలో గురువారం జరిగిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ, కలెక్టర్ వల్లూరి క్రాంతి, ఎస్పీ రూపేష్ చేతుల మీదుగా గుంజేటి గ్రామ పంచాయతీ కార్యదర్శి సంతోష్‌కుమార్, గ్రామ స్పెషల్ ఆఫీసర్ సురేష్‌లు అవార్డును అందుకున్నారు. గ్రామ పంచాయతీలో మెరుగైన పనులు చేయడంతో అవార్డు దక్కినట్టు ఎంపీడీఓ సురేష్ అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ చంద్రశేఖర్, డీపీఓ సాయిబాబా, పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

ఇష్ట జూనియర్ కాలేజీలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

నవతెలంగాణ-సంగారెడ్డి



సంగారెడ్డిలోని ఇష్ట జూనియర్ కాలేజ్‌లో 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఇష్ట జూనియర్ కాలేజ్ డైరెక్టర్ వినోద్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ముఖ్యఅతిథిగా మేనేజింగ్ డైరెక్టర్ ఇష్ట గ్రూప్ ఆఫ్ ఇన్స్టిట్యూషన్స్ కార్తీక్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వినోద్ మాట్లాడుతూ.. ఎందరో త్యాగాల ఫలితంగా స్వాతంత్రం వచ్చిందన్నారు. వారి పోరాట పటిమ స్ఫూర్తిని విద్యార్థులు అలవరించుకోవాలన్నారు. విద్యార్థులు బాగా చదువుకొని మంచి ప్రయోజకులై దేశానికి తల్లిదండ్రులకు పేరు తీసుకు రావాలని కోరారు. విద్యార్థుల సంస్కృతి కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రవి కిరణ్ రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ షేక్ ఇబ్రహీం, విద్యార్థులు, కళాశాల అధ్యాపక బృందం, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

బైక్, కారు ఢీ.. వ్యక్తి మృతి



నవతెలంగాణ-హత్నూర

బైక్ అదుపు తప్పి కారును ఢీకొట్టడంతో ఓ వ్యక్తి మృతి చెందాడు. ఈ ఘటన హత్నూర పోలీస్ స్టేషన్ పరిధిలో బుధవారం జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. సాధునగర్ గ్రామానికి చెందిన అమూడూరి వెంకటేశం(49) కిరాణా సామాగ్రి తీసుకోవడానికి దౌల్తాబాద్‌కి వెళ్ళాడు. సామాను తీసుకొని తిరిగి తన గ్రామానికి వస్తుండగా మల్క్యాపూర్ గ్రామ శివారులోని రెస్టెల్ సిరామిక్ గేటు వద్ద బైక్ అదుపు తప్పి ఎదురుగా వస్తున్న కారును ఢీకొట్టింది. దాంతో వెంకటేశం తలకు త్రీవగాయాలై రక్తస్రావం జరిగి అక్కడికి అక్కడే మృతి చెందాడు. మృతుని కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై సుభాష్ తెలిపారు.

జాతీయ జెండాకు ఘోర అవమానం

నవతెలంగాణ-రాయపోల్



స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా ఊరూరా వాడవాడలా త్రివర్ణ పథకాన్ని ఎగురవేసి స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను యావత్ భారతదేశ ప్రజలు ఘనంగా నిర్వహిస్తారు. కానీ కొంతమంది నిర్లక్ష్యం వలన భారత జాతీయ జెండాకు అవమానం జరిగేలా ఆవిష్కరణలు చేస్తుంటారు. దౌల్తాబాద్ మండలం ఇందుప్రియాల్ గ్రామంలో జాతీయ జెండాకు తీవ్ర అవమానం జరిగింది. గురువారం స్వాతంత్ర దినోత్సవ వేడుకలో భాగంగా దౌల్తాబాద్ మండల పరిధిలో అన్ని గ్రామాలలో ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు, యువజన సంఘాలు, వివిధ కార్యాలయం వద్ద జాతీయ జెండాలు ఎగురవేసి స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు నిర్వహించుకున్నారు. ఇందుప్రియాల్ అంబేద్కర్ విగ్రహం వద్ద ఎగిరేసిన జాతీయ జెండాను తల క్రిందులుగా ఎగురవేసి అవమానించారు. గ్రామంలోని ఉపాధ్యాయులు, అధికారులు, యువజన సంఘాల నాయకులు, రాజకీయ నాయకులు అందరి సమక్షంలోనే జాతీయ జెండాకు అవమానం జరగడం విడ్డూరం. జెండాను పూర్తిస్థాయిలో ఎగురవేసి అందరూ చప్పట్లు కొడుతూ నినాదాలు ఇచ్చిన తరువాత తేరుకొని మళ్లీ జెండాను కిందికి దింపి సరైన పద్ధతిలో జాతీయ జెండాను ఎగురవేశారు. జాతీయ జెండా ఎగరవేయడంలో అవగాహనలేకనే ఇలాంటి చర్యలు జరుగుతాయని జాతీయ జెండా ఎగురవేయడంలో ఇలాంటి సంఘటనలు పునరావృత్తం కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అక్కడ ఉన్న అధికారులు, ప్రజలు సూచించారు.

నవ తెలంగాణ- గజ్వేల్



గజ్వేల్ మున్సిపల్ కార్యాలయం ఎదుట జాతీయ జెండాను మున్సిపల్ పాలకవర్గం, అధికారులు తలకిందులుగా ఎగురవేశారు. వెంటనే తేరుకున్న వారు తమ తప్పిదం గమనించి చింతించారు. కాగా సోషల్ మీడియాలో ఈ విషయం వైరల్ కావడంతో జాతీయ జెండాను ఉల్టా ఎగరవేసిన ప్రజాప్రతినిధులు అధికారులపై చర్యలు తీసుకోవాలని పోలీస్ స్టేషన్లో బీజేపీ నాయకులు ఫిర్యాదు చేశారు.

24న సహారా ఇంక్లుసివ్ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఫ్రీడమ్ వాక్

నవతెలంగాణ-సంగారెడ్డి



సహారా ఇంక్లుసివ్ హాస్పిటల్ ద్వారా జిల్లా వ్యాప్తంగా ఒక డి-అడిక్షన్ అవార్‌నెస్ క్యాంపైన్ నిర్వహిస్తున్నామని.. అందులో భాగంగా ఈనెల 24న ఫ్రీడమ్ వాక్ చేపటనున్నట్టు సహారా మేనేజింగ్ డైరెక్టర్ శంకర్ మఠం తెలిపారు. మంత్రి దామోదర్ రాజనర్సింహ, టీజీ ఐఐసీ చైర్మెన్ నిర్మల జగ్గారెడ్డి, జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరి, జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్ చేతుల మీదుగా అడిక్షన్ క్యాంపెయిన్ పోస్టర్‌ను గురువారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. జిల్లా వ్యాప్తంగా జరిగే కార్యక్రమాల్లో ప్రజలందరూ పాల్గొని అడిక్షన్ పట్ల జాగ్రత్త వహించాలన్నారు. సహారా చేస్తున్న కృషిని అభినందించారు. ఈ సందర్భంగా మేనేజింగ్ డైరెక్టర్ శంకర్ మఠం మాట్లాడుతూ.. మంత్రి సూచనల మేరకు జిల్లా కలెక్టర్, ఎస్పీ మార్గదర్శకత్వంలో సహారా సంస్థ తమ సహారా ఇంక్లుసివ్ హాస్పిటల్ ద్వారా జిల్లా వ్యాప్తంగా ఒక డి-అడిక్షన్ అవార్నేస్స్ క్యాంపైన్ నిర్వహిస్తున్నట్లు చెప్పారు. కాలేజీలు, స్కూల్స్, కమ్యూనిటీస్ ఇతర మార్గాల ద్వారా డి-అడిక్షన్ ప్రోగ్రాం నిర్వహించి.. ప్రజలను అడిక్షన్ నుండి దూరంగా ఉంచే ప్రయత్నంగా చేయడానికి 9 నెలల పాటు ఈ కాంపైన్‌ని జిల్లా అంతటా నిర్వహించన్నుట్టు చెప్పారు. దాంట్లో భాగంగా జిల్లా స్థాయి సంగారెడ్డిలో 26 కార్యక్రమాలు, డివిజన్ స్థాయిలో 10 కార్యక్రమాలు , రెవెన్యు డివిజన్లలో మరియు గ్రామ స్థాయిలో 50 కార్యక్రమాలు చేపడతామన్నారు. వీటి ద్వారా ప్రజలకు అడిక్షన్ మీద అవగాహనను, అడిక్షన్ నుండి దూరంగా ఉండటానికి కావాల్సిన నైపుణ్యాన్ని నేర్పిస్తామన్నారు. సంగారెడ్డిలో ప్రప్రథమంగా డి-అడిక్షన్ సెంటర్ ని ప్రారంభించిథెరపి అందించడానికి ఏర్పాటు చేశామన్నారు. మొట్టమొదటి కార్యక్రమంగా (ఫ్రీడమ్ వాక్)-వ్యసనం నుంచిదూరంగా అనే ఒక కార్యక్రమం పేరుతొ 3కే రన్ ఈనెల 24 తారీకున కలెక్టరేట్ ఆఫీస నుండి ఎయస్. పి. ఆఫీస్ వరకు నిర్వహించన్నుట్టు చెప్పారు.

అసాంఘిక కార్యక్రమాల జోలికి వెళ్లొద్దు



నవతెలంగాణ-పటాన్‌చెరు

ఎలాంటి అసాంఘిక కార్యక్రమాల జోలికి వెళ్లకుండా దూరంగా ఉండాలని పటాన్ చెరు సీఐ ప్రవీణ్ రెడ్డి ట్రాన్స్ జెండర్స్‌కు సూచించారు. పటాన్‌చెరు పారిశ్రామిక వాడలో గత కొంతకాలంగా ఔటర్ రింగ్ రోడ్డు సర్వీస్ రోడ్డు, ఇతర రహదారుల పక్కన ప్రజలను ఇబ్బందులకు గురి చేసే విధంగా వారి ప్రవర్తన ఉన్నదని పటాన్‌చెరు పోలీసుల దృష్టికి వచ్చింది. బుధవారం రాత్రి మండలంలోని ఔటర్ రింగ్ రోడ్డు సమీపంలో గల హెూటల్స్, రహదారుల పక్కన వచ్చిపోయే పాదచారులకు ఇబ్బంది కలిగించే విధంగా వారు చేస్తుండడంతో పటాన్‌చెరు పోలీసులు పోలీస్ స్టేషన్‌కు పిలిపించారు. ఈ సందర్భంగా సీఐ వారికి అవగాహన కల్పిం చారు. అసాంఘిక కార్యక్రమాలకు దూరంగా ఉంటూ జనజీవన స్రవంతిలో మంచి నడవడిక పెంపొందించుకునేలా ఉత్తమ వ్యక్తులుగా జీవించా లన్నారు. గాంజా, డ్రగ్స్ ఇతర వ్యసనాలకు దూరంగా ఉంటు సమాజంలో మంచి గుర్తింపు తెచ్చుకునేలా వారి నడవడిక ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు బహుమతులు అందజేసిన పట్నం నిర్మలా దేవీ

నవతెలంగాణ-సంగారెడ్డి



మండలంలోని ఫసల్‌వాది జెడ్పీహెచ్‌ఎస్ స్కూల్‌లో స్వతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా.. 2023-24 సంవత్సరంలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు పట్నం మాణిక్యం ఫౌండేషన్ తరపున నిర్మలా దేవీ బహుమతులు అందజేశారు. కాగా స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా పాఠశాలలో గురువారం ఘనంగా వేడుకలు చేపట్టారు. ఈ సందర్భంగా ఈ పాఠశాల నుంచి జిల్లా స్థాయిలో పదో తరగతలో 9.5, 9.3, 9.2 జీపీఏ సాధించిన విద్యార్థులకు పట్నం మాణిక్యం ఫౌండేషన్ తరపున మొదటి బహుమతిగా రూ.8000, రెండో బహుమతిగా రూ.6000, మూడో బహుమతి రూ.5000 చొప్పున మొత్తం 6 మంది విద్యార్థులకు మనీ ప్రైస్‌తో పాటు స్వీట్ బాక్స్‌ను ఫసల్వది మాజీ ఉపసర్పంచ్ పట్నం నిర్మల దేవి అందజేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. పట్నం మాణిక్యం ఫౌండేషన్ ద్వారా ప్రతి పేద కుటుంబానికి, విద్యార్థులకు అండగా నిలుస్తున్నామన్నారు. ప్రతి విద్యార్థి కూడా ఈ విద్యార్థులను ఆదర్శంగా తీసుకొని చదువులో రాణించాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు,గ్రామ పెద్దలు, గ్రామ యువత పాల్గొన్నారు.

సెయింట్ ఆంథోనీస్ హైస్కూల్‌లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు





నవతెలంగాణ-సంగారెడ్డి

సంగారెడ్డి శాంతినగర్‌లో గల సెయింట్ ఆంథోనీస్ హైస్కూల్ లో 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. ముందుగా జాతిపిత మహాత్మాగాంధీ చిత్రపటం ఎదుట జ్యోతి ప్రజ్వలన గావించి పూలమాలతో అలంకరించారు. అనంతరం సెయింట్ ఆంథోనీస్ విద్యాసంస్థలు అధినేత ఈ.సలోమోన్ రెడ్డి మువ్వన్నెల జెండాను ఎగరవేసి సామూహికంగా జాతీయ గీతాలాపన చేశారు. చిరంజీవి అస్మిత స్వాగత నృత్యగీత ప్రదర్శించారు. ఎన్‌సీసీ విద్యార్థులు కవాతు నిర్వహించారు. విద్యార్థులు చేపట్టిన సాంస్కృతిక కార్యక్రమాలు విద్యార్థులకు ఎంతగానో అలరించాయి. స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా ఏర్పాటు చేసిన వివిధ పోటీల్లో విజయం సాధించిన బాలబాలికలకు పాఠశాల యాజమాన్యం వారు బహుమతి ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో. పాఠశాల డైరెక్టర్ ఈ.విజయ్ కుమార్‌రెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఈ.కరుణాకర్‌రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ యల్.ప్రదీప్ కుమార్, అడ్మినిస్ట్రేటివ్ హెడ్ ఈ.జయబాలరెడ్డి, అకాడమిక్ డైరెక్టర్ ఈ.అరుణారెడ్డి, ఉపాధ్యాయులు , విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

సెయింట్ ఆన్స్ పాఠశాలలో..

సెయింట్ ఆన్స్ పాఠశాలలో స్వాతంత్ర్య దినోత్సవ సంబరాలు ఘనంగా నిర్వహించారు. పాఠశాల కరస్పాండెంట్ కె.అంథోనిరెడ్డి గాంధీ చిత్రపటానికి పుష్పమాలతో అలంకరించి, జాతీయ పతాకా విష్కరణ గావించారు. విద్యార్థి నాయకులుగా ఎన్నికైన వారికి అభినందనలు తెలియజేస్తూ భాద్యతలను అప్పగించారు. పాఠశాల కరస్పాండెంట్ కె.ఆంథోనిరెడ్డి మాట్లాడుతూ.. సుదీర్ఘ స్వాతంత్ర సమరంలో ఎందరో ప్రాణాలొడ్డారని, వారి త్యాగం అజరామరమని, వారు ఆదర్శ పథ నిర్దేశకులని తెలిపారు. స్వతంత్ర్య భారతం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలంటే చదువే మార్గమన్నారు.ఈ కార్యక్ర మంలో పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. షాహిద్ భగత్ సింగ్ స్వాతంత్ర పోరాట చరిత్రను దృశ్య కావ్యంగా చూపిన తీరు పలువురిని ఆకర్షించింది. పలు రకాల క్రీడాల్లో గెలుపొందిన వారికి బహుమతులు అందజేసారు. ఈ కార్యక్రమం విజయవంతం కావడానికి సహకరించిన తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు, విద్యార్థులకు ప్రత్యేక అభినందనలు తెలిపారు.

ఇది మీ ప్రభుత్వం.. ప్రజా ప్రభుత్వం

- స్వాతంత్ర వేడుకల్లో ప్రభుత్వ సలహాదారు కే కేశవరావు



నవతెలంగాణ-హవేలి ఘనాపూర్

నేటి కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం మీ ప్రభుత్వమని ప్రజా ప్రభుత్వమని తెలంగాణ ప్రభుత్వ సలహాదారు డాక్టర్ కే కేశవరావు అన్నారు. స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా కేంద్రంలోని పోలీసు పరేడ్ గ్రౌండ్లో నిర్వహించిన స్వాతంత్ర దినోత్సవ వేడుకలకు ముఖ్యఅతిథిగా తెలంగాణ ప్రభుత్వ సలహాదారు డా: కే .కేశవరావు హాజరు కాగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ పుష్ప గుచ్ఛం అందించి స్వాగతం పలికారు. అనంతరం ముఖ్య అతిథి డాక్టర్ కే కేశవరావు జాతీయ పతాకావిష్కరణ భావించి పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం జిల్లా ప్రజలనుద్దేశించి రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాల ప్రగతి పై ప్రసంగించారు. స్వాతంత్ర సమర యోధుల కుటుంబాలను సన్మానించారు.ఉత్తమ సేవలందించిన పోలీస్, అధికారులకు సేవా పథకాలను అందించారు.ఈ వేడుకలలో స్థానిక శాసనసభ్యులు డా: మైనం పల్లి రోహిత్ రావు ,జిల్లా అదనపు కలెక్టర్ వేంకటేశ్వర్లు, జిల్లాఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి, అదరపు ఎస్పీ మహేందర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ ప్రభుత్వ సలహాదారు డాక్టర్ కె. కేశవరావు మాట్లాడుతూ స్వాతంత్ర్య సాధనలో ఎన్నో కష్ట నష్టాలకు ఓర్చి తమ సర్వస్వాన్ని త్యాగం చేసిన ఎందరో మహనీయులను స్మరించుకున్నారు. సీఎం ఏ.రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రజాసమస్యల పరిష్కారంలో ముందుంజలో ఉందన్నారు. విద్యార్థిని విద్యార్థులు చేసిన వివిధ సంస్కృతిక కార్యక్రమాలు, శకటాల ప్రదర్శన, ఫైర్ ఇంజన్ ప్రదర్శన, అలరించాయి వారిని ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు జిల్లా అధికారులు, ప్రజా ప్రతినిధులు, రాజకీయ నాయకులు, మహిళలు, స్వాతంత్ర పోరాట యోధుల కుటుంబికులు,విద్యార్థులు, తల్లిదండ్రులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఈ క్రషర్లు మాకొద్దు..



నవతెలంగాణ-జిన్నారం

మండల పరిధిలోని రాళ్లకత్వ గ్రామంలోని క్రషర్లు మాకొద్దు బాబోయ్ అంటూ గ్రామస్తులు గురువారం శాంతియుతంగా రోడ్డుపై బైఠాయింపు చేశారు. అంతకుముందు గ్రామంలో స్వాతంత్ర దినోత్సవ సంబరాలు జరిపి.. అనం తరం కంకర క్రషర్లకు వ్యతిరేకంగా నిరసన తెలిపారు. క్రషర్ల రహిత రాళ్లకత్వ గ్రామంగా సహజసిద్ధమైన గ్రామీణ పరిస్థితులే ఉండాలని విజ్ఞప్తి చేశారు.

అట్టహాసంగా స్వాతంత్ర్య దినోత్సవ సంబురాలు

- ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి దామోదర రాజనర్సింహా



నవతెలంగాణ-సంగారెడ్డి

సంగారెడ్డి జిల్లా కేంద్రంలోని పోలీస్ పరేడ్ గ్రౌండ్లో 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు గురువారం అట్టహాసంగా జరిగాయి. ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు పండుగ వాతావరణంలో పంద్రాగస్టు కార్యక్రమాలు కొనసాగాయి. ఈ వేడుకలకు జిల్లా యంత్రాంగం విస్తృత స్థాయిలో ఏర్పాట్లు చేసింది. ముఖ్య అతిథిగా రాష్ట్ర వైద్య ఆరోగ్య అండ్ కుటుంబ సంక్షేమం, సైన్సు అండ్ టెక్నాలజీ మంత్రి దామోదర రాజనర్సింహ హాజరై.. జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అంతకుముందు పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం స్వాతంత్ర్య సమరయోధులను ఘనంగా సన్మానించారు. జిల్లా ప్రగతి నివేదికను వివరిస్తూ ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. వివిధ శాఖల ద్వారా అమలవుతున్న కార్యక్రమాలు, సాధించిన ప్రగతిని తెలిపేలా కొనసాగిన శకటాల ప్రదర్శనను తిలకించారు. రాష్ట్ర ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ పథకాలు, కార్యక్రమాల గురించి తెలియజేస్తూ, ఆకట్టుకునే రీతిలో శకతాల ప్రదర్శన కొనసాగింది. అనంతరం ఉత్తమ సేవలు అందించిన ఉద్యోగులకు ప్రశంసాపత్రాలు బహూకరించారు. వివిధ శాఖలు ఏర్పాటుచేసిన ప్రదర్శనశాలలను తిలకించారు . అనంతరం జిల్లా మహిళా సమాఖ్య సభ్యులకు రెండువందల యాభై ఐదు కోట్ల పది లక్షల రూపాయలచెక్ ను అందించారు . పంద్రాగస్టు వేడుక సందర్భంగా చిన్నారుల సాంస్కృతిక ప్రదర్శనలు ఆహుతులను అలరింపజేశాయి. ప్రభుత్వ , ప్రయివేటు పాఠశాలల విద్యార్థులు సాంస్కృతిక, దేశభక్తి గేయాలపై చూడచక్కగా ప్రదర్శనలు చేశారు. ఈ సందర్భంగా చిన్నారులను మంత్రి, జిల్లా కలెక్టర్, ప్రత్యేకంగా అభినందిస్తూ, బహుమతులు ప్రదానం చేశారు. ఈ వేడుకల్లో తెలంగాణ రాష్ట్ర పరిశ్రమల మౌలికవసతుల చైర్మెన్ నిర్మలా జయప్రకాష్ రెడ్డి, జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు, జిల్లా ఎస్‌పి రూపేష్, అదనపు కల్లెక్టర్‌లు చంద్రశేఖర్ ,మాధురి, ట్రైనీ కలెక్టర్ మనోజ్, సంగారెడ్డి మునిసిపల్ చైర్మన్ విజయలక్ష్మి అన్ని శాఖలకు చెందిన అధికారులు, సిబ్బంది, స్వాతంత్ర్య సమర యోధులు, ప్రజలు, విద్యార్థులు పాల్గొన్నారు.

గోపనపల్లిలో చిరుత సంచారం

- భయాందోళనలో ప్రజలు.. ఫోన్లలో చిత్రీకరణ
- నిజంగానే చిరుత సంచరించినట్టు ఫారెస్ట్ అధికారుల నిర్ధారణ



నవతెలంగాణ-జహీరాబాద్

మొగుడంపల్లి మండలంలోని గోపనపల్లి గ్రామ పరిధిలో గల పంట పొలాల్లో గురువారం రోజున చిరుత పులి సంచారం కలకలం రేపింది. పంట పొలాల వద్ద పనులు చేసుకుంటున్న రైతులకు చిరుత కనిపించడంతో భయాందోళనలకు గురై చెట్లపైకి ఎక్కి చిరుత సంచారాన్ని మొబైల్ ఫోన్లో చిత్రీకరించారు. చప్పుడు చేస్తూ టపాకాయలు కాలుస్తూ చిరుతను తరిమేందుకు ప్రయత్నం చేశారు. అంతేకాకుండా ఈ విషయమై ఫారెస్ట్ అధికారులకు సమాచారం అందజేశారు. అధికారులు సైతం అక్కడ సంచరించింది చిరుతే అని నిర్ధారణ చేశారు. ఈ సందర్భంగా ఇన్చార్జి ఎఫ్‌ఆర్‌ఓ దేవిలాల్ మాట్లాడుతూ.. రైతులు పొలాల వద్దకు వెళ్లేటప్పుడు కట్టెలను పట్టుకుని వెళ్లాలని సూచించారు. రెండ్రోజుల్లో పూర్తిస్థాయిలో విచారణ జరిపి తమ సిబ్బందితో చిరుతను పట్టుకునేందుకు చర్యలు చేపడతావన్నారు. రైతులు, ప్రజలు ఒంటరిగా వెళ్లకుండా ఇద్దరు ముగ్గురు కలిసి అల్లరి చేసుకుంటూ వెళ్లాలన్నారు.

ఎందరో మహనీయుల త్యాగం ఫలితమే స్వాతంత్ర్య దినోత్సవం

నవతెలంగాణ మెదక్ రీజియన్ మేనేజర్ రేవంత్ కుమార్

నవతెలంగాణ-సంగారెడ్డి

ఎందరో మహనీయుల త్యాగ ఫలితంగానే మన దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించిందని నవతెలంగాణ మెదక్ రీజయన్ మేనేజర్ రేవంత్ కుమార్ అన్నారు. 78వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా సంగారెడ్డి జిల్లా కేంద్రంలోని నవతెలంగాణ కార్యాలయం ఎదుట గురువారం రోజున జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. స్వాతంత్ర్యం వచ్చి 78 ఏండ్లు గడుస్తున్నా.. నేటికీ పాలకులు పేదరికం, నిరుద్యోగం రూపుమాపలేకపోయారన్నారు. సంపూర్ణ అక్షరాశ్యత సాధించలేకపో యారన్నారు. పాలకుల విధానాలతో సహజ సంపద కార్పొరేట్ మయం అవుతున్నదని ఆరోపించారు. బొగ్గు, విద్యుత్, రైల్వే, ఖనిజాలు, ఇలాంటి అనేక సహజ వనరులను ప్రభు త్వాలు కొంతమంది చేతుల్లో పెడుతున్నాయన్నారు. మీడియా రంగంలో కార్పొరేట్ వ్యవస్థ వచ్చిన తర్వాత ప్రజల కు ఉపయోగపడే వార్తలు కనుమరుగు అయ్యాయన్నారు. నవతెలంగాణ మాత్రం శ్రామిక వర్గం, కష్ట జీవులు పక్షాన నిలబడి నిర్భయంగా వార్తలు రాస్తున్నదన్నారు. ఒకవైపు మతోన్మాద విధానాలు, మరొకవైపు కార్పొరేట్ విధానాలు వ్యతిరేకంగా పోరాడాల్సిన బాధ్యత అందరిపై ఉన్నదన్నారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది అనిల్, ప్రవీణ్, శ్రీనివాస్, బాలరాజు, రజిత, అంజమ్మ, మమత తదితరులు పాల్గొన్నారు.



పంచవటిలో మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి..

- ఈనెల 18న ఆసుపత్రి ప్రారంభం
- ముఖ్య అతిథులుగా హాజరుకానున్న వైద్య ఆరోగ్య మంత్రి




నవతెలంగాణ-న్యాల్‌కల్

మండలంలోని రాఘవపూర్ శివారులో గల పంచవటి సరస్వతి ఆలయం మల్టీస్పెషాలిటీ హాస్పిటల్‌ను ఈనెల 18న ప్రారంభించనున్నట్టు ఆలయ పీఠాధిపతి కాశీనాథ్ బాబా తెలిపారు. వైద్యారోగ్య మంత్రి దామోదర రాజ నర్సింహ ముఖ్య అతిథిగా హాజరై 18న ఉదయం 11:30 గంటలకు ఆసుపత్రిని ప్రారంభిస్తారన్నారు. అంతేకాకుండా ఎంపీ, ఎమ్మెల్యే, ప్రముఖులు, ఆశ్రమ మహారాజ్‌లు ప్రారంభానికి హాజరవుతా రన్నారు. పేద ప్రజలను దృష్టిలో పెట్టుకుని ఆలయ భక్తుల సహకారంతో మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి నిర్మాణం చేపట్టినట్టు తెలిపారు. స్థానికులకు సమీప మండల నారాయణఖేడ్, రాయికోడ్, న్యాల్‌కల్ మండల గ్రామాల ప్రజలకు తక్కువ ఖర్చుతో వైద్య సేవలు అందుతాయన్నారు. నలుగురు డాక్టర్లు అందుబాటులో ఉంటారన్నారు. 24 గంటలు వైద్యం అందిస్తామన్నారు.

సామాజిక న్యాయం ప్రభుత్వ లక్ష్యం

- స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో రాష్ట్ర రవాణా, వెనకబడిన తరగతుల సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్



నవ తెలంగాణ-సిద్దిపేట

అన్ని వర్గాలకు స్వేచ్ఛ, సామాజిక న్యాయం, సమాన అవకాశాలు దక్కాలన్నదే తమ ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర రవాణా, వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. 78వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో జాతీయ జెండాను మంత్రి ఎగరవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఎనిమిది రోజులలో ప్రజా పాలన కార్యక్రమం ద్వారా జిల్లా వ్యాప్తంగా 3,25,214 దరఖాస్తులను ప్రజల నుంచి స్వీకరించినట్లు తెలిపారు. జిల్లాలో ఇప్పటివరకు రెండు కోట్ల 23 లక్షల మంది మహిళలు ఉచిత బస్సు ప్రయాణం చేశారని, 82 కోట్ల లబ్ధి పొందారన్నారు. రాజీవ్ ఆరోగ్యశ్రీని ఐదు లక్షల నుంచి పది లక్షలకు పెంచడం జరిగిందని, జిల్లాలో 15,516 16 మంది చికిత్స చేయించుకున్నారని, ఇందుకు ప్రభుత్వం రూ.34.39 కోట్లు ఖర్చు చేసిందన్నారు. నిరుపేదలకు ఇండ్లు ఉండాలనే లక్ష్యంతో ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద ప్రతి నియోజకవర్గానికి 3500 గృహాలు నిర్మించడం జరుగుతుందన్నారు. మహాలక్ష్మి పథకం కింద 500 కే గ్యాస్ అందిస్తున్నామని, గృహ జ్యోతి కింద జిల్లాలో 1,89,806 కుటుంబాలు లబ్ది పొందాయని, ప్రభుత్వం 28 కోట్లు సబ్సిడీ అందించిందన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రైతు రుణమాఫీలో మొదటి విడతలో 53,129 మందికి 290 కోట్లు, రెండో విడతలో 27, 875 మందికి 277 కోట్లు వారి ఖాతాలో జమ చేయడం జరిగిందన్నారు. మహిళల అభివృద్ధి కోసం మహిళా శక్తి పథకం తీసుకొచ్చినట్లు తెలిపారు. రైతులకు శాస్త్రవేత్తలతో అవగాహన సదస్సులు ఏర్పాటు చేశామని, విత్తనాలు అందుబాటులో ఉంచామని, ఉద్యాన, పట్టు పరిశ్రమ, ఆయిల్ ఫామ్ సాగు జిల్లాలో జరుగుతుందన్నారు. జిల్లాలో ప్రతినెల 41 కోట్ల రూపాయల పించన్లను పంపిణీ చేస్తున్నామన్నారు. జిల్లాలో ఇప్పటివరకు 20 లక్షల మొక్కలు నాటడం జరిగిందన్నారు. హుస్నాబాద్ స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గాలలో 1.06 లక్షల ఎకరాల ఆయకట్టును గౌరవెల్లి ప్రాజెక్టు నీటితో స్థిరీకరించేందుకు రూ.431.30 కోట్లతో పెండింగ్ పనులను పూర్తి చేయనున్నట్లు తెలిపారు. 42 కోట్ల తో 840 పాఠశాలల్లో అత్యవసర పనులను పూర్తి చేసుకున్నట్లు తెలిపారు. మత్తు పదార్థాలపై జిల్లాలో ప్రత్యేకంగా నిఘా ఏర్పాటు చేసేసినట్లు తెలిపారు. మాదకద్రవ్య రహిత జిల్లాగా ఏర్పాటు చేయడానికి కృషి చేస్తున్నామన్నారు. అనంతరం స్వాతంత్ర్య సమరయోధులను సన్మానించారు. విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఏర్పాటు చేసిన స్టాళ్లను మంత్రి పరిశీలించారు. అనంతరం ఉత్తమ సేవలు అందించిన ఉద్యోగులకు సర్టిఫికెట్ల అందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ మను చౌదరి, పోలీస్ కమిషనర్ అనురాధ, జిల్లా అధికారులు, పోలీస్ సిబ్బంది, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

జహీరాబాద్ ఆర్డీఓకు ఉత్తమ సేవా అవార్డు

నవతెలంగాణ-జహీరాబాద్



జహీరాబాద్ ఆర్డీఓ రాజుకు ఉత్తమ సేవా అవార్డు లభించింది. మంత్రి దామోదర్ రాజనర్సింహ చేతుల మీదుగా ఈ అవార్డును గురువారం అందుకున్నారు. నిమ్జ్ భూముల సేకరణతో పాటు తన పరిధిలో గల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించడంలో ఆర్డీఓ చూపిన చొరవను గుర్తించి.. ఈ అవార్డును అందజేశారు. అనంతరం ఆర్డీవో రాజు మాట్లాడుతూ.. తనను ఉత్తమ అవార్డుకు ఎంపిక చేసిన జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి మరియు జిల్లా రెవెన్యూ అధికారులకు అందరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఈ అవార్డుతో తన పని విధానంలో ఇంకా మార్పు తీసుకువచ్చి ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు ఎక్కడికక్కడ తమ శాఖ పరిధిలో పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు.

కోర్టు ఆవరణలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

నవతెలంగాణ-సంగారెడ్డి



78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని గురువారం జిల్లా కోర్టు సంగారెడ్డిలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి.భవాని చంద్ర జిల్లా కోర్టు ప్రాంగణంలో జెండాను ఎగరవేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఎందరో పోరాటయోధులు, వీరుల వల్లే దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించిందన్నారు. అందరూ సత్ప్రవర్తనతో మెలిగి ఎల్లప్పుడూ వీరులను స్మరించుకోవాలన్నారు. ఈ వేడుకల్లో మొదటి అదనపు జిల్లా జడ్జి జయంతి, మూడో జిల్లా సునీత రవీందర్ రెడ్డి, నాలుగో అదనపు జిల్లా జడ్జి, లావణ్య బాలిరెడ్డి, సీనియర్ సివిల్ జడ్జి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి రమేష్, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ చర్చ్ లక్ష్మణ్ చారి, ఎక్సైజ్ మెజిస్ట్రేట్ తేజశ్రీ బార్ ప్రెసిడెంట్ విష్ణువర్ధన్ రెడ్డి, సీనియర్ న్యాయ వాదులు, మహిళా న్యాయవాదులు తదితరులు పాల్గొన్నారు.

ముువ్వన్నెల జెండా రెపరెపలు..

ఘనంగా 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

నవతెలంగాణ-సంగారెడ్డి

78వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా కలెక్టర్ తన క్యాంప్ ఆఫీస్‌లో, అలాగే సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలతో పాటు, జిల్లా పరిషత్ కార్యాలయంలో జెడ్పి స్పెషల్ ఆఫీసర్ హెూదాలో త్రివర్ణ పతకాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమాల్లో అదనపు కలెక్టర్లు చంద్రశేఖర్, మాధురి, ట్రైనీ కలెక్టర్ మనోజ్, కలెక్టరేట్ ఏ.ఓ పరమేష్, టీఎన్జీవో సంఘం జిల్లా ప్రతినిధులు రెవెన్యూ అధికారుల సంఘం ప్రతినిధులు, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

జిల్లా పోలీస్ కార్యాలయంలో..

జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్పీ చెన్నూరి రూపేష్ జాతీయ జెండాను ఎగరవేసి, సిబ్బందితో కలిసి జాతీయ గీతాలాపన చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సిబ్బందికి, జిల్లా ప్రజలకు 78వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. మాతృ భూమి కోసం ఎందరో మహనీయులు తమ ప్రాణాలను తృణప్రాయంగా వదిలేసి బ్రిటిష్ వారితో పోరాడి సమకూర్చి పెట్టిన ఈ స్వాతంత్ర్య భారత్ నేటితో 77 వసంతాలను పూర్తి చేసుకున్నదన్నారు. ఈ సందర్భంగా ఆ మహనీయులను స్మరించుకోవాల్సిన అవసరం ఎంతగానో ఉందన్నారు. బానిస సంకెళ్ళు తెంచుకొని సాధించుకున్న ఈ స్వాతంత్ర్య భారతాన్ని, రాజ్యాంగాన్ని కొన్ని శక్తులు విచ్ఛిన్నం చేయడానికి ప్రయత్నిస్తున్నాయని, వారి నుంచి దేశాన్ని కాపాడాల్సిన బాధ్యత అందరిపై ఉన్నదన్నారు. ఇందులో పోలీసులుగా తమ పాత్ర చాలా కీలకమన్నారు. స్వాతంత్ర్య దినోత్సవం, గణతంత్ర దినోత్సవం వంటి జాతీయ పండుగలు మనం సమాజానికి ఏవిధంగా సేవ చేయాలని మన విధులను గుర్తు చేస్తాయన్నారు. బార్డర్లో సైనికులు అందించే సేవలకు మన సేవలు ఏమాత్రం తీసుపోవని గుర్తు చేస్తూ.. విధులను అంకితభావంతో నిర్వహించాలన్నారు. కార్యక్రమంలో అదనపు ఎస్పీ ఎ.సంజీవరావు, ఏఆర్ డీఎస్పీ నరేందర్, డీసీఆర్‌బీ ఇన్‌స్పెక్టర్ రమేష్, కంట్రోల్ రూమ్ ఇన్‌స్పెక్టర్ రవీందర్ రెడ్డి, ఎస్‌బీ ఇన్‌స్పెక్టర్స్ విజయ్ కృష్ణ, ఆర్ఐలు రాజశేఖర్ రెడ్డి, రామరావ్, అన్విరెడ్డి, ఎస్‌బీ, డీసీఆర్‌బీ ఎస్ఐలు, డీపీఓ సూపరింటెండెంట్‌లుఅశోక్, వెంకటేశంతదితరులు పాల్గొన్నారు.

జి.యాదవ రెడ్డి ఎస్‌బీ ఎస్ఐ, ఆర్ఎస్ఐ ఖదీరుఉద్దీన్, సంజీవరెడ్డి ఏఎస్ఐ, ఈడీ సజీవ్, హెడ్ కానిస్టేబుల్ ఐటీ సెల్, బి విజయ్ కుమార్ హెడ్ కానిస్టేబుల్ సంగారెడ్డి రూరల్‌లు ఉత్తమ సేవా పతకాలు అందుకున్నారు. అభిమాన్ సింగ్ ఎస్ఐ పటాన్‌చెరు, సలాం ఆర్ఎస్ఐ, జగదీష్ ఎఎస్ఐ, వేణుగోపాల్ ఎఎస్ఐ, టి.లక్ష్మారెడ్డి ఎఎస్ఐ, నాగార్జున ఎ.ఆర్.ఎస్ఐ, రమేష్ హెడ్ కానిస్టేబుల్, ఎన్.గోపాల్ హెడ్ కానిస్టేబుల్, ప్రేమ్ కుమార్ హెడ్ కానిస్టేబుల్, శివకుమార్ హెడ్ కానిస్టేబుల్, షేక్ ముక్తార్‌లు సేవా పతకాలు అందుకున్నారు.

జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం, సంగారెడ్డి జిల్లా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం కందిలో ఘనంగా 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు నిర్వహించారు.ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ ఈ వేడుకల్లో పాల్గొని జాతీయ పతాకాన్ని ఎగురవేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంతోమంది త్యాగమూర్తుల ఫలితంగానే దేశానికి స్వాతంత్ర్యం వచ్చిందన్నారు. స్వాతంత్ర్య సమరయోధుల జీవిత గాథలను భారతీయులంతా ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో డీసీఎంఎస్ చైర్మన్ మల్కాపూర్ శివకుమార్, సీడీసీ మాజీ చైర్మెన్ కాసాల బుచ్చిరెడ్డి, హక్కిం, విజేందర్ రెడ్డి, కొండల్ రెడ్డి, ఆర్ వెంకటేశ్వర్లు ,నర్సింలు, మధుసూదన్ రెడ్డి, లక్కీ,మోహన్ రెడ్డి, మనోహర్ గౌడ్, నాయకులు పాల్గొన్నారు.

నటరాజ్ థియేటర్ వద్ద గల తెలంగాణ దీక్షస్థల్ వద్ద టీజేఏసీ ఆధ్వర్యంలో కో చైర్మెన్ ఎం.జి.అన్వర్ జాతీయ పతాకావిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో టీజేఏసి కన్వినర్ కుమ్మరి సాయిలు, కో ఆర్డినేటర్ శ్రీధర్ మహేంద్ర, టీజేఏసి నాయకులు కెంపుల రాజు త్రివిక్రమరావు, టీ జే ఎస్ యువత అధ్యక్షుడు డి. పాండు, ఫోరమ్ ఫర్ బెటర్ సంగారెడ్డి ఉపాధ్యక్షుడు సజ్జద్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

సంగారెడ్డి శ్రీనగర్‌లోని శ్రీ పబ్బా హనుమాన్ యూత్ ఆధ్వర్యంలో బీజేపీ రాష్ట్ర నాయకులు, తెలంగాణ అంబేద్కర్ సేవాసమితి రాష్ట్ర అధ్యక్షులు కొండాపురం జగన్ జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో అబ్బా హనుమాన్ యూత్ అధ్యక్షులు సూర్యకాంత్, రమేష్ చవాన్, మల్లన్న, లింగం, నాగరాజ్ గౌడ్, యువజన సంఘాల నాయకులు పంబాల దుర్గాప్రసాద్, అశోక్, సంచుల ప్రవీణ్, జెల్ల సురేష్, లక్ష్మణ్, కట్టెల సదానందం, మోహన్ తదితరులు పాల్గొన్నారు

సంగారెడ్డి పట్టణంలోని నారాయణ ఉన్నత పాఠశాలల జాతీయ పతాకాన్ని పాఠశాల ప్రిన్సిపల్ లక్ష్మణ్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ.. భారత దేశ ప్రజాస్వామ్య గొప్పతనం భిన్నత్వంలో ఏకత్వం శాస్త్రీయ సాంకేతిక ఆర్థిక రంగంలో జరుగుతున్న అభివృద్ధి గురించి తెలిపారు. ఈ కార్యక్రమంలో జీఎం గోపాల్ రెడ్డి, ఏజీఎం వల్లి కుమార్, అకాడమిక్ డీన్ అశోక్ రాజ్, కిడ్స్ కోఆర్డినేటర్ వనిత, వైస్ ప్రిన్సిపల్స్ తేజస్వి శ్వేత ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

పటాన్‌చెరు : పట్టణంలోని తహసీల్దార్ కార్యాలయం, మండల ప్రజా పరిషత్, జీహెచ్ఎంసీ, వ్యవసాయ మార్కెట్ కమిటీ, మైత్రి మైదానంలో జరిగిన జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి పాల్గొన్నారు. జాతిపిత మహాత్మా గాంధీ, భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటాలకు పూల మాలవేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం మైత్రి మైదా నంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ.. సమానత్వంతో కూడిన సమర్థవంతమైన ప్రజాస్వామిక పాలన ద్వారానే దేశ రాజ్యాంగం ఆశించిన లక్ష్యం పరిపూర్ణంగా సిద్ధిస్తు ందన్నారు. గత పదేళ్లలో పటాన్‌చెరు నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకొని వెళ్ళామన్నారు. ఇక ముందు కూడా మరింత అభివృద్ధి చేస్తామన్నారు. కాగా వివిధ ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు, మార్చ్ ఫాస్ట్ అందరినీ అలరిం చాయి. పరేడ్, సాంస్కృతిక కార్యక్రమాల్లో అత్యుత్తమ ప్రతిభక నపరిచిన పాఠశాలలకు ఎమ్మెల్యే ప్రథమ బహుమతి రూ.20 వేలు, ద్వితీయ బహుమతి రూ.15 వేలు, తృతీయ బహుమతి పదివేల రూపాయలు అందించారు. ఈ కార్యక్రమాల్లో పాల్గొన్న 41 పాఠశాలకు రూ.5000చొప్పున నగదు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమాల్లో కార్పొరేటర్ మెట్టుకుమార్ యాదవ్, తహసీల్దార్ రంగారావు, ఎంపీడీవో యాదగిరి, బల్దియా డిప్యూటీ కమిషనర్ సురేష్, వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, మాజీ జెడ్పిటిసి జైపాల్, మాజీ కార్పొరేటర్ సపానా దేవ్, నాయకులు దశరథ్ రెడ్డి, గూడెం మధు సూదన్ రెడ్డి, నరసింహారెడ్డి, అఫ్జల్, పట్టణ ప్రముఖులు, కార్య కర్తలు, వివిధ శాఖల అధికారులు, విద్యార్థులు పాల్గొన్నారు.

రామచంద్రాపురం : రామచంద్రాపురం, భారతినగర్, తెల్లాపూర్ మున్సిపాల్టీ మరియు భేల్ కంపెనీ ప్రాంగణంలో 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిపారు. ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి, కార్పొరేటర్లు పుష్ప నగేష్, సింధు ఆదర్శ్ రెడ్డి, తెల్లాపూర్ మున్సిపాల్టీ చైర్మెన్ లలిత సోమిరెడ్డి ఆధ్వర్యంలో వివిధ కార్యాలయాలు, కాలనీలలో జాతీయజెండాను ఎగరవేశారు. తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ సంగ్రామ్ రెడ్డి, పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో అధ్యక్షులు తడుక నాగభూ షణం సంఘం సభ్యుల సమక్షంలో జాతీయ జెండాను ఎగరవేశారు. అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, కాలనీ సంక్షేమ సంఘాల ఆధ్వర్యంలో వివిధ కాలనీలలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ప్రజలు ఘనంగా జరిపారు. ఈ కార్యక్రమంలో జీహెచ్ఎంసీ ఉపకమిషనర్ సురేష్, మాజీ సర్పంచ్ రాజేశ్వర్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ అంజయ్య, మాజీ జిల్లా గ్రంధాలయ డైరెక్టర్ కుమార్ గౌడ్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

భేల్ టౌన్షిప్‌లో..

మహారత్న కంపెనీల్లో ఒకటైన రామచంద్రాపురం భేల్ కంపెనీ లోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్టేడియంలోకంపెనీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ భరణిధర్ రాజా జాతీయ జెండాను ఎగరవేశారు. అనంతరం వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులు చేసిన కవాతు, సాంస్కృత కార్యక్రమాలను మరియు సీఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో నిర్వహించిన విన్యాసాలను అధికారులు వీక్షించారు. విద్యార్థులు, సిఐఎస్ఎఫ్ చేసిన విన్యాసాలు అందరినీ ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ భరణిధర్ రాజా అందరికీ స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. వివిధ విభాగాల్లో ప్రతిభ చూపిన వారికి అధికారులు బహుమతుల ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో జనరల్ మేనేజర్లు శ్రీనివాసరావు, చంద్రశేఖర్ వివిధ కార్మిక సంఘాల నాయకులు, అధికారులు, కార్మికులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

జహీరాబాద్ : జహీరాబాద్‌లో పలు అధికార, సంఘాల ఆహ్వానాల మేరకు జెండావిష్కరణ కార్యక్రమంలో ఎమ్మెల్యే మాణిక్‌రావు పాల్గొన్నారు. పట్టణంలోని ఇప్పేపల్లి సొసైటీ, మున్సిపాల్టీ, తహసీల్దార్, ఆర్డీఓ, మేస్త్రి సంఘం, అల్గోల్ మైనార్టీ పాఠశాలలో నిర్వహించిన జెండా ఆవిష్కరణ కార్యక్రమాలకు ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జరిగిన ఆయన మాట్లాడుతూ.. స్వాతంత్ర్యం వచ్చి 78 ఏండ్లు గడుస్తున్నా నేటికీ వివిధ రూపాల్లో అట్టడుగు వర్గాలు వివక్షతకు గురవుతున్నారన్నారు. స్వాతంత్ర ఫలాలు అట్టడుగు వర్గాలకు చేరే వరకు ప్రతీ ఒక్కరు కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ కార్పొరేషన్ డెవలప్మెంట్ మాజీ చైర్మెన్ నరోత్తం, మార్కెట్ కమిటీ మాజీ చైర్మెన్ గుండప్ప, మాజీ ఆత్మ చైర్మన్ విజయకుమార్, పెంటారెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మెన్‌లు అల్లాడి నర్సింలు, చందు, తనీజం, షేక్ ఫరీద్, పార్టీ జహీరాబాద్ మండల అధ్యక్షులు తట్టు నారాయణ, పార్టీ ఝరాసంఘం, కోహిర్ మండలాధ్యక్షులు వెంకటేశం, నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

అలాగే స్థానిక పోలీస్ స్టేషన్‌లో డీఎస్పీ రామ్మోహన్ రెడ్డి, ఆర్టీసీ డిపోలో డిఎం షరీఫ్, ఆర్డీవో కార్యాలయంలో, మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ స్పెషల్ ఆఫీసర్ ఆర్డిఓ రమేష్ ,మార్కెట్ కమిటీలో ప్రత్యేక కార్యదర్శి అనిల్, స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ప్రత్యేక అధికారి బిక్షపతి, ప్రభుత్వ వైద్యశాలలో సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీధర్, ఆర్డబ్ల్యూఎస్ కార్యాలయంలో డిప్యూటీ మహమ్మద్ సాబీర్, ఆర్ అండ్ బి కార్యాలయంలో దీప్తి శ్రీనివాస్, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ రవి, మల్లన్న





పరిశ్రమలో జీఎం శర్మ నువ్వు జెండాలు ఎగరవేశారు.

కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో..

కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద పట్టణ అధ్యక్షులు కే.నర్సింలు జెండాను ఆవిష్కరించారు. నాయకులు, మాజీ మున్సిపల్ చైర్మన్లు మహంకాళి శుభాష్, మురళీకృష్ణ గౌడ్ ఖాజా బీయా, జహంగీర్, అబ్దుల్లా, మోతిరాం శేఖర్, నారాయణరెడ్డి, రాములు నేత, వివిధ అనుబంధ సంఘాల నాయకులు జాఫర్, తాహెర బేగం, మంజుల, కౌలాస్ తదితరులు పాల్గొన్నారు.

జోగిపేట : జోగిపేటలోని పలు ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలు, విద్యాసంస్థల వద్ద, కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద అధ్యక్షులు శివరాజ్, బీఆర్ఎస్, బీజేపీ పార్టీ కార్యాలయాల వద్ద ప్రభాకర్ గౌడ్‌లు జాతీయ పతాకాలను ఎగురవేశారు. కోర్టు వద్ద జడ్జి ధనలక్ష్మి, ఆర్డీవో కార్యాలయం వద్ద ఆర్డిఓ పాండు, తహసీల్దార్ కార్యాలయం వద్ద తహసిల్దార్ నజీమ్, బీఆర్ఎస్ కార్యాల యం వద్ద మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్, అందోల్ జోగిపే ట మున్సిపల్ వద్ద చైర్మన్ మల్లయ్య జాతీయపతాకాలను ఎగరవేశారు.

సదాశివపేట : సదాశివపేట పట్టణంలోని ప్రభుత్వ ప్రయివేటు కార్యాలయాల్లో, పార్టీ ఆఫీస్‌ల వద్ద, పాఠశాలల వద్ద జెండా ఆవిష్కరణ కార్యక్రమాలు జరిగాయి. మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్మెన్ అపర్ణ పాటిల్, మున్సిపల్ కమిషనర్ ఉమా, సిబ్బంది, కౌన్సిలర్లు జెండా ఆవిష్కరించి స్వతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొన్నారు. తహసీల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తహసీల్దార్ వీరేశం జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు పాల్గొన్నారు.

పట్టణంలోని సీపీఐ కార్యాలయం ఎదుట పార్టీ పట్టణ కార్యదర్శి పి.వినోద జాతీయ జెండాను ఎగరవేశారు. ఈ సందర్భంగా పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎం.తాజుద్దీన్, షఫీ, వినోదలు సంయుక్తంగా మాట్లాడుతూ.. దేశంలో పేదలు, ధనికుల మధ్య అంతరం భారీగా పెరిగిపోతున్నదన్నారు. 78 ఏండ్ల స్వతంత్ర భారతంలో భూస్వాములు, పెట్టుబడిదారులే దేశాన్ని ఏలుతున్నారని.. పాలకులు కార్పొరేట్ శక్తులకు సంస్థలకు ఉడిగం చేస్తున్నారన్నారు.స్వాతంత్ర ఫలాలు సంపూర్ణంగా ప్రతీ పేద వాడి దరిచేరినప్పుడే దేశానికి నిజమైన స్వాతంత్రం అన్నారు. ఆ దిశగా అందరూ కృషి చేయాలన్నారు.కార్యక్రమంలో పార్టీ నాయకులు సాదిక్ అలీ, పాండు, శంకరప్ప, ఎండి ముస్తఫా, యాకుబ్, అలి, దుర్గయ్య, పిరయ్య పూలమ్మ, రాధ, అనసూయ, బీపాషా బేగం, రైహిమా బేగం,రాజు, పోచయ్య, బాహుబలి పాల్గొన్నారు.

స్థానిక డీవైఎఫ్ఐ కార్యాలయం ఎదుట జాతీయ జెండాను ఆ యూనియన్ జిల్లా కార్యదర్శి అనిల్ ఆవిష్కరించారు. స్వాతంత్ర్యం కోసం పోరాడిన అమరవీరుల, మహానుభావుల త్యాగాలను స్మరించుకుంటూ.. వారి ఆశయ సాధనకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు ప్రవీణ్ కుమార్, ఎస్‌పీఆర్‌డీ జిల్లా నాయకులు, డీవైఎఫ్ఐ పట్టణ కార్యదర్శి ఎం.శ్రీకాంత్, వెంకటేశం, అజయ్, అవాజ్, పట్టణ నాయకులు ఖయ్యూం, తదితరులు పాల్గొన్నారు.

సిద్దాపూర్ గ్రామంలో ఫ్రీడమ్ ఫైటర్ కోవూరి మొగలయ్య గౌడ్ మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా శ్రీశ్రీశ్రీ శ్రీవిద్య ఉపాసకులు సంజీవ్ మహారాజ్ హాజరై జాతీయ జెండాను ఎగరవేశారు. స్వాతంత్ర సమరయోధులను దృష్టిలో ఉంచుకొని ఏర్పాటు చేసిన ఫ్రీడమ్ ఫైటర్ కోవూరి మొగులయ్య గౌడ్ మెమోరియల్ ట్రస్ట్ ఆశయాలు నెరవేరాలని బీసీవై పార్టీ సంగారెడ్డి జిల్లా ఇన్చార్జి న్యాయవాది కోవూరి సత్యనారాయణ గౌడ్‌ను సంపూర్ణంగా ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి పులి సంఘప్ప గౌడ్, అడ్వకేట్ వై.భగవంతరావు గౌడ్, మద్దికుంట వెంకట రెడ్డి మహారాజ్, పరమశివ పిరమిడ్ ధ్యాన కేంద్రం ప్రచారక





అధ్యక్షులు కరాటే మాస్టర్ అశోక్ తదితరులు పాల్గొన్నారు.

ఝరాసంగం : మండల కేంద్రంలోని తహసీల్దార్, పోలీస్ స్టేషన్, మండల ప్రజా పరిషత్, విద్యుత్ సబ్‌స్టేషన్, ఇందిరా క్రాంతి పథకం భవనం, ఎస్సీ బాలుర, బాలికల వసతి గృహాలు, బీసీ వసతి గృహం, టీఎస్ఎంఎస్, కేజీబీవీ, కె.వి వివిధ గ్రామా లలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు, రైతు వేదికలు, ప్రైవే టు పాఠశాలలో జాతీయజెండాను ఎగరవేశారు. స్వాతంత్ర సమరయోధుల చిత్రపటాలకు పూలమాలలు సమర్పించారు. వివిధ గ్రామాల్లో విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. విద్యార్థులకు బహుమతులను ప్రదానం చేశారు.

మనూర్ : నాగలిగిద్ద, మనూర్ మండలాల్లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిపారు. ప్రభుత్వకార్యాలయల వద్ద అధికారులు, పార్టీ కార్యాలయం వద్ద ఆయా పార్టీ పార్టీ అధ్యక్షులు జెండా ఆవిష్కరణ చేశారు. ప్రభుత్వ ప్రవేట్ పాఠశాలల్లో హెచ్ఎంలు, గ్రామ పంచాయతీ ల వద్ద కార్యదర్శులు, పోలీస్ స్టేషన్‌ల వద్ద ఎస్ఐలు, బ్యాంక్‌ల వద్ద మేనేజర్లు జెండా ఆవిష్కరణ చేసి జాతీయ గీతాలాపన చేశారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల ప్రజలు, యువత తదితరులు పాల్గొన్నారు.

న్యాల్‌కల్ : తహసీల్దార్ కార్యాలయంలో, హద్నూర్ పోలీస్ స్టేషన్‌లో, ఎంపీపీ, విద్యుత్, ఎంఈఓ, వ్యవసాయ శాఖ, హద్నూర్, న్యాల్‌కల్ కాలేజీల్లో మిర్జాపూర్ (బి), న్యాల్‌కల్, ప్రభుత్వ ఆసుపత్రిలో, రైతు వేదికల వద్ద, మిర్జాపూర్ (బి) జిల్లా పరిషత్ పాఠశాలలో జాతీయ జెండాలను ఎగురవేశారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు వేషధారణ, వారి ఉపన్యాసాలతో అందరినీ ఆకట్టుకున్నారు. విద్యార్థులకు హెచ్ఎం రాజకుమార్ బహుమతులు ప్రదానం చేశారు. ఈ వేడుకల్లో తహసీల్దార్ భూపాల్, ఉప తహసీల్దార్ రాజిరెడ్డి, మండల గిర్దావర్ శ్యామ్ రావు, జహీరాబాద్ రూరల్ సీఐ జక్కుల హనుమంతు, ఎస్సై రామనాయుడు, డాక్టర్లు నుపేన్ చక్రవర్తి, ప్రియాంక, వ్యవసాయ ఏఓ లావణ్య, విద్యుత్ ఏఈ అర్జున్, ఆయా పార్టీల నాయకులు పాల్గొన్నారు.

చౌటకూర్ : మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం వద్ద తహసీల్దార్ ఈశ్వరరాణి జాతీయ పతాకాన్ని ఎగరవేశారు. పంచాయతీ కార్యాలయం వద్ద కార్యదర్శి సందీప్ గౌడ్, ఆయుర్వేదిక్ కేంద్రం వద్ద నర్సింలు, పశువైద్య కేంద్రం వద్ద డాక్టర్ విశాల్ కుమార్, జాతీయ పతాకాలను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ నాగరాజు ,రెవెన్యూ సిబ్బంది, కార్యదర్శి సందీప్ గౌడ్, గ్రామ మాజీ సర్పంచ్ వీరమని మొగులయ్య, కాంగ్రెస్ నాయకులు, గ్రామ ప్రజలు, పాల్గొన్నారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు కృష్ణారెడ్డి, మండల ప్రాథమిక పాఠశాలలో హెడ్మాస్టర్ సుభాష్ చందర్, అంగన్వాడి కేంద్రాల్లో టీచర్లు, ఆశా వర్కర్లు జాతీయ పతాక ఆవిష్కరణ చేపట్టారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సాంస్కృతిక కార్యక్ర మాలు, ఆటల పోటీలు నిర్వహించి విద్యార్థులకుబహుమతులు అందించారు. కార్యక్రమాల్లో ఉపాధ్యాయులు,హై స్కూల్ చైర్మెన్, పార్కుల రామ్ రెడ్డి ,గ్రామ పెద్దలు, నాయకులు, యువజన సంఘాల నాయకులు ఎన్‌సీసీ విద్యార్థుల గౌరవ వందనంలో పాల్గొన్నారు.

సుల్తాన్‌పూర్ గ్రామంలోని జేఎన్టీయూ కళాశాలలో ప్రిన్సిపల్ నరసింహ జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో అధ్యాపక బృందం, విద్యార్థులు, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

జిన్నారం : తహసిల్దార్ కార్యాలయంలో తాహసీల్దార్ బిక్షపతి జెండాను ఎగురవేయగా స్థానిక పోలీస్ కార్యాలయం, ఎంపీడీవో కార్యాలయం, వ్యవసాయ శాఖ కార్యాలయంతో పాటుగా అంబేద్కర్ విగ్రహం వద్ద, వివిధ ప్రభుత్వ ప్రభుత్వేతర సంస్థలు, విద్యాలయాల వద్ద ఆయాశాఖల ప్రతినిధులు, అధికారులు, యువజనులు జాతీయ జెండాలను ఎగురవేశారు.కార్యక్ర మంలో నాయకులు, యువకులు అధికారులు స్థానికులు పాల్గొన్నారు.

ప్రతిభ విద్యానికేతన్‌లో..





మండల కేంద్రంలోని ప్రతిభ విద్యానికేతన్ హైస్కూల్‌లో ప్రిన్సిపల్ సార శ్రీనివాస్ ఆధ్వర్యంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పలువురు విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక ప్రదర్శనలు నృత్యాలు, విద్యార్థుల వేషధారణ పలువురిని విశేషంగా అలరించింది. సృజనాత్మకమైన ప్రదర్శనలు నిర్వహించారని ఈ సందర్భంగా ప్రతిభ విద్యానికేతన్ హైస్కూల్ ప్రిన్సిపల్ సారశ్రీనివాస్ విద్యార్థులను ఉపాధ్యాయ బృందాన్ని అభినందించారు.

పుల్కల్ : తహసీల్దార్ కార్యాలయం ఎదుట తహసీల్దార్ కృష్ణ, ఎంపీడీవో కార్యాలయం ముందు ఎంపీడీవో ఆనంద్ మేరీ, పోలీస్ స్టేషన్ ఎదుట ఎస్సై క్రాంతి కుమార్, పుల్కల్ ప్రాథమిక సహకార సంఘం ఎదుట ఆ సంఘం చైర్మెన్ అనంతరావు కులకర్ణి, పంచాయతీ కార్యాలయాల వద్ద కార్యదర్శులు, ఆయా పాఠశాలల ఎదుట ప్రధానోపాధ్యాయులు, అంగన్వాడి కేంద్రాల వద్ద అంగన్వాడీ టీచర్లు, వివిధ యువజన సంఘాల వద్ద ఆ సంఘం అధ్యక్షులు త్రివర్ణ పథకాన్ని ఎగురవేశారు.

వట్‌పల్లి : మండలంలోని ప్రభుత్వ కార్యాలయాల వద్ద సంబంధింత అధికారులు, పంచాయతీ కార్యాలయాలలో ప్రత్యేక అధికారులు జెండా ఎగురవేశారు. పాఠశాలలు, సామాజిక సేవలు అందిస్తున్న లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో చేపట్టిన వేడుకలకు అధికారులు హాజరకాకపోవడం పట్ల పలువురు అసహనం వ్యక్తం చేశారు. అధికారులు కేవలం వారి కార్యాలయం వరకే పరిమితం కావడాన్ని తప్పుబట్టారు. ఈ కార్యక్రమాల్లో తహసీల్దార్, ఎంపీడీఓ, ఎస్ఐ, ఐకేపి, లయన్స్ క్లబ్ డిస్టిక్ క్యాబ్నెట్ మెంబర్ పెద్దన్న, క్లబ్ అధ్యక్షులు మొహినొద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

గుమ్మడిదల : మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలు, పాఠశాలల వద్ద త్రివర్ణ పతాకాన్ని ఎగురవేశారు. హర్ ఘర్ తిరంగాలో భాగంగా ప్రతి ఇంటిపై జెండా ఎగురవేశారు.శ్రీ వివేకానంద స్మార్ట్ కిడ్స్, అభ్యుదయ హై స్కూల్, వివేకానంద గ్లోబల్ హై స్కూల్, డాన్ బాస్కో హై స్కూల్, పలు పాఠశాలల్లో విద్యారులు వివిధ రకాల ఆటపాటలతో స్వతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.

కోహిర్ : మండల వ్యాప్తంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ కార్యాలయాలు, పంచాయతీ కార్యాలయాలు, రైతు వేదికలు, తహసీల్దార్ కార్యాలయం, మండల ప్రజా పరిషత్ కార్యాలయం, పోలీస్ స్టేషన్‌లో సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు జెండా ఎగురవేశారు. తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ శంకర్, ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో భారతి, పోలీస్ స్టేషన్లో ఇన్చార్జి సబ్ ఇన్‌స్పెక్టర్ ప్రసాద్‌రావు జెండా ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ సత్యనారాయణ, మాజీ ఎంపీపీ షాకిర్ అలీ, మాజీ సర్పంచ్ కలీం, నాయకులు షాంసురిలి, ఇత్తకర్, అధికారులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

అమీన్‌పూర్ : మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన జెండా ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి హాజరై.. జాతీయ జెండాను ఎగురవేశారు. అనంతరం మున్సిపల్ పరిధిలోని వివిధ ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు, కాలనీలలో ఏర్పాటు చేసిన జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమాలకు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎందరో మహనీయుల త్యాగఫలమే నేటి స్వాతంత్ర దినోత్సవమన్నారు. అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలులో పారదర్శకత పాటిస్తూ ప్రతి ఒక్కరికి సంక్షేమ ఫలాలు అందిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో హాజరైన మున్సిపల్ వైస్ చైర్మెన్ నరసింహ గౌడ్, కమిషనర్ జ్యోతి రెడ్డి, కౌన్సిలర్ కృష్ణ, కల్పన ఉపేందర్ రెడ్డి, మంజుల ప్రమోద్ రెడ్డి, కొల్లూరు మల్లేష్, కోఆప్షన్ సభ్యులు తల్లారి రాములు, యునూస్, సీనియర్ నాయకులు దాస్ యాదవ్, గాలి గిరి ,తుమ్మల ప్రభాకర్ రెడ్డి, తుమ్మల ప్రతాప్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.






















మున్సిపల్ కార్యాలయంలో జెండావిష్కరణ



నవతెలంగాణ-తూప్రాన్

మున్సిపల్ కార్యాలయంలో గురువారం మున్సిపల్ చైర్ పర్సన్ మామిండ్ల జ్యోతి కృష్ణ జెండా ఆవిష్కరణ కావించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ మాట్లాడుతూ స్వాతంత్ర సమరయోధుల పోరాట స్ఫూర్తిని, త్యాగాలను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ నందాల శ్రీనివాస్ కమిషనర్ ఖాజా మొయినుద్దీన్, మత్స్యశాఖ డైరెక్టర్ గడప దేవేందర్,కౌన్సిలర్లు జ్యోతి రవీంద్ర గుప్తా,శ్రీశైలం గౌడ్, కోడిప్యాక నారాయణ గుప్తా, కుమ్మరి రఘుపతి, రవీందర్ రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు మహేందర్ రెడ్డి, బీఆర్ఎస్ ఉద్యమ నాయకులు మన్నె శ్రీనివాస్, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు నాగరాజు గౌడ్, ఉమర్ , అనిల్, అజర్, పట్టణ ప్రముఖులు,వ్యాపారవేత్త బిస్కెట్ల ప్రభాకర్, కాంగ్రెస్ నాయకులు రామస్వామి, మున్సిపల్ మేనేజర్ రఘువరన్, జూనియర్ అసిస్టెంట్ దుర్గయ్య,మున్సిపల్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా పంద్రాగస్టు వేడుకలు



నవతెలంగాణ-నిజాంపేట

మండల కేంద్రంలోని కొత్త బస్టాప్ వద్ద కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జాతీయ జెండాను ఎగురవేశ్వారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వము అనేక సంక్షేమ పథకాలను ప్రజలకు అందిస్తుందని కాంగ్రెస్ నాయకులు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మారుతి, మహేందర్, నసీరుద్దీన్, వై వెంకటేశం, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు గరుగుల శ్రీనివాస్ ,సొమ్మ బాబు, గరుగుల సుధాకర్, శ్రీకాంత్, చిన్న అంజా గౌడ్, రమావత్ రాజు, భూమా గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

నవతెలంగాణ-మెదక్ టౌన్

స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా మెదక్ జిల్లా కోర్టులో జిల్లా ప్రధాన న్యాయమూర్తి పి.లక్ష్మి శారద జాతీయ జెండాను ఎగరా వేశారు. వ్యాసరచన, చిత్రలేఖన పోటీలలో గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు ప్రశంస పత్రాలు, బహుమతులు మెదక్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి లక్ష్మీ శారద అందజేశారు. ఈ సందర్భంగా సెక్రటరీ కమ్ సీనియర్ సివిల్ జడ్జి మెదక్ సీహెచ్ జితేందర్, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి మెదక్ శ్రీమతి రిటా లాల్చంద్, బార్ అససియేషన్ అధ్యక్షులు సుభాష్ చంద్ర గౌడ్, బార్ అసోసియేషన్ సభ్యులు, నాయవాదులు, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో..

స్వాతంతత్ర్య దినోత్సవం సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో పార్టీ జిల్లా అధ్యక్షురాలు, మాజీ ఎమ్మెల్యే యం. పద్మాదేవేందర్ రెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించి జాతీయ గీతాన్ని ఆలపించారు. అనంతరం పార్టీ జెండాను కూడా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పద్మాదేవేందర్ రెడ్డి మాట్లాడుతూ ఎందరో మహానుబావుల త్యాగాల ఫలితంగానే దేశానికి స్వాతంత్ర్యం వచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ మల్లికార్జున్ గౌడ్, పట్టణ ప్రధాన కార్యదర్శి కృష్ణ గౌడ్, కౌన్సిలర్లు మామిళ్ల ఆంజనేయులు,కృష్ణా రెడ్డి, విశ్వం, జయరాజ్, భీమరి కిషోర్ కుమార్, ఆర్కే శ్రీనివాస్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బట్టి జగపతి, తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో

స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని మెదక్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో జాతీయ పతాకాన్ని మెదక్ నియోజక వర్గ ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్ ఆవిష్కరించారు. అనంతరం మెదక్ ఖిల్లా పై, రాందాస్ చౌరస్తాలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్మన్ జాతీయ పతాకావిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ జానకిరామ్ సాగర్, మున్సిపల్ సిబ్బంది, కౌన్సిలర్లు, పట్టణ ప్రజలు పాల్గొన్నారు.

నవతెలంగాణ-కౌడిపల్లి

మండల కేంద్రమైన కౌడిపల్లితో పాటు అన్ని గ్రామాల్లో స్వాతంత్ర వేడుకలు ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ నాయకులు కౌడా శ్రీనివాస్ గుప్తా ఆధ్వర్యంలో గ్రామంలో జాతీయ జెండాతో బైక్ ర్యాలీ వీధి వీధిన నిర్వహించారు. కౌడిపల్లి మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ వద్ద ఎంపీడీఓ శ్రీనివాస్ , కాంగ్రెస్ పార్టీ కార్యాలయం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శ్రీనివాసరావు , ఎస్బిఐ బ్యాంక్ వద్ద ఫీల్డ్ ఆఫీసర్ మహేష్ కుమార్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఇన్చార్జి హెచ్ఎం పద్మ పోలీస్ స్టేషన్ వద్ద ఎస్సై రంజిత్ కుమార్ రెడ్డి, సమీకృత బాలికల వసతి గృహం వద్ద ప్రిన్సిపల్ పద్మజ,ఎంపీడీవో కార్యాలయం వద్ద డి ఎల్ పి ఓ సాయి బాబా, తహశీల్దార్ కార్యాలయం వద్ద తహశీల్దార్ ఆంజనేయులు, అగ్రికల్చర్ కార్యాలయం వద్ద ఏ డి ఏ పుణ్యవతి, పంచాయతీ రాజ్ కార్యాలయం వద్ద డి ఈ ఈ అమరేశ్వర్, ఐకెపి కార్యాలయం వద్ద అధ్యక్షురాలు మమత,,పశు వైద్య కార్యాలయం వద్ద డాక్టర్ రాజు, ప్రభుత్వ ఆసుపత్రి వద్ద డాక్టర్ ఫర్నాజ్, ఎమ్మార్సీ వద్ద ఎంపీడీవో శ్రీనివాస్ ఆదర్శ వసతి గృహం వద్ద, ఎస్టీ వసతి గృహం వద్ద ఇన్చార్జ్ వార్డెన్ జయరాజ్ మండల పరిధి అన్ని గ్రామాలలో పంచాయతీ కార్యాలయ వద్ద పంచాయతీ కార్యదర్శులు పాఠశాలల వద్ద ప్రధానోపాధ్యాయులు,అంగన్వాడీ కేంద్రాలవద్ద అంగన్వాడీ టీచర్లు, జాతీయ జెండాలను ఆవిష్కరించారు అనంతరం ఆయా పాఠశాలలో విద్యార్థులు వివిధ వేషధారణలలో ఆకట్టుకున్నారు. జెండావిష్కరణ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ రాజు నాయక్ , బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు సారా రామ గౌడ్, మాజీ సర్పంచ్ శివాంజనేయులు ,కౌడిపల్లి హై స్కూల్ మాజీ ఎస్ ఎం సి చైర్మన్ జగన్, అధికారులు ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు నాయకులు పాల్గొన్నారు

నవతెలంగాణ-తూప్రాన్

స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా తూప్రాన్ రెవెన్యూ డివిజన్ కార్యాలయంలో ఆర్డీవో జయచంద్రారెడ్డి త్రివర్ణ పతాకావిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ మామిండ్ల జ్యోతి కృష్ణ, మున్సిపల్ వైస్ చైర్మన్ నందాల శ్రీనివాస్ కమిషనర్ ఖాజా మొయినుద్దీన్, మత్స్య శాఖ డైరెక్టర్ గడప దేవేందర్,కౌన్సిలర్లు జ్యోతి రవీంద్ర గుప్తా,శ్రీశైలం గౌడ్, కోడిప్యాక నారాయణ గుప్తా, కుమ్మరి రఘుపతి, రవీందర్ రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు మహేందర్ రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు మన్నె శ్రీనివాస్, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు నాగరాజు గౌడ్, ఉమర్, అనిల్, అజర్, పట్టణ ప్రముఖులు, వ్యాపారవేత్త బిస్కెట్ల ప్రభాకర్, కాంగ్రెస్ నాయకులు రామస్వామి, మున్సిపల్ మేనేజర్ రఘువరన్,జూనియర్ అసిస్టెంట్ లు రమేష్, దుర్గయ్య,ఆర్డిఓ కార్యాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

రిటైర్డ్ ఉద్యోగుల సంఘం అద్వరంలో..

స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా రిటైర్డ్ ఉద్యోగుల సంఘం కార్యాలయంలో రిటైర్డ్ ఉద్యోగస్తుల సంఘం అధ్యక్షులు హరిప్రసాద్ ఆధ్వర్యంలో ఘనంగా జెండావిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీ విద్యాసాగర్, నాగభూషణం, రాములు, బిక్షపతి గౌడ్, రఘుపతి రెడ్డి, రాజయ్య, అండాలమ్మ, నరసింహారెడ్డి, గోపాల్ రెడ్డి, సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-టేక్మాల్

మండల వ్యాప్తంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. తహసిల్దార్ కార్యాలయం వద్ద తహసీల్దార్ కృష్ణ, పోలీస్ స్టేషన్ వద్ద ఏఎస్ఐ తుక్కయ్య, మండల ప్రజా పరిషత్ కార్యాలయం వద్ద ఎంపీడీవో రియాజ్ దీన్, వ్యవసాయ శాఖ కార్యాలయం వద్ద వ్యవసాయ అధికారి రాంప్రసాద్ , టేక్మాల్ మేజర్ గ్రామ పంచాయతీ ఈవో రాకేష్, బస్టాండ్ ఆవరణలో స్వామి వివేకానంద, డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహాల వద్ద నవ్య భారతి,ఆదర్శ యువజన సంఘాల నాయకులు, వెలుగు మహిళా సమైక్య కార్యాలయం వద్ద ఏపీఎం రామకృష్ణ, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద వైద్య ఆరోగ్య సిబ్బంది, సొసైటీ కార్యాలయం వద్ద



చైర్మన్ యశ్వంత్ రెడ్డి, ఎంఈఓ కార్యాలయం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వద్ద ప్రధానోపాధ్యాయులు రాజేంద్రప్రసాద్, అంగన్వాడీ, మోడల్ స్కూల్, బీసీ ఎస్సీ గిరిజన బాలికల కస్తూరిబా గాంధీ విద్యాలయాల వద్ద అధికారులు జాతీయ జెండా ఆవిష్కరించి సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రజాప్రతినిధులు, యువజన సంఘాల నాయకులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-మెదక్ రూరల్

మండల వ్యాప్తంగా గురువారం స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. గుట్టకింది పల్లె, వెంకటాపూర్, మక్తభూపాతిపూర్, తదితర గ్రామలలో ప్రజలు, పాఠశాలల్లో ఉపాధ్యాయులు,విద్యార్థులు, యువత, రాజకీయ పార్టీలకతీతంగా స్వాతంత్ర్య సమరయోధుల స్ఫూర్తిగాధలను స్మరించుకొని జాతీయ పతాకాన్ని ఎగురవేశారు.

నవతెలంగాణ-నిజాంపేట

మండల పరిధిలోని బచ్చు రాజు పల్లి గ్రామంలో అంబేద్కర్ యూత్ ఆధ్వర్యంలో ఘనంగా పంద్రాగస్టు దినోత్సవ వేడుకలను నిర్వహించారు. శామర్తి రాజయ్య జండా ఎగరవేసిన అనంతరం విలేకరులతో మాట్లాడుతూ మహనీయుల త్యాగఫలమే స్వాతంత్ర దినోత్సవ వేడుకలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు గ్రామ కార్యదర్శి రాము, సూదంమల్లేశం సేటు, కె ప్రవీణ్, శామర్తి భాస్కర్, సుంచు క్రాంతి, ఎల్లేశా, సుంచు రాజు, జి రాజు, దేవానందం, రూబే ష్, అవినాష్, వంశీ, ఎస్ రాజు, ఎస్ అశోక్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-తూప్రాన్

తూప్రాన్ ఎంపీపీ కార్యాలయంలో ఎంపీడీవో శేషాద్రి, మహిళా సమైక్య భవనం వద్ద ఏపీఎం రుక్మిణి జండావిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో డిఎల్పిఓ యాదయ్య, ఎంపీఓ సతీష్, ఏపీవో సంతోష్ రెడ్డి, పంచాయతీ రాజ్ డిఈ శ్రీనివాస్ రెడ్డి,ఏఈ మధు సీనియర్ అసిస్టెంట్ సుభాషిని, సీసీలు,మహమ్మద్ సావుద్,కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-మెదక్ టౌన్

స్వాతంత్ర దినోత్సవం వేడుకలను మెదక్ ప్రెస్ క్లబ్ భవనం వద్ద ఘనంగా నిర్వహించారు. జాతీయ జెండాను ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు దొంతి నరేష్ గౌడ్ ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రెస్ క్లబ్ సెక్రటరీ ప్రసాద్, గౌరవ అధ్యక్షులు కామటి కిషన్, వర్కింగ్ ప్రెసిడెంట్ నరసింహ చారి, కోశాధికారి సంగమేశ్వర్, ఫారూఖ్ హుస్సేన్, గోపాల్ గౌడ్ వికాస్, సురేందర్ రెడ్డి, శరత్, చంద్ర గౌడ్, లక్ష్మీనారాయణ, రాజా గౌడ్, రహమత్ అలీ, రాద్య లక్ష్మణ్, సిద్దు పాపన్నపేట శ్రీనివాస్, శ్రీనివాస్ గౌడ్, సాయిబాబా, సాయి కృష్ణ, సుభాష్, మల్లికార్జున్, జనార్ధన్, అంజా గౌడ్, సాయిలు, కృష్ణమూర్తి, సాయి, యాదగిరి, ఆంజనేయులు, రాజు జర్నలిస్టులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-నార్సింగి

స్వాతంత్ర దినోత్సవ వేడుకలు దేశ భక్తి భావాలతో ఘనంగా నిర్వహించారు. స్థానిక పోలీస్ స్టేషన్ లో ఎస్ఐ అహ్మద్ మొహిఉద్దిన్, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ షేక్ కరీం, ఎంపిడిఓ కార్యాలయంలో జిల్లా ప్రత్యేక అధికారి,మండల ప్రత్యేక అధికారి చిక్కం బ్రహ్మా రావు, రైతు వేదికలో క్లస్టర్ వ్యవసాయ విస్తరణ అధికారిని విజృంభణ, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధాన ఉపాధ్యాయుడు మురళీ మోహన్, పీఏసీఎస్ వద్ద చైర్మన్ శశిధర్ రెడ్డి, ఐకేపీ భవనం వద్ద ఏపీఎం అశోక్, పంచాయితీ కార్యాలయం, గాంధీ బొమ్మ వద్ద, మధ్య రంగం కూడలి లో, ఉపాధి హామీ వారు నాల్సాబ్ కుంట వద్ద ఏర్పాటు చేసిన జెండాలను గ్రామ పంచాయితీ కార్యదర్శి నాగభూషణం, ఆర్యవైశ్య సంఘం వద్ద ఏర్రం శ్రవణ్ కుమార్ (బాబీ) లు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి జాతీయ గీతాలాపన చేసి స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. శివాజీ చౌరస్తా లో ఏబీవీపీ మండల అధ్యక్షుడు వేణు స్టేట్ జాతీయ పతాకావిష్కరణ చేసారు. బ్యాంక్ వద్ద కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఆకుల శ్రీనివాస్ గౌడ్ అధ్యక్షతన జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన కార్యక్రమంలో టీజేఎస్ జిల్లా అధ్యక్షుడు కొండాపురం బాలరాజు గౌడ్, పట్టణ పార్టీ అధ్యక్షుడు శ్రీధర్ రెడ్డి, మండల యూత్ అధ్యక్షుడు బాచి స్వామి, మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ రాజేందర్ రెడ్డి, మండల మైనారిటీ అధ్యక్షుడు ఎండి రఫీఖ్, మండల బీసీ సెల్ అధ్యక్షుడు రాజేష్ గౌడ్, మండల ఎస్టీ సెల్ అధ్యక్షుడు శంకర్ నాయక్, ఎంపీటీసీ ల ఫోరం మాజీ అధ్యక్షుడు సత్యనారాయణ, కాంగ్రెస్ నాయకుడు, టెలికాం బోర్డు మాజీ సభ్యుడు ఆంచనూరి రాజేష్, ఫిషెర్మెన్ అధ్యక్షుడు సుధాకర్, మాజీ ఎస్ఎంసి చైర్మన్ ఎండి బాఖర్ పాషా, కాంగ్రెస్ నాయకులు చందూ యాదవ్, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-పెద్ద శంకరంపేట్

మండలంలో కేంద్రంతో పాటు ఆయా గ్రామాలలో గురువారం పంద్రాగస్ట్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మండల తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ గ్రేసుబాయ్.ఎంపీడీఓ కార్యాలయంలో రఫిక్ యూనిసా పోలీస్ స్టేషన్లో ఎస్ ఐ శంకర్ ప్రభుత్వకార్యాలయాలలో అధికారులు కాంగ్రెస్ పార్టీ ఆఫీస్ దగ్గర రాయిని మధు బీజేపీ కార్యాలయం దగ్గర కోణం విట్టల్ బి ఆర్ ఎస్ ఆఫీస్ లో మాజీ ఎంపీపీ జంగం శ్రీనివాస్ జెండా ఎగురావేశారు.

నవతెలంగాణ-మనోహరాబాద్

స్వాతంత్రదినోత్సవ వేడుకలు మనోహరాబాద్ మండలంలో గురువారం ఘనంగా జరిగాయి. ఉదయం నుండే విద్యార్థులు ర్యాలీగా బయలుదేరి వివిధ ప్రభుత్వ కార్యాలయాలలో జాతీయ పతాకాలను ఎగురవేశారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో స్పెషల్ ఆఫీసర్ ఆర్డీవో జయచంద్రారెడ్డి, తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ చంద్రశేఖర్‌రెడ్డి, వ్యవసాయ కార్యలయంలో వ్యవసాయ అధికారిణి స్రవంతి, పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐ సుభాష్‌గౌడ్, కోనాయిపల్లి డబుల్ బెడ్‌రూంల వద్ద బీజేపి రాష్ట్ర నాయకులు బాషబోయిన చంద్రశేఖర్‌ముదిరాజ్, మనోహరాబాద్‌లో కార్యదర్శి రూపాగౌడ్, కాళ్ళకల్‌లో కార్యదర్శి రాజు, కూచారంలో కార్యదర్శి శ్రీనివాస్‌లతో పాటు అన్ని గ్రామపంచాయతీలలో అధికారులు, వివిధ కుల సంఘాలు, ట్రేడ్ యూనియన్‌లలో ఆయా యూనియన్‌ల అధ్యక్షులు, కుల సంఘాల అధ్యక్షులు తదితరులు జాతీయ పతాకాలను ఎగురవేసి ఘనంగా జరుపుకున్నారు.

నవతెలంగాణ-మనోహరాబాద్

తూప్రాన్ గీతా స్కూల్లో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. పాఠశాల కరస్పాండెంట్ పి. రామాంజనేయులు జాతీయ జెండాను ఆవిష్కరించగా చైర్‌పర్సన్ పి. ఉష స్వాతంత్ర దినోత్సవ విశిష్టతను విద్యార్థులకు తెలియజేశారు. అనంతరం విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో అలరించాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు బి. రాఘువెందర్‌గౌడ్, కొడిప్యాక నారాయణగుప్త, ప్రిన్సిపల్ వెంకట కృష్ణారావ్, ఇంచార్జ్ ప్రిన్సిపల్ ప్రేంరాజ్ మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-చిలిపిచేడ్

స్వాతంత్ర దినోత్సవ వేడుకలు మండలంలో ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రం చిలిపిచేడ్‌లో తహశీల్దార్ కార్యాలయం, గ్రామపంచాయతీ కార్యాలయం ఆవరణలో తహశీల్దార్ ముసాదిక్, పోలీస్ స్టేషన్ వద్ద ఏఎస్ఐ మిస్బాహోద్దీన్, ఎంపీడీవో కార్యాలయం వద్ద ఎంపీడీవో ఆనంద్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వద్ద ప్రధానోపాధ్యాయురాలు వేదశ్రీ, జెండాను ఎగరవేశారు. ఈ కార్యక్రమంలో మండల అధికారులు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.





























నవతెలంగాణ-హవేలి ఘనాపూర్

స్వాతంత్ర దినోత్సవ వేడుకలు గురువారం మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు.తహశీల్దార్ నారాయణ జాతీయ జెండా ఎగురవేసి స్వాతంత్ర శుభాకాంక్షలు తెలిపారు మండలంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో రవీందర్ గౌడ్, మండల అగ్రికల్చర్ కార్యాలయంలో ఏవో నాగ మాధురి, ప్రభుత్వ వెటర్నరీ ఆసుపత్రిలో డాక్టర్ లక్ష్మణ్, మండలంలోని అన్ని గ్రామాలలో జాతీయ జెండా ఎగురవేసి స్వాతంత్ర దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండలంలోని ఇంచార్జ్ ఏ పీ ఓ లక్ష్మణ్ ,మాజీ ప్రజా ప్రతినిధులు, పంచాయతీ కార్యదర్శులు, ఇతర సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

త్రివర్ణ పతాకావిష్కరణ చేసిన సిఐ,ఎస్ఐ

నవతెలంగాణ-తూప్రాన్

స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా తూప్రాన్ పోలీస్ స్టేషన్లో సీఐ రంగకృష్ణ,ఎస్సై శివానంద్ లు త్రివర్ణ పతాకావిష్కరణ చేశారు. ఈ సందర్భంగా సిఐ రంగకృష్ణ మాట్లాడుతూ తూప్రాన్ పట్టణ తూప్రాన్ మండల పరిధిలో శాంతి భద్రతలు పటిష్టంగా అమలు చేస్తామని,మత్తు పదార్థాలను నిషేధించాలని, డ్రగ్స్ క్రయవిక్రయాలు చేయకూడదని, దొంగతనాలను చేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఎంతోమంది స్వతంత్ర సమరయోధుల త్యాగాల కృషివలనే స్వాతంత్ర్యం సిద్ధించిందన్నారు. ఈ కార్యక్రమంలో తూప్రా ఎస్సై శివానంద్,ఎస్సై 2 యాదగిరి,ఏఎస్ఐ లక్ష్మీ, హెడ్ కానిస్టేబుల్ లు, హెూంగార్డులు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రైతు బాంధవుడు సీఎం రేవంత్‌రెడ్డి

- ఉమ్మడి మండలాల ప్యాక్స్ చైర్మన్ మెట్టు బాలక్రిష్టారెడ్డి



నవతెలంగాణ-మనోహరాబాద్

ఎన్నికలలో ఇచ్చిన హామీ ప్రకారం రైతులకు రూ. 2 లక్షల రైతు రుణమాఫీ చేసి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రైతుల పాలిట రైతుబాంధవుడిగా మారాడని ఉమ్మడి మండలాల పీఏసీఎస్ చైర్మన్ మెట్టు బాలక్రిష్టారెడ్డి పేర్కొన్నారు. ఆగష్టు 15న రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేస్తామనే హామీ ఇచ్చిన ప్రకారం రెండు లక్షల రైతు రుణమాఫీని ప్రకటించడంతో రైతులు ఆనందం వ్యక్తంచేస్తున్నట్టు ఆయన తెలిపారు. గురువారం ఆయన మనోహరాబాద్ మండలం లోని దండుపల్లిలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రైతు ప్రభుత్వమన్నారు. ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీలను నెరవేర్చి ప్రజలను ఆదుకుంటుం దన్నారు. గత ప్రభుత్వంలో రైతులకు కేవలం లక్షల రూపాయల రుణమాఫీ చేస్తామని చెప్పి పూర్తిగా ఇవ్వలేని పిరిస్థితి నెలకొందన్నారు. అదు కాంగ్రెస్ ప్రభుత్వం ఆర్థికంగా ఎంత భారం పడినా రైతులకు ఇచ్చిన హామీని నెరవేర్చాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రైతులకు విడతల వారిగా రెండు లక్షల రైతు రుణమాఫీ చేసినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ వైస్ చైర్మన్ దీపక్‌రెడ్డి, డైరెక్టర్లు యాదాగౌడ్, శ్రీనివాస్‌రెడ్డి, జావీద్‌పాషా, సీఈవో దినేస్, సిబ్బంది రాజుగౌడ్, రమేష్, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

ప్రతి పౌరుడు బాధ్యతగా దేశసేవ కొరకు పాటుపడాలి

- జిల్లా పోలీస్ కార్యాలయంలో స్వాతంత్ర్య వేడుకలు
- జిల్లా ఎస్.పి.డి.ఉదయ్ కుమార్ రెడ్డి



నవతెలంగాణ-హవేలి ఘనాపూర్

స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా మెదక్ జిల్లా పోలీస్ ప్రదాన కార్యాలయ ఆవరణలో జిల్లా ఎస్.పి.ఉదయ్ కుమార్ రెడ్డి జాతీయ పతాకాన్ని ఎగురవేసి జాతీయ గీతాలాపన చేసారు. అనంతరం జిల్లా ప్రజలందరికీ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఎస్.పి.డి.ఉదయ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ మహనీయులను స్మరించుకోవాల్సిన అవసరం ఎంతగానో ఉందన్నారు. భారతీయులుగా పుట్టినందుకు మనందరం గర్వపడాలన్నారు. మనం మన విధులను సక్రమంగా నిర్వహించినప్పుడే బార్డర్ లో సైనికులు అందించే సేవలకు మన సేవలు ఏమాత్రం తీసుపోవని గుర్తు చేస్తూ, మన విధులను అంకితభావంతో నిర్వహించాలని పోలీసులుగా మన పాత్ర చాలా కీలకమన్నారు. ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా అదనపు ఎస్పీ అడ్మిన్ మహేందర్, మెదక్ డి.ఎస్.పి.ప్రసన్న కుమార్ ఏ.ఆర్ డి.ఎస్.పి రంగ నాయక్, ఆర్.ఐ.శైలేందర్,.యెస్.బి సి.ఐ సందీప్ రెడ్డి డి.సి.ఆర్.బి. సి.ఐ మధుసూదన్ గౌడ్, డి.పి.ఓ సిబ్బంది, ఎస్.బి. సిబ్బంది, డి.సి.ఆర్.బి సిబ్బంది, ఐ.టి. కోర్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు. పోలీస్ శాఖ లోని వివిధ విభాగాలలో పోలీస్ విధులలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారికి సేవ పతకాలకు ఎంపిక చేసి వారికి ప్రశంస పత్రాలతో పాటు పతకాలు ప్రభుత్వ సలహాదారు కే.కేశవ రావు, ఎంఎల్ఏడ మైనంపల్లి రోహిత్, జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, ఎస్.పి డి.ఉదయ్ కుమార్ రెడ్డిలు అందజేశారు

ఉత్తమ సేవలందించినందుకు ప్రశంసాపత్రాలు



నవతెలంగాణ-హవేలి ఘనాపూర్

ఉత్తమ సేవలు అందించిన పలువురికి స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా అవార్డులను అందజేశారు. గొల్ల దేవదాస్ హెడ్ కానిస్టేబుల్ (శివంపేట పి.ఎస్) పి. దర్మయ్య హెడ్ కానిస్టేబుల్ (తూప్రాన్ పి.ఎస్), పి. సురేష్ బాబు హెడ్ కానిస్టేబుల్ (డిఏఆర్ మెదక్), జె. రాములు హెడ్ కానిస్టేబుల్ (డి ఏ ఆర్ మెదక్,) డి. ఆనందం హెడ్ కానిస్టేబుల్ (డిఏఆర్ మెదక్), పి. దత్తు రావ్ హెడ్ కానిస్టేబుల్ (డిఏఆర్ మెదక్), ఆర్. సర్వేశ్వర్ హెడ్ కానిస్టేబుల్ (డిఏఆర్ మెదక్), ప్రశంస పత్రాలు అందుకున్నారు. అదేవిధ:గా ఎం.రేణుక రెడ్డి (సిఐ అల్లాదుర్గం సర్కిల్,) జి.శివానందం (ఎస్ ఐ తూప్రాన్), రుక్సానా బేగం (ఏఎస్ఐ మెదక్ టౌన్ పీఎస్), బేతయ్య (హెచ్‌సి 1538 హవేలీ ఘన్‌పూర్ పిఎస్), దయానంద్ (పీసీ 2303 కుల్చారం పిఎస్), ప్రేమ్ కుమార్ (పి సి2632 అల్లాదుర్గ్), ఎం.మహేందర్ (పీసీ-840 శివ్వంపేట పీఎస్), జి. భాస్కర్ (పీసీ- 802 చేగుంట పీఎస్), ఎన్.చంద్రం (పీసీ-2113 శంకరంపేట-ఆర్), మల్లేశ్వరి (పిసి 299 రేగోడు), ఎండి.తస్లీమ్ (పిసి-1000 మనోహరాబాద్ పిఎస్), బి.విట్టల్ (ఏ ఆర్ ఎస్ ఐ 6787 మెదక్), ఎండి ఫసియుద్దిన్ (ఏ ఆర్ హెచ్ సి -355 మెదక్), రేణుక (ఏఆర్ కానిస్టేబుల్ -2979 మెదక్),యు.యాదగిరి -1066 (మెదక్,)



యం.రమేష్ (హెచ్ జి -496), జె.వరప్రసాద్ (హెచ్ జి 233), లావణ్య (హెచ్ జి-606), మినిస్టీరియల్ సిబ్బంది వాల్య నాయక్, సాగర్ సీనియర్ అసిస్టెంట్ ప్రశంస పత్రాలు అందుకున్నారు.

నవతెలంగాణ-తూప్రాన్

స్వాతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా జిల్లా ఉత్తమ పంచాయతీ కార్యదర్శిగా ఎస్.కల్పన అవార్డును అందుకున్నారు. ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాల అమలులో ఇస్లాంపూర్ గ్రామ పంచాయతీలో ఉత్తమ సేవలందించినందుకుగాను కలెక్టర్ రాహుల్ రాజ్ కల్పనకు ఈ అవార్డును అందజేశారు.

నవతెలంగాణ-టేక్మాల్

మండల పరిధిలోని కోరంపల్లి గ్రామపంచాయతీగా ప్రత్యేక అధికారిగా మండల వ్యవసాయ అధికారి రాంప్రసాద్ విధులు నిర్వహిస్తున్నారు. స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని ఉత్తమ ప్రత్యేక అధికారి అవార్డును ప్రభుత్వ సలహాదారు కె కేశవరావు అవార్డును అందజేశారు.



కామ్రేడ్ మేర్గోజు యాదగిరి మృతి సీపీఐ(ఎం)పార్టీకి తీరని లోటు

- సీపీఐ(ఎం)జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి



నవతెలంగాణ-చేర్యాల

చేర్యాల పట్టణ కేంద్రానికి చెందిన సీపీఐ(ఎం)సీనియర్ కార్యకర్త మేర్గోజు యాదగిరి గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ గురువారం మృతి చెందారు. విషయం తెలుసుకున్న సీపీఐ(ఎం)సిద్దిపేట జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి మృతదేహంపై ఎర్రటి వస్త్రాన్ని కప్పి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించి, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ సందర్భంగా ఆముదాల మల్లారెడ్డి మాట్లాడుతూ యాదగిరి నిబద్ధత గల కమ్యూనిస్టు కార్యకర్త అని,ఆయన మృతి పార్టీకి తీరని లోటని అన్నారు. ఆయన కుటుంబానికి చేర్యాల పట్టణ పార్టీ అండగా నిలుస్తుందని, కుటుంబ సభ్యులు అధైర్య పడ వద్దని, యాదగిరి ఆశయ సాధన కోసం నిరంతరం కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి కొంగరి వెంకట మావో, పట్టణ కార్యదర్శి రాళ్ల బండి నాగరాజు, ముస్త్యాల ప్రభాకర్, పోలోజు శ్రీహరి, ఆముదాల నర్సిరెడ్డి, రాళ్ల బండి భాస్కర్, తొడంగల రామచంద్రం, అజ్గర్, చందు, రాళ్లబండి నాగభూషణం, రంజిత్ రెడ్డి ,ప్రవీణ్, ఇప్పకాయల శోభ, రమ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ 9వ వార్షికోత్సవ సంచికను ఆవిష్కరించిన చక్రధర్ గౌడ్



నవ తెలంగాణ- సిద్దిపేట

నవ తెలంగాణ దినపత్రిక తొమ్మిదవ వార్షికోత్సవ ప్రత్యేక సంచికను ఫార్మర్స్ ఫస్ట్ ఫౌండేషన్ చైర్మెన్, కాంగ్రెస్ నాయకులు చక్రధర్ గౌడ్ తన కార్యాలయం వద్ద గురువారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుల కోసం, కార్మికులు, బడుగు, బలహీన వర్గాల పక్షాన నిలిచే దినపత్రిక నవతెలంగాణ అని అన్నారు. స్వతంత్ర దినోత్సవం, 9వ వార్షికోత్సవ సందర్భంగా తీసుకువచ్చిన ప్రత్యేక సంచికను ఆవిష్కరించడం చాలా సంతోషంగా ఉందన్నారు. మరిన్ని వార్షికోత్సవాలు జరుపుకోవాలని, ప్రతినిత్యం ప్రజల పక్షాన నిలవాలని, నవతెలంగాణ విలేకరుల బృందానికి శుభాకాంక్షలు. ఈ కార్యక్రమంలో నవతెలంగాణ సిద్దిపేట జిల్లా స్టాఫ్ రిపోర్టర్ శ్రీనివాస్, సిద్దిపేట డివిజన్ ఇంచార్జ్ యాదగిరి, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నిధులు లేక నిలిచిపోయిన పంచాయతీ భవనాలు

- పెండింగు బిల్లులను మంజూరు చేయాలి
- ఎంపీడీవోలకు మాజీ సర్పంచుల వినతిపత్రం
- మంత్రి సీతక్క దృష్టి పెట్టాలని వినతి



నవతెలంగాణ- గజ్వేల్

పంచాయతీలే పాలనకు పట్టుకొమ్మలు, కానీ పంచాయతీలకే పైసలు లేకపోతే క్షేత్రస్థాయిలో అభివృద్ధి కుంటుపడుతుందని చెప్పాలి. గ్రామ పరిపాలన కేంద్రాలైన గ్రామపంచాయతీలకు నిధులు లేక నానా తంటాలు పడుతున్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మంజూరు చేసే నిధులు సకాలంలో గ్రామపంచాయతీలకు చేరకపోవడంతో అభివృద్ధి ముందుకు సాగడం లేదు. గత ప్రభుత్వంలో ఎంపికైన సర్పంచులు ఎందుకైనామో అని తలలు పట్టుకున్నారు. కేంద్రం నిధులు ఇచ్చిన రాష్ట్ర ప్రభుత్వం వాటిని మంజూరు చేయకపోవడంతో గ్రామాల్లో అభివృద్ధి ముందుకు సాగలేదు. దీనికి తోడు గ్రామపంచాయతీ లు లేని గ్రామాల్లో భవనాలు నిర్మిస్తే అర్ధాంతరంగా నిలిచిపోయాయి. సిద్దిపేట జిల్లాలో గజ్వేల్, మిరుదొడ్డి, కొండపాక, చిన్న కోడూరు తదితర మండలాల్లో గ్రామపంచాయతీల భవనాల నిర్మాణాలు మధ్యలోనే నిలిచిపోయాయి. గ్రామ పరిపాలనలో కీలకమైన పంచాయతీ గ్రామాలకు సొంత భవనాలు లేక పాలన సరిగా సాగటం లేదు. మొన్నటి వరకు పాలకమండళ్ల సమావేశాలు ఇరుకు గదులు, ఆరుబయట సాగించారు. భవన నిర్మాణాలపై ప్రభుత్వం దృష్టి సారించాల్సిన అవసరం ఉంది. జిల్లాలోని గ్రామ పంచాయతీలల్లో కొన్ని పాతవాటికి, కొత్తగా ఏర్పడిన పంచాయతీలకు పక్కాభవనాలను సమకూర్చలేదు. కొన్ని స్లాబ్ స్థాయిలో ఆగిపోగా కొన్ని నిర్మాణాలు పిల్లర్ల స్థాయిలో ఉన్నాయి. కొన్నింటికైతే నిర్మాణాలే ప్రారంభించలేదు. గజ్వేల్ మండలంలో 11 గ్రామ పంచాయతీలకు భవనాలు మంజూరు. కాగా 7 చోట్ల పూర్తయ్యాయి. ఒకటి నిర్మాణంలో ఉండగా జాబిగామ, కోమటేబండ, బంగ్లవెంకటా పూర్, కొడకండ్ల, దిలాల్పూర్, కొల్లూరు గ్రామాల్లో స్థలం లేక ప్రారంభించలేదు. చిన్నకోడూరు మండల పరిధిలో మొత్తం 25 పంచాయతీలున్నాయి. ఇందులో ఇరవై పంచాయతీలకు పక్కా భవనాలుండగా మల్లారం, ఎల్లాయిపల్లి రంగాయిపల్లి, ఓబులాపూర్ గ్రామాల్లో నిర్మాణ దశల్లో ఉన్నాయి. మేడిపల్లిలో పిల్లర్ల స్థాయిలోనే ఉండటం గమనార్హం. బెజ్జంకి మండలంలో బిల్లులు రాకపోవడంతో పంచాయతీ భవనం ప్రారంభానికి నోచుకోలేదు. మిరుదొడ్డి మండలంలో 20 గ్రామ పంచాయతీలున్నాయి. ఆర్వాల, మల్లుపల్లి, కాసులబాద్, ఖాజీపూర్, భూంపల్లి, మోతే, కొండాపూర్ గ్రామాల్లో భవనాలు అసంపూర్తిగా ఉన్నాయి. కొత్తగా ఏర్పాటైన బేగంపేట, లింగుపల్లి, అల్మాస్పూర్, గ్రామాల్లో భవనాలు లేక గ్రామైక్య సంఘాల భవనాల్లో నిర్వ హిస్తున్నారు. మండల కేంద్రమైన మిరుదొడ్డిలో అసంపూర్తిగా ఉంది. కొండపాక, కుకునూర్పల్లి మండలాల పరిధిలో మొత్తం 18 గ్రామపంచాతీలుండగా పాలన సౌలభ్యం కోసం గత ప్రభుత్వం మరో 7 నూతన పంచాయతీలను ఏర్పాటు చేసింది. ఏడింటిలో 5 చోట్ల పూర్తవగా రవీంద్రనగర్, దర్గా రెండు చోట్ల అసంపూర్తిగా ఉన్నాయి. తాత్కాలిక భవనాలు వినియోగిస్తున్నారు. చిన్నకోడూరు, రవీందర్ నగర్, దర్గా రెండు చోట్ల అసంతగా ఉన్నాయి. పోతారంలో గ్రామపంచాయతీ భవన నిర్మా దానికి గత సంవత్సరం జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద రూ.20 లక్షలతో నిర్మించారు. ఎనిమిది నెలలు గడిచినా బిల్లులు మంజూరు కాలేదు.

పాత బకాయిలపై మాజీ సర్పంచుల ఆశలు.

ఇదిలా ఉండగా ఇటీవల సర్పంచుల పదవి ముగిసింది. గతంలో సర్పంచులు చేసిన అభివృద్ధి పనులకు ఒక్కొక్క గ్రామంలో సుమారు ఐదు నుంచి రూ.20 లక్షల వరకు బకాయిలు ఉన్నట్లు తాజా మాజీ సర్పంచులు ఇటీవల ఆయా ఎంపీడీవోలకు వినతి పత్రాలు అందించారు. పెండింగ్ బిల్లులను వెంటనే మంజూరు చేయాలని కోరారు. ప్రభుత్వం బిల్లులు మంజూరు చేస్తుందని పంచాయతీరాజ్ శాఖ మంత్రి ధనసిరి సీతక్క ప్రకటించారు. దీంతో మాజీ సర్పంచుల్లో కొంత ఉత్సవం నెలకొన్నది. మాజీ సర్పంచులు సొంత డబ్బులు పెట్టి పనులు చేసినట్లు చెప్పుకొస్తున్నారు. ఈ విషయాన్ని సంబంధిత శాఖ అధికారులు కూడా క్షేత్రస్థాయిలో అంగీకరిస్తున్నారు. అదేవిధంగా గ్రామపంచాయతీల భవనాల నిర్మాణాలపై ప్రత్యేక దృష్టి పెడతామని మంత్రి ప్రకటించడంతో గ్రామపంచాయతీ భవనాల నిర్మాణం చేపడుతున్న కాంట్రాక్టర్లు సైతం నిధులు విడుదలపై ఆశగా ఎదురుచూస్తున్నారు.

దుబ్బాక సర్వతోముఖాభివృద్ధికి కృషి చేస్తా

- ఎమ్మెల్యే



నవతెలంగాణ-దుబ్బాక

దుబ్బాక నియోజకవర్గ సర్వతోముఖాభివృద్ధికి అవిశ్రాంతంగా కృషి చేస్తానని ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి అన్నారు. దుబ్బాక మున్సిపల్తో పాటు నియోజకవర్గంలోని అన్ని మండలాలను అవసరమైన పనుల్ని నియోజకవర్గ భవిష్యత్తు ప్రణాళికను రూపొందించి అన్ని రంగాల్లో దుబ్బాకను అభివృద్ధి చేస్తానన్నారు. స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా గురువారం దుబ్బాక పురపాలికలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం, ప్రభుత్వ ఏరియా వంద పడకల ఆసుపత్రి, ఐఓసీలోని తహసీల్దార్ కార్యాలయం, గాంధీ విగ్రహ చౌరస్తా వద్ద ఎమ్మెల్యే ప్రభాకర్ రెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించి మాట్లాడారు. మున్సిపల్ కార్యాలయం వద్ద చైర్ పర్సన్ గన్నె వనిత భూమిరెడ్డి, ఎంపీడీవో కార్యాలయం వద్ద ఎంపీడీవో వీ.భాస్కర శర్మ, ఐసీడీఎస్ కార్యాలయం ఎదుట సీడీపీఓ ఎల్లయ్య, ఎంఈఓ కార్యాలయం వద్ద ఎంఈఓ జోగు ప్రభుదాసుతో కలిసి జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కల్యాణం రమేష్ కుమార్, మెప్మా సీఓ రేణుక, మున్సిపల్ కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, మెప్మా ఆర్పీలు, వార్డు ఆఫీసర్లు, మున్సిపల్ ఎంపీడీవో, ఐసీడీఎస్, ఎంఈఓ కార్యాలయాల సిబ్బంది, పలువురు బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

పాఠశాలకు మైక్ సెట్ ను బహుకరించిన పూర్వ విద్యార్థులు



నవతెలంగాణ -నంగునూరు

నంగునూరు మండలం అక్కెనపల్లి గ్రామ పాఠశాలలో 7వ తరగతి 2003 బ్యాచ్ పూర్వ విద్యార్థులు పంద్రాగస్టు పర్వదినాన్ని పురస్కరించుకుని మైక్ సెట్ ను గురువారం ప్రాథమిక పాఠశాలకు బహుకరించారు. ఈ సందర్భంగా పలువురు పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ తమ చిన్న వయసులో విద్యను అభ్యసించిన పాఠశాలకు మైక్ సెట్ ను బహుకరించడం చాలా సంతోషంగా ఉందన్నారు. పాఠశాల అభివృద్ధి కోసమై ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. మైక్ సెట్ను బహుకరించిన పూర్వ విద్యార్థులను పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామస్తులు అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, పంచాయతీ కార్యదర్శి పద్మ , నాయకులు తిప్పని రాజేశ్వర్, పూర్వ విద్యార్థులు సిల్వేరి కృష్ణ, అంగన్వాడీ టీచర్లు, ఆశావర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

కుకునూరు పల్లి ఉన్నత పాఠశాలలో నమూనా ఆయుధాలతో పరేడ్



నవ తెలంగాణ - కొండపాక

కుకునూరుపల్లి ఉన్నత పాఠశాలలో విద్యార్థులు స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా పాఠశాల ప్రాంగణంలో 65 మంది విద్యార్థులతో నమూనా ఆయుధాలతో పరేడ్ నిర్వహించారు. పీఎస్ఆర్ సంస్థ చైర్మెన్ పోల్కంపల్లి నరేందర్ అందించిన సహాయంతో విద్యార్థులకు నమూనా ఆయుధాలతో పరేడ్ నిర్వహించి అందర్నీ ఆకట్టుకున్నారు. వ్యాయామ ఉపాధ్యాయుడు రాజ్ కుమార్ విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ ఇచ్చారు. రాష్ట్రంలో ఎక్కడ లేని విధంగా విద్యార్థులు పరేడ్ నిర్వహించడం సైన్యంలో చేసే విధంగా చేయడం విద్యార్థులకు ఉత్సాహాన్ని ఇచ్చింది. పలువురు విద్యార్థులను అభినందించారు. విద్యార్థుల పరేడ్ విన్యాసాల మధ్య జాతీయ పతాకాన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బచ్చలి సత్తయ్య ఎగరవేశారు. కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మెన్ నవనీత, మాజీ ఎస్ఎంసీ చైర్మెన్ ఐలయ్య , మాజీ కోఆప్షన్ మెంబర్ అజీముద్దిన్, ఉపాధ్యాయ బృందం విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

విద్యార్థులకు మెమోంటోలు ప్రధానం



నవతెలంగాణ-చేర్యాల

చేర్యాల మండలం ముస్త్యాల గ్రామంలో కామ్రేడ్ కొంగరి నారాయణ స్మారక విజ్ఞాన సేవా సంఘం ఆధ్వర్యంలో 78 వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా గురువారం జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలో పదవ తరగతి లో మొదటి స్థానం ఉత్తీర్ణత సాధించిన ఒక విద్యార్థి కి, రెండో స్థానం సాధించిన నలుగురు విద్యార్థులకు మెమోంటోలను ప్రధానం చేశారు. తల్లిని గాని, తండ్రిని గాని కోల్పోయిన విద్యార్థులకు నోటుబుక్కులు,పెన్నులను అందజేశారు.అలాగే తల్లిదండ్రులను కోల్పోయిన పిల్లలకు చిన్న చిన్న అవసరాలకు స్టడీ మెటీరియల్ అందించే సదుద్దేశంతో కామ్రేడ్ కొంగరి నారాయణ స్మారక విజ్ఞాన సేవా సంఘం ముస్త్యాల ట్రస్ట్ ఆధ్వర్యంలో రూ.5 వేలను పాఠశాల ప్రధానోపాధ్యాయురాలుకు అందజేసి పిల్లల కు అవసరమైన స్టడీ మెటీరియల్ సమకూర్చాలని కోరారు. ఈ కార్యక్రమంలో విజ్ఞాన సేవా సంఘం అధ్యక్షులు కొంగరి వెంకట మావో, కోశాధికారి, ఎండి. ఎజాస్,సభ్యులు అర్కాల సూర్యనారాయణ, రేపాక కుమార్, చంద్రమజూందార్, గుండ్ర రవీందర్, చింత కింది డానియల్,మైసంపల్లి రాహుల్ తదితరులు పాల్గొన్నారు.

10కిలోల పప్పు ధన్యాలతో 10అడుగుల భారీ మువ్వన్నెల జెండా



నవ తెలంగాణ- గజ్వేల్

78వ స్వాతంత్ర దినోత్సవ శుభ సందర్భంగా వినూతన ఆలోచనలతో 10కిలోల పప్పు ధాన్యాలతో 10అడుగుల రేపరేపలాడే భారీ మువ్వన్నెల జెండాను 2రోజులు శ్రమించి అత్య అద్భుతంగా చిత్రించి గురువారం రామకోటి కార్యాలయంలో ఆవిష్కరించి దేశభక్తిని చాటుకున్నారు. గజ్వేల్ పట్టణానికి చెందిన రామకోటి భక్త సమాజం వ్యవస్థాపక, అధ్యక్షులు, భక్తిరత్న, కళారత్న, సేవారత్న అవార్డు గ్రహీత రామకోటి రామరాజు చిత్రీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భిన్నత్వంలో ఏకత్వానికి ప్రతీక మన భారదేశం అన్నారు. ఏ తల్లి నినుగన్నదో ఆ తల్లినే కన్న భూమి గొప్పదన్నారు. అటువంటి భరతభూమి చిత్రాన్ని నా కళతో ప్రతి సంవత్సరం కొత్త ఆలోచనతో చిత్రించి ఆ తల్లి ఋణం తీర్చుకునే అవకాశం రావడం అదృష్టంగా భావిస్తున్ననన్నారు. కాషాయంకు ఎర్రపప్పు, తెలుపుకు బియ్యం, ఆకుపచ్చకు పెసరపప్పు వాడానని తెలుపారు.

ప్లాస్టిక్ రాఖీలు వాడొద్దు



నవతెలంగాణ-మద్దూరు

వచ్చే రాఖీ పౌర్ణమికి ప్రజలు ప్లాస్టిక్ రాఖీలు వాడొద్దని ఒక దారం, రాగి ఆకు, ఒక పుష్పంతో రాఖీని తయారు చేసుకొని పర్యావరణాన్ని పరిరక్షించాలని మద్దూరు, రేబర్తి, పంచాయతీ కార్యదర్శులు గద్ద వెంకటేశ్వర్లు, మాధవ్ జాదవ్లు కోరారు. ఈ సందర్భంగా గురువారం ఏకో ఫ్రెండ్లీ రాఖీలపై ప్రజలకు అవగాహన కల్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ పర్యావరణాన్ని పరిరక్షించుకునేందుకు ప్రజలందరూ ఏకం కావాలని, వచ్చే రాఖీ పండుగకు ప్లాస్టిక్ రహిత రాఖీలను కట్టుకొని పర్యావరణాన్ని పరిరక్షించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మేక మల్లేశం, బీఆర్ ఎస్ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు మలిపెద్ది మల్లేశం, కాంగ్రెస్ పార్టీ మండల కార్యదర్శి బూరుగు శంకర్, బీఆర్ఎస్ మండల ఉపాధ్యక్షుడు మంద సుమన్, నాయకులు గొట్టే పరమేశ్వర్, బోయిని రాంబాబు,తదితరులు పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ



నవతెలంగాణ- దుబ్బాక

ముఖ్యమంత్రి సహాయనిధి కింద దరఖాస్తు చేసుకున్న 78 మంది లబ్దిదారులకు మంజూరైన రూ.20 లక్షల విలువగల సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి గురువారం దుబ్బాక లోని తన క్యాంపు కార్యాలయంలో లబ్దిదారులకు అందజేశారు. ఎమ్మెల్యే వెంట మున్సిపల్ కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, పీఏసీఎస్ చైర్మెన్ శేర్ల కైలాష్, మాజీ జెడ్పీటీసీ కడతల రవీందర్ రెడ్డి, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు రొట్టె రాజమౌళి, గన్నె భూమిరెడ్డి, కొత్త కిషన్ రెడ్డి, పోలబోయిన నారా గౌడ్, పలురున్నారు.

స్వాతంత్ర్య ఫలాలు క్షేత్రస్థాయిలో అందరికీ అందాలి

- జాతీయ జెండాను ఆవిష్కరించిన మంత్రి పొన్నం ప్రభాకర్



నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్ 333

స్వాతంత్ర్య ఫలాలు క్షేత్రస్థాయిలో అందరికీ అందేలా అందరూ భాగస్వామ్యం కావాలని రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. గురువారం హుస్నాబాద్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం లో 78వ స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం హుస్నాబాద్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జాతీయ జెండా ఎగరవేసి, గాంధీ చౌరస్తాలో జరిగిన స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న మంత్రి 78వ స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ ఎందరో అమరులైన తర్వాత స్వాతంత్రం సాధించుకున్నామని, వాళ్ళ ఆకాశలకు అనుగుణంగా దేశం అన్ని రంగాల్లో ముందు వెళ న్నామన్నారు. 10 సంవత్సరాల రాష్ట్ర ఏర్పాటు తర్వాత ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ప్రజా ప్రభుత్వం ఏర్పడిందన్నారు. ఈరోజు రాష్ట్రంలో అనేక కార్యక్రమాలతో ప్రభుత్వం ముందు పోతుందన్నారు. భారత రాజ్యాంగాన్ని రక్షించుకోవడానికి, స్వేచ్ఛ, మనకున్న హక్కులకు భంగం కలిగించకుండా ఉండడానికి ప్రజలంతా ఐక్యంగా ఉండాలని అన్నారు.రాష్ట్ర దేశ ప్రగతికి ప్రజలంతా కృషి చేయాలని ప్రతిజ్ఞ చేయాలని పేర్కొన్నారు. అనంతరం విద్యార్థులకు నోటు పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సామాజిక సేవకురాలు కాంగ్రెస్ నాయకురాలు కర్ణ కంటి మంజులరెడ్డి, సింగిల్ విండో చైర్మెన్ బొలిశెట్టి శివయ్య, పీసీసీ సభ్యులు కేడం లింగమూర్తి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బంక చందు, చిత్తారి రవీందర్ పద్మ తదితరులు పాల్గొన్నారు.

సైబర్ మోసాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

- గంజాయి డ్రగ్స్ ఇతర మత్తు పదార్థాల జోలికి వెళ్ళవద్దు
- మర్కుక్ ఎస్ఐ దామోదర్



నవతెలంగాణ-మర్కుక్

సైబర్ మోసాలతో ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఎంతైనుందని, గంజాయి డ్రగ్స్ , మత్తు పదార్థాల జోలికి వెళ్ళోద్దని మర్కుక్ ఎస్ఐ ఓ.దామోదర్ అన్నారు. గురువారం మండల పరిధిలోని అంగడికిష్టాపూర్ గ్రామంలో ఆయన సైబర్ క్రైమ్ పై అవగాహనా కార్యక్రమం నిర్వహిచారు. ఈ అయన సందర్భంగా ఆయన మాట్లాడుతూ లింక్స్, ఓటీపీ, ట్రేడింగ్, ఇన్వెస్ట్మెంట్ వంటి పలు సైబర్ మోసాలకు గురవుతున్నట్టు చెప్పారు. వచ్చిన లింక్స్ గానీ ఓటీపీకి గానీ స్పందించొద్దన్నారు. సైబర్ మోసాలపై అప్రమత్తంగా ఉంటూ తల్లిదండ్రులతో పాటు తెలిసిన వాళ్ల అందరికీ ఇలాంటి మోసాలపై అవగాహన కల్పించాలని విద్యార్థులకు సూచించారు. సైబర్ మోసాలకు గురైతే వెంటనే 1930కి ఫిర్యాదు చేయాలన్నారు. గ్రామంలో ఎవరైనా చట్ట వ్యతిరేకమైన కార్యక్రమాలు నిర్వహించినట్లయితే, ఎవరన్నా అనుమానాస్పదంగా కనిపించిన వెంటనే డయల్ 100కు కాల్ చేయాలని సూచించారు. ప్రజల సమస్యలు తీర్చడానికి ఎల్లవేళలా అందుబాటులో ఉండి సేవల అందిస్తామని తెలిపారు. ప్రజల ధన మాన ప్రాణ రక్షణకు డిపార్ట్మెంట్ ఎప్పుడూ అండగా ఉంటుందని భరోసా కల్పించారు. గ్రామస్థులు, తదితరులున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు బదుద్దెడ రాములు గౌడ్, బిల్లా శ్యాంసుందర్, మాజీ ఉపసర్పంచులు కోండల్ రెడ్డి, కుమ్మరి కనకయ్య, స్టార్ యూత్ సభ్యులు మహిపాల్ రెడ్డి,సుదర్శన్ గౌడ్, తదితరులున్నారు.

దళిత బహుజనులకు దరిచేరని స్వాతంత్ర్య ఫలాలు

- డీబీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి బ్యాగరి వేణు



నవతెలంగాణ-గజ్వేల్

గురువారం గజ్వేల్ మండల్ బెజుగమ గ్రామంలో 78వ స్వతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని అంబేద్కర్ యువసేన యూత్ ఆధ్వర్యంలో యూత్ వైస్ ప్రెసిడెంట్ చెల్ల స్వామి జెండా ఆవిష్కరణ చేసి మహనీయులకు పూల మాలలతో నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వచ్చిన దళిత బహుజన ఫ్రంట్ జిల్లా ప్రధాన కార్యదర్శి బ్యాగరి వేణు మాట్లాడుతూ 78వ స్వతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. స్వతంత్ర కోసం పోరాడిన వారి త్యాగం మరువలేనిదిన్నారు.1947 ఆగస్టు 15 న రాత్రి బ్రిటిష్ పాలన నుంచి భారతదేశానికి విముక్తి గా స్వతంత్ర వచ్చిందన్నారు. భారత్ మాతాకీ జై అంటే సరిపోదు స్త్రీలను గౌరవించాలన్నారు. స్వాతంత్రం వచ్చి 78 సంవత్సరాలు అవుతున్న దళిత బహుజనులకు ఇంకా నేటికి ఈ స్వతంత్ర భారతదేశంలో కుల, మత బేధాలు ఉన్నాయన్నారు. బీజేపీ పార్టీ ఎత్తుగడ కోసం దేవుళ్ళ పేరుతో రోజు రోజుకి దళిత బహుజనుల పై దాడులు జరుగుతూనే ఉన్నాయన్నారు. డాక్టర్ బాబాసాహెబ్ రాసిన రాజ్యాంగం 1950 జనవరి 26న అమల్లోకి రావడంతో.రాజ్యాంగం ద్వారానే ఏ కులానికి చెందిన వారైనా గల్లీ నుంచి ఢిల్లీ వరకు స్త్రీలు పురుషులు అని తేడా లేకుండా రాజకీయ రంగంలో ఉండొచ్చని అన్నారు. ఇకనైనా దేశంలో అధికారంలో ఉన్న బీజేపీ పార్టీ మాటలకే అంకితం తప్ప దాడులకు ముందంజలో ఉంటుందన్నరు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సెక్రెటరీ సంతోష్ రెడ్డి, స్కూల్ ప్రధాన ఉపాధ్యాయులు సుధాకర్ రెడ్డి, అంబేద్కర్ యువసేన యూత్ సభ్యులు, శ్యామ్ ప్రభాకర్, గ్రామ పెద్దలు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

ప్రతి కార్యకర్తకి అండగా ఉంటాం

- నిరుపేద కుటుంబాన్నికి ఆర్థిక సహాయం
- సిద్దిపేట జిల్లా ఓబీసీ సెల్ అధ్యక్షులు డాక్టర్ సూర్య వర్మ



నవతెలంగాణ- సిద్ధిపేటరూరల్

ప్రతి కార్యకర్తకు కుటుంబానికి అండగా ఉండి కాపాడుకుంటానని సిద్దిపేట జిల్లా ఓబీసీ సెల్ అధ్యక్షులు డాక్టర్ సూర్య వర్మ అన్నారు. గురువారం సిద్దిపేట రూరల్ మండల పరిధిలోని పెద్ద లింగారెడ్డిపల్లి ఎస్సీ సెల్ మాజీ అధ్యక్షులు కోదాది రమేష్ సోదరుడు కోదాది శ్రీ కృష్ణ ఇటీవల గుండెపోటుతో మరణించాడు. విషయం తెలుసుకున్న డాక్టర్ సూర్య వర్మ వారి కుటుంబాన్ని పరామర్శించి బియ్యం, ఆర్థిక సహాయం అందజేశారు. కార్యకర్తకు ఏ ఆపద వచ్చిన కంటికి రెప్పలా కాపాడుకుంటానని బాధపడొద్దని అన్నారు. అదేవిధంగా ప్రభుత్వం తరపున వారి పిల్లలకు లబ్ధి చేకూరే విధంగా జిల్లా మంత్రి పొన్నం ప్రభాకర్ దృష్టికి తీసుకెళ్తానని అన్నారు. వారితో పాటు సిద్దిపేట డీసీసీ ప్రధాన కార్యదర్శి జంగోని శ్రీనివాస్, సేవాదళ్ ప్రధాన కార్యదర్శి మోతె కుమార్, ప్రసాద్ ,నవీన్ తదితులురు పాల్గొన్నారు.

సీపీఐ రాజిలేని పోరాటం ప్రజల సమస్యల పైనే

- సీపీఐ రాష్ట్ర మాజీ కౌన్సిల్ సభ్యులు దయానంద్ రెడ్డి



నవతెలంగాణ-జగదేవ్పూర్

ప్రజా సమస్యల పరిష్కరించడానికి సీపీఐ నిరంతరం రాజిలేని పోరాటం చేస్తుందని సీపీఐ రాష్ట్ర మాజీ కౌన్సిల్ సభ్యులు బట్టు దయానంద్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం మండలస్థాయి సీపీఐ ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని తిగుల్ గ్రామంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీపీఐ పార్టీ గ్రామ గ్రామాన బలోపేతం చేస్తామని పేర్కొన్నారు. పార్టీ పునర్నిర్మాణంపై ప్రత్యేక దృష్టి పెట్టినట్లు వివరించారు. సీపీఐ ఏ పార్టీకి అనుకూలం కాదని ప్రజల పక్షాన నిరంతరం పోరాటం చేస్తుందని స్పష్టం చేశారు. గ్రామాల్లో ఎలాంటి సమస్య ఉన్న స్పందించి వారి పక్షాన నిలబడి పరిష్కరించే దిశగా కృషి చేస్తామన్నారు. ప్రస్తుతం గ్రామాల్లో భూ సమస్యలు చాలా ఉన్నాయని వాటి పరిష్కారం కోసం అధికారుల దృష్టి తీసుకపోతామని తెలిపారు. రుణమాఫీకి రేషన్ కార్డు నిబంధన ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. అలాగే స్థానిక సంస్థల ఎన్నికలపై ప్రత్యేక దృష్టి పెట్టినట్లు ఎన్నికల్లో పోటీ చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నియోజకవర్గ ఇన్ ఛార్జి కృష్ణ, నాయకులు రాజేశం, రామచంద్రం, లింగం, తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ సేవలకు ప్రశంసాపత్రాలు, అవార్డులు









నవతెలంగాణ-మద్దూరు

స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా ఉత్తమ సేవలు అందించినందుకు గాను మద్దూరు మండలంలోని మద్దూరు ఏఈఓ రాకేష్, ఉత్తమ అధికారిగా ఎంపికయ్యారు. ఈ సందర్భంగా గురువారం సిద్దిపేట జిల్లా కలెక్టర్ కార్యాలయంలో మంత్రి పొన్నం ప్రభాకర్, కలెక్టర్ మనుచౌదరి, చేతుల మీదుగా ఉత్తమ అవార్డు అందుకున్నారు. నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండి సేవ చేసే రాకేష్కు ఉత్తమ అవార్డు రావడం అభినందనీయమని. ఏవో రామకృష్ణ, మండల అధికారులు అభినందించారు.

నవ తెలంగాణ-కొండపాక

కొండపాక మండలం 108 అంబులెన్స్ మెడికల్ టెక్నీషియన్ మహేందర్కు ఉత్తమ మెడికల్ టెక్నీషియన్ అవార్డు అందుకున్నారు. ఉత్తమ సేవలు అందించినందుకు గాను ఆయనకు స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా సిద్దిపేటలో జరిగిన కార్యక్రమంలో మంత్రి పొన్నం ప్రభాకర్, కలెక్టర్ మను చౌదరి ప్రశంస పత్రాన్ని అందజేశారు.

నవతెలంగాణ-నంగునూరు

సిద్దిపేట వన్ టౌన్ పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహిస్తున్న పోలీస్ కానిస్టేబుల్ సిర్రం నాగరాజు గురువారం రాష్ట్ర రోడ్డు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ నుంచి అప్రిసియేషన్ సర్టిఫికేట్ పొందారు. స్వాతంత్ర్యదినోత్సవం సందర్భంగా కలెక్టర్ మను చౌదరి, పోలీస్ కమిషనర్ అనురాధ సమక్షంలో బహుమతి అందుకున్నారు. నంగునూరు మండల కేంద్రానికి చెందిన నాగరాజును పలువురు అభినందించారు. మరిన్ని సేవా పథకాలు, అవార్డులు అందుకోవాలని నాగరాజుకు సూచించారు.

నవతెలంగాణ -నంగునూరు

పోటీల్లో పాల్గొని గెలుపొందిన ప్రైజ్ మనీని పాఠశాలకు విరాళంగా అందించి ఉదారత చాటుకున్నారు.78 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా బద్దిపడగ గ్రామంలో నిర్వహించిన వాలీబాల్ టోర్నమెంట్లో గెలుపొందిన విజేతలకు వచ్చిన ప్రైజ్ డబ్బులు రూ.4500 లను ప్రాథమిక పాఠశాల ఉపాధ్యయ బృందానికి అప్పగించారు. టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి దేవులపల్లి యాదగిరి, మండల అధ్యక్షులు తప్పెట శంకర్ ఆధ్వర్యంలో ప్రైమరీ స్కూలు టీచర్స్ కు అప్పగించినట్లు కాంగ్రెస్ నాయకులు ఆవుల నాగరాజు తెలియజేశారు.

పాథమిక పాఠశాలకు ఉపాధ్యాయులును నియమించండి

- డీఈవో శ్రీనివాస్ రెడ్డికి వినతి పత్రం అందజేత
- బీజేపీ మండల అధ్యక్షులు పొన్నాల బాబు



నవతెలంగాణ-సిద్ధిపేటరూరల్

ప్రాథమిక పాఠశాలకు ఉపాధ్యాయులను నియమించాలని బీజేపి మండల అధ్యక్షులు పొన్నాల బాబు అన్నారు. గురువారం నారాయణరావుపేట మండల కేంద్రంలో ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయులు కొరత ఉండటం వల్ల విద్యార్థులు ఇబ్బంది కలుగుతుందని అదనపు ఉపాధ్యాయులను నియమించాలని సిద్దిపేట జిల్లా బీజేపి అధికార ప్రతినిధి జిల్లెల్ల రమేష్ గౌడ్తో కలిసి డీఈఓ శ్రీనివాస్ రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులను భావి భారత పౌరులుగా తీర్చిదిద్దడానికి ఉపాధ్యాయుల అవసరమని ప్రభుత్వం వెంటనే అదనపు ఉపాధ్యాయుల నియమించిల ని కోరారు.ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి గడ్డం శ్రీకాంత్ గౌడ్, గ్రామ శాఖ అధ్యక్షులు మునిగేల స్వామి, బొంగరపు రాజిరెడ్డి, పిట్ల భూమయ్య రంజిత్ పాల్గొన్నారు.

రుణమాఫీతో రైతుల్లో సంబరాలు

నవతెలంగాణ-అక్కన్నపేట



అక్కన్నపేట మండలంలోని తెనుగుపల్లి కొత్త కాలనీలో రెండు లక్షల రుణమాఫీ పూర్తి స్థాయిలో జరిగినం దుకుగాను గ్రామ శాఖ అధ్యక్షులు గిరవేణి స్వామి ఆధ్వర్యంలో సోనియా గాంధీ, సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి పొన్నం ప్రభాకర్ చిత్రపటాలకు గురువారం పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ అంటే రైతు ప్రభుత్వమని, ఇచ్చిన మాట ప్రకారం మూడు విడతల్లో రుణమాఫీ చేసిందని అన్నారు. రాబోవు రోజుల్లో మరిన్ని గ్యారంటీలు అమలు చేసుకొని ముందుకు సాగుదాం అని తెలియజేశారు. గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో ప్రజలు దారుణంగా ఇబ్బందులు ఎదుర్కొన్నారని, కాంగ్రెస్ ప్రజా పాలనలో ప్రతి సమస్యను నాయకులకు చెప్పుకునే పరిస్థితి ఏర్పడిందని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ స్వామీ, తాజా మాజీ రాజిరెడ్డి, బైరి రమేష్, రాజు, సంపత్, పాల్గొన్నారు.

హత్య కేసులో ఒకరి అరెస్టు

- వివరాలు వెల్లడించిన హుస్నాబాద్ సీఐ శ్రీనివాస్

నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్



అన్నదమ్ముల మధ్య చెలరేగిన భూ తగాదాలతో అన్నను హతమార్చిన హత్య కేసులో ఒకరిని అరెస్టు చేసినట్లు హుస్నాబాద్ సీఐ శ్రీనివాస్ తెలిపారు . గురువారం సర్కిల్ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో వివరాలను వెల్లడించారు. అక్కన్నపేట మండలానికి చెందిన మసిరెడ్డి తండాకు చెందిన గుగులోతు రాజు, గుగులోతు బీమా అన్నదమ్ములకు గత కొద్ది రోజుల నుంచి భూమి ఆస్తి తగాదాల్లో గొడవలు జరిగాయి. గొడవలలో మనసులో పెట్టుకొని ఈనెల 12న బీమా, అతను కొడుకు గుగులోతు ఆనిల్, గుగూలోతు లలిత ముగ్గురి పథకం ప్రకారం హైదరాబాదు నుంచి వచ్చి రాజును కర్రలతో పైపులతో కొట్టి చంపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు సీఐ పేర్కొన్నారు. గురువారం మధ్యాహ్నం రెండు గంటల సమయంలో జనగామ క్రాస్ రోడ్ వద్ద హుస్నాబాద్ సీఐ శ్రీనివాస్, అక్కన్నపేట ఎస్ఐ విజయభాస్కర్, సిబ్బందితో కలిసి వాహనాలు తనిఖీ చేశారు. బైక్ పై వెళ్తున్న వ్యక్తి అనుమానాస్పదంగా ఉండటంతో వివరాలు సేకరించగా గుగులోతు బీమాగా గుర్తించారు. దీంతో నిందితున్ని పట్టుకొని విచారించగా నేరం ఒప్పుకున్నందున అరెస్టు చేసి నేరానికి ఉపయోగించిన వాహనాన్ని సీజ్ చేసినట్లు సీఐ తెలిపారు.

అంకితభావంతో పనిచేస్తే ప్రతి ఒక్కరికి గుర్తింపు ఉంటుంది

- ఎస్ఐ పరశురాం

నవతెలంగాణ - మిరుదొడ్డి



అంకితభావంతో పనిచేసే ప్రతి ఒక్కరికి గుర్తింపు ఉంటుందని ఎస్ఐ పరశురాం అన్నారు. మిరుదొడ్డి పోలీస్ స్టేషన్లో అంకితభావంతో విధులు నిర్వర్తిస్తున్న కానిస్టేబుల్ ల నగదు ప్రోత్సాహకాన్ని ఎస్ఐ అందించారు. పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహిస్తున్న కానిస్టేబుల్ బాల కృష్ణ, రేష్మ, సంధ్యలు ఉత్తమ సేవలు అందించడం జరుగుతుందన్నారు. సిబ్బంది, ప్రజల సహకారం ఉంటే ఏదైనా సాధించవచ్చు అన్నారు. శాంతియుత వాతావరణానికి ప్రతి ఒకరి కృషి ఎంతగానో అవసరం అని తెలిపారు. స్వాతంత్ర దినోత్సవం రోజున తమ పనితీరును గుర్తించి రివార్డు అందించడం పట్ల సంతోషం వ్యక్తం చేయడంతో పాటు, ఎస్ఐ పరశురాంకు కానిస్టేబుల్ లు కృతజ్ఞతలు తెలిపారు.

సిద్దిపేట జిల్లా కేంద్రంలో రోడ్డు ట్రాన్స్ పోర్ట్ డ్రైవర్స్ యూనియన్ ఆధ్వర్యంలో



ఐటీఐలో ప్రవేశాల గడువు పొడిగింపు

నవతెలంగాణ -దుబ్బాక



ఐటీఐ (ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణ సంస్థ) లో 2024- 25 విద్యా సంవత్సరానికి గాను 3 వ విడత అడ్మిషన్ల గడువును ఈనెల 17 వరకు పొడిగించడం జరిగిందని కళాశాల ప్రిన్సిపాల్ గదరాజు కనకయ్య గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.అర్హత ,ఆసక్తి కలిగి ఉన్న విద్యార్థులు ఆన్ లైన్ ద్వారా దరఖాస్తులు చేసుకోవాలని, మరిన్ని వివరాలకు దుబ్బాకలోని ఐటీఐ కళాశాలను సంప్రదించాలన్నారు.

పరిస్థితి విషమించి వృద్ధుడి మృతి

-పురుగుల మందు సేవించి ఆత్మహత్యయత్నం

నవతెలంగాణ-బెజ్జంకి

చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి వృద్ధుడు మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని గుగ్గిల్ల గ్రామంలో గురువారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం గుగ్గిల్ల దుర్గయ్య(70)గత కొద్దికాలంగా అనారోగ్యంతో బాధపడుతూ కరీంనగర్ పట్టణంలోని ఓ ప్రయివేట్ ఆస్పత్రి ద్వారా చికిత్స పొందుతున్నాడు.చికిత్స పొందుతున్న అనారోగ్యంతో బాధపడుతుండడంతో జీవితంపై విరక్తితో ఇంట్లో పురుగుల మందు సేవించి ఆత్మహత్యయ్నానికి పాల్పడ్డాడు. గమనించిన వృద్ధుడి భార్య కుటుంబ సభ్యులతో కలిసి మేరుగైన చికిత్స కోసం సిద్దిపేట ప్రభుత్వాస్పత్రికి అంబులెన్స్ యందు తరలించారు.వృద్ధుడు చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి మృతి చెందాడు.మృతుని పెద్ద కుమారుడు గుగ్గిల్ల మల్లయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టామని ఏఎస్ఐ శంకర్ రావు తెలిపారు.

ప్రాథమిక పాఠశాలకు టీవీ బహూకరణ


నవతెలంగాణ -రాయపోల్



విద్యార్థులు చదువుకుంటేనే బంగారు భవిష్యత్తు నిర్మించుకోవచ్చని రాయపోల్ మండల తాజా మాజీ సోషల్ సభ్యులు పర్వేజ్ అన్నారు. గురువారం 78 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలలో భాగంగా మంతూర్ ప్రాథమిక పాఠశాలకు టీవీ, క్రీడా పోటీలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు గ్రామ ప్రజలకు 78 వ స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఎందరో మహనీయులు దేశ స్వతంత్రం కోసం తమ ప్రాణాలను అర్పించారు. వారి ఆశయాలు సిద్ధాంతాలను ఆదర్శంగా తీసుకొని విద్యార్థులు ముందుకు వెళ్లాలన్నారు. చదువుతోనే భవిష్యత్తు మారుతుందని తరగతి గదిలోనే దేశ భవిష్యత్తు నిర్మాణం అవుతుందన్నారు. మా తండ్రి మంతూర్ మాజీ సర్పంచ్ అలీముద్దీన్ జ్ఞాపకార్థం డిజిటల్ తరగతుల కోసం ప్రాథమిక పాఠశాలకు టీవీ అలాగే స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు నిర్వహించిన క్రీడా పోటీలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో మంతూర్ తాజా మాజీ సర్పంచ్ సర్పంచ్ వెంకటరామిరెడ్డి, బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షులు బంధారం సంతోష్, యూత్ అధ్యక్షులు రవీందర్,గ్రామస్తులు కర్ల కరుణాకర్, లక్ష్మయ్య, నర్సింలు, గ్రామ యువకులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

17వ వార్డులో రక్తదానం

నవతెలంగాణ- గజ్వేల్



గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధి 17 వార్డులో స్వాతంత్ర దినోత్సవం పరిష్కరించుకొని రక్తదాన శిబిరం నిర్వహించారు. మహతి యూత్ ఆధ్వర్యంలో స్వచ్ఛందంగా వచ్చి రక్తదానం చేశారు. ఈ సమావేశంలో మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి, జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు అంక్షారెడ్డి , మతిన్ తదితరులు పాల్గొన్నారు.

మండల కార్ యూనియన్ అధ్యక్షుడిగా రమేష్

నవతెలంగాణ-కోహెడ



కోహెడ మండల కార్ యూనియన్ అధ్యక్షుడిగా గురువారం మండల కేంద్రానికి చెందిన ఖమ్మం రమేష్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ప్రధాన కార్యదర్శిగా రామ్మోహన్ రెడ్డి, కోశాధికారిగా గద్దెల రమేష్, గౌరవ అధ్యక్షులుగా మామిడి కరుణాకర్, బొమ్మగాని శివకుమార్, ఉపాధ్యక్షులుగా గుర్రాల మహిపాల్ రెడ్డి, పేసర్ సుధాకర్, శ్రీను, మామిడి రమేష్, సిద్దుల సంపత్,ప్రచార కార్యదర్శిగా బస్వరాజు రాజశేఖర్, కార్యవర్గ సభ్యులుగా బండారి రవి, బండ రాజశేఖర్, ముత్తునూరి శ్రీను, పొన్నాం శ్రీనివాస్, మంద ప్రకాష్, పలుమారూ సంతోష్, అందే శ్రీనివాస్‌లు ఎన్నికయ్యారు.

ఓపెన్ జిమ్ముల వద్ద జిమ్ము మంటున్న ఆకుపచ్చ గడ్డి

నవతెలంగాణ- గజ్వేల్



గజ్వేల్ పట్టణంలో ఉన్న ఓపెన్ జిమ్ల వద్ద పిచ్చి గడ్డి పెరిగిపోయి వాకింగ్ చేసే వారికి ఇబ్బందిగా మారింది. గజ్వేల్ మున్సిపల్ పరిధిలోని ముట్రాజ్ పల్లి మహిళా భవనం వద్ద ఓపెన్ జిమ్ చుట్టూ గడ్డి చెట్లు పెరిగిపోయి వాకింగ్ దారులకు ఇబ్బంది మారింది. నిత్యం సూర్య నమస్కారం అసోసియేషన్ సభ్యులు పెద్ద ఎత్తున ఇక్కడ వ్యాయామం చేస్తుంటారు. దాదాపు 70 మందికి పైగా మహిళలు, పురుషులు, చిన్నారులు అక్కడికి వచ్చి వ్యాయామం, వాకింగ్ చేస్తున్నారు. మున్సిపల్ అధికారులు వెంటనే స్పందించి ఓపెన్ జిమ్ చుట్టూ ఉన్న పిచ్చి గడ్డిని తొలగించి శుభ్రం చేయాలని స్థానిక వాకర్స్ విజ్ఞప్తి చేస్తున్నారు. మున్సిపల్ అధికారులు స్పందించకపోతే రంగంలో తామే దిగి శుభ్రం చేసుకుంటామని వారు పేర్కొంటున్నారు. ఈ విషయంలో మున్సిపల్ చైర్మెన్, కమిషనర్, కౌన్సిల్ సభ్యులు స్పందించి శుభ్రం చేయించాలనికోరారు.

నూతన వధూవరులను ఆశీర్వదించిన చెరుకు శ్రీనివాస్ రెడ్డి

నవతెలంగాణ-తొగుట



నూతన వధూవరులను చెరుకు శ్రీనివాస్ రెడ్డి ఆశీర్వదించారు. గురువారం తుక్కాపూర్ గ్రామానికి చెందిన పోచబోయిన లక్ష్మీ-స్వామి కుమారుడు సాయికిరణ్ - మానస వివాహం సిద్దిపేట లోని గురుసంద్రానంద ఫంక్షన్ హాల్ జరిగింది. ఈ వివాహ వేడుకల్లో పాల్గొన్న శ్రీనివాస్ రెడ్డి నూతన వదువరులను ఆశీర్వదించారు. ఆయన వెంట దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ కో-ఆర్డినేట ర్ చెరుకు విజయ్ రెడ్డి (అమర్), దుబ్బాక నియో జకవర్గం సోషల్ మీడియా కో-ఆర్డినేటర్ ఉషయ్య గారి రాజిరెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్ ఆకుల దేవేందర్, టీజీఎస్ రాజిరెడ్డి, జేసీబీ శ్రీను, ఉప్పలయ్య ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు కృష్ణ, స్వామి, వెంకట్, మధుసూదన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు టై,బెల్టుల పంపిణీ

నవతెలంగాణ-బెజ్జంకి



మండల పరిధిలోని దాచారం ప్రభుత్వోన్నత పాఠశాల విద్యార్థులకు గురువారం బీఆర్ఎస్ నాయకుడు కనగండ్ల తిరుపతి టై,బెల్టులు పంపిణీ చేశారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు టై, బెల్టులు అందజేసినట్టు తిరుపతి తెలిపారు. పాఠశాల బోధన సిబ్బంది, గ్రామస్తులు హజరయ్యారు.

పాఠశాలకు కంప్యూటర్ అందజేత

మండల పరిధిలోని కల్లేపల్లి ప్రభుత్వోన్నత పాఠశాలకు పూర్వ విద్యార్థి బుర్ర శ్రావణ్ కంప్యూటర్ అందజేశారు. మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు అక్కరవేణీ పోచయ్య, కత్తి రమేశ్, పాఠశాల బోధన సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సమరయోధుల పోరాట ఫలితమే దేశానికి స్వాతంత్ర్యం

- జిల్లా అదనపు కలెక్టర్ గరీమా అగర్వాల్

నవతెలంగాణ-సిద్దిపేట కలెక్టరేట్



సమీకృత సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో గురువారం. జిల్లా అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ గరీమా అగర్వాల్ జాతీయ పతాకావిష్కరణ గావించారు. అంతకు ముందు పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా గరీమా అగర్వాల్ మాట్లాడుతూ ఆనాడు బ్రిటిషర్ల నుంచి స్వాతంత్రాన్ని పొందడానికి వందే మాతరం..వందే మాతరం..బ్రిటీష్ సామ్రాజ్య గుండెల్లో దడ పుట్టించింది. ఎందరో స్వాతంత్ర్య సమరయోధుల పోరాట ఫలితమే భారత దేశానికి స్వాతంత్ర్య సిద్ధించింది. దేశ ప్రజల స్వాతంత్ర్య కల సాకారమైన రోజు స్వాతంత్ర్య దినోత్సవం. బ్రిటీష్ సామ్రాజ్యంలో వందల ఏళ్ల బానిసత్వ సంకెళ్ల నుంచి విముక్తి పొంది స్వేచ్ఛా యుత ప్రపంచంలోకి అడుగిడిన రోజు అన్నారు. మహాత్మా గాంధీ, జవహర్లాల్ నెహ్రూ, సుభాష్ చంద్రబోస్, లాల్ బహదూర్ శాస్త్రి, లాలా లజపతిరాయ్, రాణి లక్ష్మీబాయి, బాలగంగాధర్ తిలక్, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ బాబు జగ్జీవన్ వంటి మహనీయుల నిస్వార్థ కృషికి నిదర్శనం. బ్రిటీష్ పాలన నుంచి స్వాతంత్ర్యం పొందడానికి స్వాతంత్ర్య సమరయోధులు ఎన్నో త్యాగాలు చేశారు. దేశాన్ని ప్రేమిం చారు ప్రజలపై శ్రద్ధ వహించారు. ప్రజలు తమ స్వంత భూమిలో బానిసలుగా పనిచేస్తూ అణచివేత, హింసకు గురవ్వడాన్ని చూసి తట్టుకోలేకపోయారు. స్వాతంత్ర్య సమరయోధులు తమ ధైర్యాన్ని కూడగట్టుకుని స్వాతంత్ర్యానికి పోరాటం చేశారు. భారత దేశ ప్రజలు సాగిస్తున్న స్వేచ్ఛాయుత జీవనం. వలసవాదానికి ముగింపు పలికిందన్నారు. దేశవ్యాప్తంగా ప్రజలు కుల, మతాలకతీతంగా స్వాతంత్ర్య దినోత్సవాన్ని అత్యంత వైభవంగా చేసునే రోజు. స్వాతంత్రం ప్రయాణంలో కీలక భాగమైన భారత స్వాతంత్ర్య బిల్లును బ్రిటిష్ పార్లమెంట్ అంతిమంగా ఆమోదించింది. జవహర్ లాల్ నెహ్రూ భారతదేశానికి





స్వాతంత్ర్యం ప్రకటించినారు. భారతదేశ మొదటి ప్రధానమంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు.

-అహింసా పోరాటాలతో స్వాతంత్ర్యం..

స్వాతంత్ర్య సమరయోధుల నిశ్చయాత్మకమైన పోరాటాలతో అహింసా భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చింది. స్వాతంత్ర్య దినోత్సవాన్ని భారతదేశం అంతటా పౌరులు చేసుకోవలసిన స్వాతంత్ర్యం కోసం పోరాటం చేసిన స్వాతంత్ర్య సమరయోధులను స్మరించుకునే గొప్పనైనా రోజు అన్నారు. జాతీయ పతాకావిష్కరణ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ శ్రీనివాస్ రెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారి నాగరాజమ్మ, జిల్లా అధికారులు, వివిధ శాఖల అధికారులు , కలెక్టరేట్ సిబ్బంది, పాఠశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ సేవలకు అవార్డులు, ప్రశంసా పత్రాలు

నవతెలంగాణ- దుబ్బాక రూరల్

దుబ్బాక మండలం చికోడ్ గ్రామానికి చెందిన నర్సింలు దుబ్బాక ఐకేపీ ఏపీఎం ఇంచార్జ్ గా పనిచేస్తున్న సంగతి అందరికీ తెలిసిందే. అయితే గురువారం వారు ఉత్తమ అవార్డుకి ఎంపికయ్యారు. ఈ మేరకు పంద్రాగస్టు సందర్భంగా రాష్ట్ర రోడ్డు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ చేతుల మీదగా ఉత్తమ అవార్డు అందుకున్నారు. విధి నిర్వహణలో మరింత బాధ్యతాయుతంగా పని చేయాలనీ ఏపీఎంకి సూచించారు. మంత్రి వెంట కలెక్టర్ మను చౌదరి, అదనపు కలెక్టర్ గరిమ అగర్వాల్ తదితరులు ఉన్నారు

నవతెలంగాణ- దుబ్బాక

మెరుగైన సేవల్ని అందించినందుకు గాను దుబ్బాక మున్సిపాలిటీకి ఉత్తమ పురస్కారం దక్కింది. ఈ మేరకు గురువారం స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా సిద్దిపేట జిల్లా కేంద్రంలో రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, జిల్లా కలెక్టర్ మను చౌదరి చేతుల మీదుగా మున్సిపల్ కమిషనర్ కళ్యాణం రమేష్ కుమార్ ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు.ఈ సందర్భంగా మున్సిపల్ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

నవతెలంగాణ -కొమురవెల్లి

మండలం రెవిన్యూ ఇన్స్పెక్టర్ ఎర్ర శ్రీనివాస్ డివిజన్ ఉత్తమ ఆర్ఐ గా అవార్డు అందుకున్నారు. గురువారం సిద్దిపేట కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరి, రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ చేతుల మీదుగా అవార్డు సర్టిఫికెట్ అందుకున్న ఈ సందర్భంగా ఆర్ ఐ శ్రీనివాస్ మాట్లాడుతూ మండలంలో అందించిన సేవలకు గుర్తింపుగా ఈ అవార్డు దక్కిందని అందుకు సహకరించిన తహసీల్దార్ లక్ష్మీనారాయణ తో పాటు జిల్లా అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.

నవతెలంగాణ -దుబ్బాక

దుబ్బాక తహసీల్దార్ కార్యాలయానికి రాష్ట్ర బీసీ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ చేతుల మీదుగా ప్రశంసలు అందుకున్నారు. జిల్లా ఉత్తమ ఉద్యోగుల విభాగంలో భాగంగా తహసీల్దార్ నల్ల వెంకటరెడ్డి, నాయబ్ తహసీల్దార్ సాజీద్ హుస్సేన్, జూనియర్ అసిస్టెంట్ ప్రవీణ్, ఆపరేటర్ సతీష్, ఎలక్షన్ ఆపరేటర్ నరేష్‌లు



గురువారం సిద్దిపేట జిల్లా కేంద్రంలో స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా జిల్లా మంత్రి చేతుల మీదుగా ప్రశంసా పత్రాలను అందుకున్నారు.

నవతెలంగాణ-కోహెడ

ప్రతిరోజు ప్రజల ఆరోగ్య సంక్షేమం కోసం పాటుపడుతున్న ఏఎన్ఎం ఎర్ర సునీతకు జిల్లాస్థాయి ఉత్తమ ఉద్యోగి అవార్డు లభించింది. గురువారం జిల్లా కేంద్రంలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలలో పాల్గొన్న మంత్రి పొన్నం ప్రభాకర్ చేతుల మీదుగా అవార్డును అందుకున్నారు. కోహెడ మండలం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని బస్వాపూర్ హెల్త్ సబ్ సెంటర్లో ఏఎన్ఎంగా విధులు నిర్వహిస్తున్న సునీత ప్రతిరోజు గ్రామంలోని గర్భిణీలకు బాలింతలకు తగిన సూచనలు సలహాలు ఇస్తూ అవసరమైన మాత్రలు అందజేస్తుంది. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ప్రకాష్ సునీత సేవలను జిల్లా ఉన్నతాధికారులకు నివేదించగా సునిత సేవలను గుర్తించి 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలలో రాష్ట్ర రవాణా శాఖ బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ది, కలెక్టర్ మనుచౌదరి సునీతకు ఉత్తమ ఉద్యోగి అవార్డు అందజేసి అభినందించారు. డాక్టర్ నిమ్రా తరుణమ్, తోటి ఉద్యోగులు, గ్రామస్తులు ఆమెను అభినందించారు.

ఎందరో త్యాగధనుల ఫలితమే స్వాతంత్ర్యం

- బీఆర్ఎస్ లోనే గౌరవెల్లి ప్రాజెక్టు 98 శాతం పూర్తి
- మంత్రి నియోజకవర్గానికి ఇచ్చిన హామీలు నెరవేర్చాలి
- హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే సతీష్ కుమార్

నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్



ఎందరో త్యాగధనుల ఫలితంగా మన దేశానికి స్వాతంత్రం వచ్చిందని, వారి త్యాగాలతో 78 సంవత్సరాలుగా ఫలాలను అనుభవిస్తున్నామని హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్ అన్నారు. గురువారం హుస్నాబాద్ బీఆర్ ఎస్ పార్టీ కార్యాలయంలో స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా పార్టీ కార్యాలయంలో మువ్వన్నెల జెండాను సతీష్ కుమార్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గానికి మంత్రి పొన్నం ప్రభాకర్ ఇచ్చిన హామీలు నెరవేర్చాలన్నారు. సాగునీరు, తాగునీరు ఇబ్బందులు లేకుండా మిషన్ భగీరథ, గౌరవెల్లి ప్రాజెక్టు 98 శాతం పనులు బీ ఆర్ఎస్ ప్రభుత్వంలోనే పూర్తిచేశామన్నారు. ప్రాజెక్టు మిగతా పనులు పూర్తిచేసి ప్రాజెక్ట్‌లో నీళ్ళు తీసుకువచ్చి రైతులకు సకాలంలో అందిస్తే సంతోషపడతారన్నారు. ప్రజలందరూ రైతులు సుఖసంతోషాలతో ఉండాలని కోరుకుంటూ స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ ఆకుల రజిత వెంకన్న, వైస్ చైర్మెన్ అనిత రెడ్డి, కౌన్సిలర్లు బోజు రమాదేవి రవీందర్, వాళ్ల సుప్రజ నవీన్, ఐలేని శంకర్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మెన్ సుద్దాల చంద్రయ్య, బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు అన్వర్, మాజీ మండల అధ్యక్షుడు వంగ వెంకట్రామిరెడ్డి, మాజీ ఎంపీపీ లకావత్ మానస, అక్కన్నపేట మాజీ జెడ్పిటిసి భూక్యమంగా, అక్కన పేట మాజీ ఎంపీపీ మాలోతు లక్ష్మీ బిలునాయక్ తదితరులు పాల్గొన్నారు.

నంగునూరు, చేర్యాల మండలాల్లో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు





నవతెలంగాణ-నంగునూరు

నంగునూరు మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో గురువారం 78 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆయా గ్రామ పంచాయతీల వద్ద గ్రామ ప్రత్యేక అధికారులు, పంచాయతీ కార్యదర్శులు జెండాలను ఆవిష్కరించారు.కుల సంఘాలు,వివిధ రకాల యూనియన్, పార్టీల వద్ద అధ్యక్షులు జాతీయ జెండాను ఎగురవేశారు. నంగునూరు మండల కేంద్రంలో గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద గ్రామ పంచాయతి కార్యదర్శి వి.చంద్రకళ, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రామస్వామి గౌడ్ , బాబు జగ్జీవన్ రాం విగ్రహం వద్ద దేవులపల్లి రాజమౌళి,గ్రంథాలయం వద్ద లైబ్రేరియన్ ఉమాపతి, మండల వనరుల కేంద్రంలో ఎంఈఓ తగిరెడ్డి దేశిరెడ్డి, ప్రాథమిక సహకార సంఘం వద్ద సొసైటీ చైర్మెన్ కోల రమేష్ గౌడ్, తెలంగాణ తల్లి విగ్రహం వద్ద బీఆర్ఎస్ గ్రామ, మండల అధ్యక్షుడు వుల్లి మల్లయ్య యాదవ్,ఆనగోని లింగం గౌడ్, తహసీల్దార్ కార్యాలయం వద్ద తహసీల్దార్ జి.సరిత, మండల పరిషత్ కార్యాలయం ఎదుట జిల్లా పంచాయతీ అధికారి, మండల ప్రత్యేక అధికారి దేవికి దేవి, రాజగోపాల్ పేట పోలీస్ స్టేషన్ వద్ద ఎస్సై ఎండి.ఆసీఫ్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. ప్రయివేట్ పాఠశాలల విద్యార్థులు జాతీయ నాయకుల వేషధారణ చేసి ర్యాలీ నిర్వహించారు. వేడుకల సందర్భంగా ఏర్పాటు చేసిన క్రీడా పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమాల్లో ఎంపీడీఓ బి.లక్ష్మప్ప, సూపరింటెండెంట్ ప్రభాకర్ రావు, మాజీ ఎంపీపీ జాప శ్రీకాంత్ రెడ్డి,రైతు బంధు సమితి మాజీ అధ్యక్షుడు బద్దిపడగ కిష్టారెడ్డి, వివిధ పార్టీల అధ్యక్షులు, కుల సంఘాల నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-చేర్యాల

చేర్యాల పట్టణ కేంద్రంతో పాటు మండలంలోని గ్రామాలలో గురువారం 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. చేర్యాల పట్టణ కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో తహసీల్దార్ మహమ్మద్ సమీర్ అహ్మద్ ఖాన్, మున్సిపల్ లో చైర్ పర్సన్ అంకుగారి స్వరూప, ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో మండల ప్రత్యేక అధికారి సీతారాములు, వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో చైర్ పర్సన్ నల్లనాగుల శ్వేత, పోలీస్ స్టేషన్ లో సీఐ ఎల్. శ్రీను, సబ్ రిజిస్టర్ కార్యాలయ ఆవరణలో సబ్ రిజిస్టర్ జె.మనోహర్, ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో ప్రిన్సిపాల్ ఎన్. జ్యోతి, కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పార్టీ పట్టణ అధ్యక్షుడు మంచాల చిరంజీవులు, బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఆ పార్టీ పట్టణ అధ్యక్షుడు ఎం. నాగేశ్వరరావు, లారీ ఓనర్స్ అసోసియేషన్ కార్యాలయం ఆవరణలో అసోసియేషన్ అధ్యక్షుడు బద్దిపడగ నర్సిరెడ్డి, జాతీయ జెండాలను ఆవిష్కరించారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ నాగపురి రాజలింగం గౌడ్, ఇంచార్జి ఎంపిడివో మహబూబ్ అలీ, మున్సిపల్ కమిషనర్ ఎస్. నాగేందర్, చేర్యాల పట్టణ ప్రముఖులు చెల్లన్న గారి కృష్ణాజి రావు, మాజీ ఎంపీపీ కర్ణాకర్, వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మెన్ పుర్మ వెంకట్ రెడ్డి,వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

నవతెలంగాణ - సిద్దిపేట

78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు కాంగ్రెస్ పార్టీ క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గ ఇంచార్జ్ పూజల హరి కృష్ణ జాతీయ జండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు నర్సారెడ్డి, నాయకులు అత్తు ఇమామ్, రియాజుద్దీన్, గంప మహేందర్ రావు, శ్రీనివాస్ గౌడ్, తిరుపతి రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్

78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను గురువారం హుస్నాబాద్‌లో ఘనంగా నిర్వహించారు. మున్సిపల్ కార్యాలయంలో చైర్మెన్ ఆకుల రజిత జాతీయ జెండాను ఆవిష్కరించారు. హుస్నాబాద్ ఐటీసీ కార్యాలయం లో ఆర్డీవో రామూర్తి ,హుస్నాబాద్ ఏసీపీ కార్యాలయంలో ఏసీపి సతీష్, సర్కిల్ కార్యాలయంలో సీఐ శ్రీనివాస్, మండల పరిషత్ కార్యాలయం ఎంపీడీవో వేణుగోపాల్ రెడ్డి, గ్రామీణ అభివృద్ధి సంస్థ మండల మహిళ సమైక్య కార్యాలయంలో ఏపీఎం శ్రీనివాస్ జాతీయ జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున్, తహసీల్దార్ రవీందర్ రెడ్డి, ఎస్ఐ మహేష్ , ప్రజా ప్రతినిధులు వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ - సిద్దిపేట

78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా మున్సిపల్ చైర్ పర్సన్ కడవేర్గు మంజుల రాజనర్సు లాల్ కమాన్ పై, మున్సిపల్ కార్యాలయంలో జాతీయ జెండాలు ఎగరవేశారు. స్వచ్ఛదనం పచ్చదనంలో భాగంగా ఇందిరానగర్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన వ్యాసరచన పోటీలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు జ్ఞాపికలను ఆమె అందజేశారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మెన్ జంగిటి కనకరాజు, ఇంచార్జి కమిషనర్ ప్రేరణ, కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-బెజ్జంకి

బానిసత్వం నుంచి విముక్తి పొంది నేడు ప్రజాస్వామ్య పరిపాలనలో దేశ ప్రజలు స్వేచ్ఛాయుత జీవనం సాగిస్తుండడం స్వాతంత్ర్య సమరయోధుల అంకుటిత పోరాట ఫలితమేనని. ప్రతి ఒక్కరూ వారిని స్మరించుకోవాలని తహసీల్దార్ శ్రీనివాస్ రెడ్డి సూచించారు. గురువారం మండలంలో 78వ భారత దేశ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. మండల కేంద్రంలో తహసిల్, ఎంపీడీఓ, అయా గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో అధికారులు, ప్రభుత్వ విద్యాలయాల్లో ప్రధానోపాద్యాయులు జాతీయ జెండాను ఎగురవేశారు. అయా పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

అంబేద్కర్ యువజన సంఘం అధ్వర్యంలో..

మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం చౌరస్తా వద్ద టౌన్ అధ్యక్షుడు బోనగిరి కొత్త రాజ్ కుమార్, ప్రభుత్వ ఆస్పత్రి అవరణం వద్ద ఏబీవైఎస్ మండలాధ్యక్షుడు దీటీ బాలనర్స్ జాతీయ జెండాను ఎగురవేశారు. అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు, ఎమ్మార్పీఎస్ నాయకులు హజరయ్యారు.

కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద...

మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద నాయకులు స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. మండలాధ్యక్షుడు ముక్కీస రత్నాకర్ రెడ్డి జాతీయ జెండాను ఎగురవేశారు. బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఒగ్గు దామోదర్, బ్లాక్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు లింగాల శ్రీనివాస్, మండల ప్రధాన కార్యదర్శి పులి సంతోష్ గౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్ అక్కరవేని పోచయ్య, టౌన్ ప్రెసిడెంట్ బండిపెల్లి రాజు, కిసాన్ సెల్ అధ్యక్షుడు రోడ్డ మల్లేశం, విద్యార్థులు పాల్గొన్నారు.

- కిసాన్ మోర్చ అధ్వర్యంలో..

మండల పరిధిలోని దేవక్కపల్లి గ్రామంలో బీజేపీ కిసాన్ మోర్చ రాష్ట్ర కార్యదర్శి కరివేద మహిపాల్ రెడ్డి అధ్వర్యంలో వ్యవసాయ పొలం వద్ద ఏర్పాటుచేసిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో గ్రామ రైతు బీరం నారాయణ రెడ్డి జాతీయ జెండా ఎగురవేశారు. అనంతరం మహిపాల్ రెడ్డి గ్రామ రైతులు బీరం నారాయణరెడ్డి, సోరుపాక నారాయణ, రావుల వెంకట్ రెడ్డి, సోరుపాక వనజ, నలిగేటి బాలయ్యను శాలువ కప్పి సన్మానించారు. గ్రామ బూత్ అధ్యక్షుడు రావుల బాల్ రెడ్డి,సీనియర్ నాయకులు జంగిడి కమలాకర్ రెడ్డి, సోరుపాక వీరమల్లు, పాల్గొన్నారు.

నవతెలంగాణ- దుబ్బాక

స్వాతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా గురువారం సిద్దిపేట జిల్లా దుబ్బాక పురపాలిక కేంద్రంలోని మిషన్ భగీరథ సబ్ డివిజనల్ కార్యాలయంలో డీఈ ఏ.విక్రమ్ గౌడ్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మిషన్ భగీరథ ఏఈ ఏ.తిరుమల్ రెడ్డి, జూనియర్ అసిస్టెంట్ జే.చందన, కార్యాలయ సిబ్బంది ఉన్నారు.

నవతెలంగాణ-మద్దూరు

మద్దూరు, దూల్మిట్ట, మండలంలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ సంజయ్ కుమార్, ఎంపీడీవో కార్యాలయంలో స్పెషల్ అధికారి రాధిక, పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ షేక్ మహబూబ్, విద్యుత్ కార్యాలయంలో ఏఈలు సుధీర్ బాబు, శ్రీనివాసరావు, పశువైద్య కార్యాలయంలో డాక్టర్ హరికృష్ణ, మండల సమైక్య కార్యాలయంలో ఏపీఎం బాబురావు, కొండాపూర్ గ్రామపంచాయతీలో ఏవో రామకృష్ణ, కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షుడు మేక మల్లేశం, బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మాజీ మండల అధ్యక్షుడు



మల్లిపెద్ది మల్లేశం, బీజేపీ కార్యాలయంలో మోకు ఉదయ్ కుమార్ రెడ్డి, రామలింగేశ్వర ఉత్పత్తిదారుల సొసైటీ సంఘం అధ్యక్షుడు బూరుగు నరసింహులు, రేబర్తి పీఏసీఎస్ సొసైటీ కార్యాలయంలో చైర్మెన్ నాగిళ్ల తిరుపతిరెడ్డిలు జాతీయ జెండాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో రేబర్తి పీఏసీఎస్ వైస్ చైర్మెన్ ఇర్రి రాజిరెడ్డి, మాజీ సర్పంచ్ బొల్లు కృష్ణవేణి చంద్రమౌళి, కాంగ్రెస్ పార్టీ మండల కార్యదర్శి బూరుగు శంకర్, బీఆర్ఎస్ మండల ఉపాధ్యక్షుడు మంద సుమన్, కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు ఎఫ్ఎం షౌకత్ అలీ, మాజీ ఎంపీటీసీ బొప్ప కనకమ్మ నాగయ్య, మద్దూరు పంచాయతీ కార్యదర్శి గద్ద వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-గజ్వేల్

అంబేద్కర్ సంఘము కాంప్లెక్స్ గజ్వేల్ ఆధ్వర్యంలో జాతీయ జెండాను ఎగురవేయడం జరిగింది స్వాతంత్రము సిద్ధించడానికి మహనీయులు త్యాగఫలమే అని వారి త్యాగాలు నేటి భారత పౌరులకు స్ఫూర్తిదాయకం అని మాట్లాడారు. కార్యక్రమములో అధ్యక్షులు అటుకురి రాములు , ప్రధాన కార్యదర్శి మన్నె కిష్టయ్య, అంబేద్కర్ సంఘము తాలూకా అధ్యక్షులు మన్నె కృష్ణ సీనియర్ నాయకులు బొల్లారం ఎల్లయ్య , కార్యదర్శి పంబల సత్యనారాయణ టీఎంఎంఎస్ జాతీయ నాయకులు తుమ్మ శ్రీనివాస్ , తెలంగాణ అంబేద్కర్ సంఘము ఉమ్మడి మెదక్ జిల్లా అధ్యక్షులు చిప్పాల యాదగిరి , సీనియర్ నాయకులు నాగయ్య జలిగామ బాలనర్సయ్య ,మైస స్వామి, బాలయ్య , నర్సింలు, కృసరం యాదగిరి శ్రీనివాస్ ,పేర్క శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ - చిన్నకోడూరు

చిన్నకోడూరు మండలంలోని రామంచ గ్రామంలో యువజన కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలలో జాతీయ పతాకాన్ని సిద్దిపేట పట్టణ మాజీ కాంగ్రెస్ అధ్యక్షులు చొప్పదండి చంద్రశేఖర్ ఎగరవేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు పాతూరు భూమిరెడ్డి, మచ్చ ఎల్లారెడ్డి, పల్లె పెద్ద రాములు, పల్లె రాజు ముదిరాజ్, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-గజ్వేల్

గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని 78వ స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని పట్టణంలోని తూప్రాన్ రోడ్లో గల సెంట్ పీటర్స్. టాలెంట్ స్కూల్ ప్రిన్సిపల్ ఫాదర్ ఫీలిక్స్ రజిని కరస్పాండెంట్ సేవియర్ ఆధ్వర్యంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. నృత్య ప్రవేశం చేసి స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా చిన్నారులు నృత్య ప్రదర్శన నిర్వహించారు. అనంతరం స్వాతంత్ర దినోత్సవ విశిష్టతను తెలిపారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ స్వతంత్రానికి అక్షరాల 78 సంవత్సరాలు. స్వేచ్ఛను ప్రసాదించిన ప్రతి ఒక్క స్వాతంత్రసమరయోధుడు త్యాగం చిరస్మరణీయం అని అన్నారు. ఎందరో స్వాతంత్ర సమర యోధుల త్యాగఫలం నేడు మనం నిర్వంచుకుంటున్న స్వాతంత్ర దినోత్సవం అని అన్నారు. వారు చేసిన త్యాగాలను గుర్తు చేసుకుంటూ ముందున్న భావితరాలకు జాతీయ సమైక్యతను చాటుతూ ఐక్యమత్యంతో ముందుకు సాగాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారిలో ఉపాధ్యాయులు పిఈటి , యాజమాన్యం సిబ్బంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-సిద్దిపేట

సిద్దిపేట జిల్లా కేంద్రంలోని నాయి బ్రాహ్మణ కమ్యూనిటీ హాల్ వద్ద స్వతంత్ర దినోత్సవన్ని పురస్కరించుకొని నాయి బ్రాహ్మణ జిల్లా అధ్యక్షుడు వేముల కుమార్ జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా ఆయన స్వతంత్రం కోసం పోరాటం చేసి అమరులైన వారి గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ జనగామ సతీష్, సలహాదారులు మద్దికుంట నర్సింలు, జంపాల సంజీవ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-సిద్దిపేట

జిల్లా కేంద్రంలోని సుడా ఆఫీస్ వెనకాల మధుర నగర్ కాలనిలోని కె.వి.ఆర్ ఫౌండేషన్ క్యాంపు కార్యాలయంలో చైర్మెన్ కల్వకుంట్ల వంశీధర్ రావు స్వతంత్ర దినోత్సవ వేడుకల్లో అమరులను గుర్తు చేస్తూ, జాతీయ జెండాను ఎగురవేశారు. అనంతరం 78 స్వతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎందరో త్యాగలతో ఏర్పడిన ఫలితంతో నేడు స్వతంత్ర దినోత్సవాన్ని సగర్వంగా చేసుకుంటున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ 6
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట
శుక్రవారం | 16 ఆగస్టు 2024 | www.navatelangana.com

కేవీపీఎస్ ఆధ్వర్యంలో క్రికెట్ పోటీలు



నవతెలంగాణ-సదాశివపేట

కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కేవీపీఎస్) జిల్లా ఉపాధ్యక్షులు టి.మల్లేశం ఆధ్వర్యంలో సదాశివపేట మండలంలోని కోల్కార్ గ్రౌండ్‌లో గురువారం క్రికెట్ పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా కేవీపీఎస్ సంగారెడ్డి జిల్లా కార్యదర్శి పి.అశోక్ మాట్లాడుతూ.. సంఘం ఆధ్వర్యంలో క్రికెట్ పోటీలు నిర్వహించడం ఆనందంగా ఉందన్నారు. క్రీడలు దేహదారుడ్యానికి మానసికుల్లసానికి ఎంతగానో ఉపయోగపడతా యన్నారు. యువకులు క్రీడల పట్ల మక్కువ చూపాలన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు క్రీడాలకు అధిక నిధులు కేటాయించాలన్నారు. ప్రతీ మండలంలో అన్ని వసతులతో క్రీడా ప్రాంగణాన్ని ఏర్పాటు చేయాలని అన్ని రకాల క్రీడాలను ప్రోత్సహించాలన్నారు. కాగా ఈ పోటీలో పాల్గొన్న క్రీడాకారులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రజాసంఘాల నాయకులు శ్రీనివాస్, సురేష్, ప్రదీప్, పవన్, అశ్వక్, సంపత్, సందీప్, శ్రీకాంత్, చింటూ, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు కెనరా బ్యాంకు మద్దతు

నవతెలంగాణ-ఝరాసంగం : వెనుకబడిన సామాజిక వర్గాల నుంచి ప్రతిభవంతులైన విద్యార్థులకు మద్దతు ఇచ్చి వారి ఉజ్వల భవిష్యత్తును పెంపొందించడం లక్ష్యంగా పెట్టుకుందని ఝరాసంగం బ్యాంకు అధికారులు సిద్ధార్థ దేవాతాలే, లోకేష్ కోబ్రగాడే అన్నారు. గురువారం స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాల విద్యార్థులకు కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీలో భాగంగా బీఆర్ అంబేద్కర్ కెనరా విద్యాజ్యోతి స్కాలర్షిప్ పత్రాలను అందజేశారు. కెనరా బ్యాంకు నిబద్ధత సమాజానికి తిరిగి ఇవ్వడం వంటి సానుకూల ప్రభావాన్ని చూపడంలో అంకితభావంతో ఉందన్నారు.



వాడవాడలా రేపరేప లాడిన మువ్వన్నల జెండా

తండ్రి జ్ఞాపకార్థం విద్యార్థులకు ప్లేట్లు పంపిణీ



నవతెలంగాణ-మునిపల్లి

మండల కేంద్రమైన మునిపల్లిలో ద్వితీయశ్రేణి ఉపాధ్యాయులుగా పనిచేస్తున్న పీఆర్టీయూ మండలాధ్యక్షులు చంద్రమౌళి సేవలు మరువలేనివని మగ్దుంపల్లి పాఠశాల ప్రధానోపాధ్యా యులు కే.యాదయ్య అన్నారు. తన తండ్రి దశరథ్ జ్ఞాపకార్థం ఉపాధ్యాయుడు చంద్రమౌళి మగ్దుంపల్లి పాఠశాల విద్యార్థులకు స్టీలు ప్లేట్లను పంపిణీ చేసిన సం దర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో యాదయ్య మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతాల్లోని పేద విద్యార్థులకు చేయూతనందించడం పట్ల చంద్రమౌళిని అభిన ందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు యాదగిరి, సయ్యద్ అహ్మద్ సం ఘం ప్రతినిధులు సిద్దేశ్వర్ ,భాను ప్రకాష్,ప్యాట ఉమేష్ తదితరులు పాల్గొన్నారు.

భోజిరెడ్డి కుటుంబానికి ఎంపీ పరామర్శ



నవతెలంగాణ-కంగ్టి

మండలంలోని తుర్కవడగామ గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ సర్పంచ్ పడాల భోజిరెడ్డి ఇటీవలే మృతి చెందాడు. ఈ విషయం తెలుసుకున్న ఎంపీ సురేష్ కుమార్ శేట్కర్, నగేష్ శేట్కర్‌తో కలిసి గురువారం భోజిరెడ్డి కుటుంబాన్ని పరామర్శిం చారు. ఆయన ఫోటోకు పూలమాలతో నివాళులర్పించారు. అధైర్య పడొద్దన్ని.. ఎల్లవేళలా అండగా ఉంటామని కుటుంబ సభ్యులకు భరోసానిచ్చారు. ఆయన వెంట పీఏసీఎస్ చైర్మన్ మార్తరెడ్డి, మాజీఎంపీపీ నాగన్న కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రశంసాపత్రాల అందుకున్న ఆర్డీవో ఉద్యోగినిలు







నవతెలంగాణ - తూప్రాన్

78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా మెదక్ జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో ఉత్తమ ఉద్యోగులుగా తూప్రాన్ ఆర్డీవో కార్యాలయ ఉద్యోగులు జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ నుంచి ప్రశంసాపత్రాలను అదుకున్నారు. తూప్రాన్ డివిజనల్ పరిధిలోని మాసాయిపేట తహసీల్దార్ జ్ఞానజ్యోతి ఉత్తమ ఉద్యోగినిగా కలెక్టర్ రాహుల్ రాజ్ ప్రశంసాపత్రాన్ని అందించారు. ఆర్డీవో కార్యాలయంలో సీనియర్ సహాయకులు లక్ష్మీశ్రీకళ, జూనియర్ సహాయకులుగా పనిచేస్తున్న జి.రజిత లు మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ చేతుల మీదుగా ప్రశంసా పత్రాలను అందుకున్నారు. ఈ సందర్భంగా ఉత్తమ ఉద్యోగినిలుగా అవార్డు ప్రశంసా పత్రాల అందుకున్న తాసిల్దార్ జ్ఞానజ్యోతి సీనియర్ సహాయకులు లక్ష్మీ శ్రీ కల జూనియర్ సహాయకులు జి.రజితలను తూప్రాన్ ఆర్డీఓ జయచంద్రారెడ్డి అభినందించారు.

చేగుంటను నగర పంచాయతీని చేసుకుందాం

మండల మైనార్టీ నాయకులు సాబెర్ హుస్సేన్



నవతెలంగాణ - చేగుంట

చేగుంటను నగర పంచాయతీగా చేసుకుంటే ఎంతో అభివృద్ధి జరుగుతుందని మండల మైనార్టీ నాయకులు సాబెర్ హుస్సేన్ పేర్కొన్నారు. చేగుంట మండల కేంద్రంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ గతంలో దివంగత చెరుకు ముత్యం రెడ్డి నగర పంచాయతీకి విశేషంగా కృషి చేశారని, అప్పుడు చేగుంట అన్ని వార్డులలో అభివృద్ధి జరిగిందని అన్నారు. కొందరు స్వార్థ ప్రయోజనాల కోసం సజావు కొనసాగిన నగర పంచాయతీని తీసివేయడంతో అభివృద్ధి కుంటుపడిందని, రామయంపేట, దుబ్బాక నగర పంచాయతీలుగా ఏర్పడడంతో ఎంతో అభివృద్ధికి నోచుకుందని, చేగుంట ప్రస్తుతం గ్రామపంచాయతీగానే కొనసాగుతుందన్నారు. చేగుంటను నగర పంచాయతీగా మారిస్తే కేంద్ర నిధులతో పాటు ఎంతో అభివృద్ధి జరుగుతుందని, అన్ని వార్డులను చేగుంటను మరింత అభివృద్ధి చేసుకోవచ్చుని, అన్ని రాజకీయ పార్టీలకు అతీతంగా నగర పంచాయతీని చేసుకునే విషయంలో ప్రతి ఒక్కరు సహకరించి చేగుంటను అభివృద్ధి చేసుకుందామని తెలిపారు.


రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం



నవతెలంగాణ - తూప్రాన్

చెట్లతిమ్మాయిపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మూడు విడతలలో రూ 2 లక్షల రుణమాఫీ చేసినందున సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. అనంతరం రుణమాఫీ పొందిన రైతులందరూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి సంతోషం వ్యక్తం చేస్తూ కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు సీనియర్ నాయకులు,రైతులు,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

లాప్టాప్ అందజేసిన ఏసిపి నరసింహారెడ్డి



నవతెలంగాణ - నిజాంపేట

మండల పరిధిలోని చల్మెడ గ్రామానికి చెందిన రాగుల సాయికుమార్‌కు జేఈఈ మెయిన్స్‌లో ఉత్తమ ర్యాంకు సాధించినందుకు గాను క్యాప్షన్ సెక్యూరిటీ వారు నంద్యాల చంద్రారెడ్డి మెమొరీ ద్వారా రూ. 70,000 విలువచేసే లాప్టాప్ అందజేశారు . ఏసీపి నంద్యాల నరసింహారెడ్డి స్వగ్రామానికి చెందిన వ్యక్తి సాయికుమార్ అయినందున అతనికి లాప్టాప్ అందజేయడం చాలా సంతోషకరమైన విషయం. ఏసీపీ చల్మడ గ్రామస్తులకు అనేక సేవా కార్యక్రమాలలో పాల్గొంటున్నారు. కార్యక్రమంలో నంద్యాల నరసింహారెడ్డి , రాగుల బాబు, నంద్యాల చంద్రారెడ్డి మెమోరియల్ ట్రస్ట్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



నవతెలంగాణ- రాయపోల్

78 సంవత్సరాల స్వాతంత్ర దినోత్సవ వేడుకలు దౌల్తాబాద్ మండల పరిధిలోని అన్ని గ్రామాలలో ఘనంగా నిర్వహించారు. దౌల్తాబాద్ మండల కేంద్రంలో తహసీల్దార్ కార్యాలయం వద్ద తహసిల్దార్ సుజాత, పోలీస్ స్టేషన్ వద్ద ఎస్ఐ శ్రీరామ్ ప్రేమ్ దీప్, ఎంపీడీవో కార్యాలయం వద్ద ప్రత్యేక అధికారి లింగ స్వామి, ఎంఈవో కార్యాలయం వద్ద ఎంఈవో నర్సమ్మ,ఐకెపి కార్యాలయం వద్ద మండల అధ్యక్షురాలు పద్మ, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద వైద్యాధికారి నాగరాజు, రైతు వేదిక వద్ద ఏవో గోవింద రాజు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వద్ద ప్రధానోపాధ్యాయులు, ప్రాథమిక పాఠశాల వద్ద ప్రధానోపాధ్యాయులు, కేజీబీవీ పాఠశాల వద్ద ఎస్ఓ, అంగన్వాడీ సెంటర్ల వద్ద అంగన్వాడీ టీచర్లు, యువజన సంఘాల కార్యాలయాల వద్ద సంఘాల అధ్యక్షులు, పార్టీ కార్యాలయ వద్ద పార్టీల అధ్యక్షులు జాతీయ జెండా ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతదేశానికి స్వాతంత్రం సిద్ధించే 78 సంవత్సరాలు గడుస్తున్న సందర్భంగా స్వాతంత్రం యొక్క విశిష్టతను తెలియజేశారు.

నవతెలంగాణ -దుబ్బాక

దుబ్బాక పురపాలిక కేంద్రంలోని కోర్టు ప్రాంగణంలో జూనియర్ సివిల్ ప్రథమ శ్రేణి న్యాయమూర్తి వీ.తరణి జాతీయ జెండాను ఆవిష్కరించి మాట్లాడారు.దేశానికి స్వాతంత్రం సిద్ధించి 78 ఏళ్ళవుతున్నా..మహిళలకు ఆర్థిక స్వేచ్ఛ లభించలేదన్నారు. స్వాతంత్ర సమరయోధులను నిత్యం స్మరించుకొని వారు చూపిన మార్గదర్శకాలను పాటించాలన్నారు.ఈ కార్యక్రమంలో కోర్టు సూపరింటెండెంట్ సుధాకర్, సిబ్బంది, మండల బార్ కౌన్సిల్ అధ్యక్షుడు బాపురావు, పలువురు న్యాయవాదులు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

నవతెలంగాణ-బెజ్జంకి

స్వాతంత్ర్య సమరయోధుల పోరాట ఫలితంగా బానిసత్వ నుంచి విముక్తి పొంది స్వేచ్ఛాయుత జీవనం గడుపుతున్నామని, భారత దేశ రక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యమవ్వాలని సెయింట్ జోసఫ్ పాఠశాల సిస్టర్.షాలిని అన్నారు. గురువారం మండల పరిధిలోని బేగంపేట సెయింట్ జోసఫ్ పాఠశాలలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి.ఈ సందర్భంగా పాఠశాలలో సిస్టర్.షాలిని జాతీయ మువ్వెన్నెల జెండాను ఆవిష్కరించారు.అనంతరం పాఠశాలలో విద్యార్థులు ప్రత్యేకంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అకట్టుకున్నాయి. పాఠశాల బోధన సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-దుబ్బాక

78 వ స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా గురువారం దుబ్బాక పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ ఐటీఐ (ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణ సంస్థ) కళాశాలలో వైస్ ప్రిన్సిపాల్ జీ.జలజ జాతీయ జెండాను ఆవిష్కరించారు. సూపరింటెండెంట్ మధుసూదన్, కళాశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పలువురున్నారు.

నవతెలంగాణ -సిద్దిపేటరూరల్

78వ స్వాతంత్ర దినోత్సవం పురస్కరించుకొని తెలంగాణ ఆదర్శ పాఠశాల ఇర్కోడ్‌లో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ముందుగా పాఠశాలలో ఏర్పాటు చేసిన విద్యార్థుల సాంస్కృతి కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. క్రీడల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ సామలేటి బుచ్చిబాబు మాట్లాడుతూ దేశానికి స్వాతంత్రం మహనీయుల ఘనత దేశానికి స్వతంత్రం అని తెలిపారు. భారతదేశ అభివృద్ధిలోని అడుగు వేయాలని నేటి బాలలే రేపటి పౌరులుగా విద్యార్థులు ముందుకు వెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, ప్రతినిధులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-రాయపోల్

78 సంవత్సరాల స్వాతంత్ర దినోత్సవ వేడుకలు రాయపోల్ మండల పరిధిలోని అన్ని గ్రామాలలో ఘనంగా నిర్వహించారు. రాయపోల్ మండల కేంద్రంలో తహసీల్దార్ కార్యాలయం వద్ద తహసీల్దార్ దివ్య , పోలీస్ స్టేషన్ వద్ద ఎస్సై రఘుపతి , ఎంపీడీవో కార్యాలయం వద్ద ప్రత్యేక అధికారి బాబు నాయక్, ఐకెపి కార్యాలయం వద్ద మండల అధ్యక్షురాలు రజిత, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద వైద్యాధికారి మహారాజు, రైతు వేదిక వద్ద ఏఈవో ప్రశాంత్, గ్రామపంచాయతీ వద్ద పంచాయతీ కార్యదర్శి శివకుమార్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వద్ద ప్రధానోపాధ్యాయులు నాగరాజు, ప్రాథమిక పాఠశాల వద్ద ప్రధానోపాధ్యాయులు హనుమంత రెడ్డి, కేజీబీవీ పాఠశాల వద్ద ఎస్ఓ సుగంధ లత, అంగన్వాడీ సెంటర్ల వద్ద అంగన్వాడీ టీచర్లు, యువజన సంఘాల కార్యాలయాల వద్ద సంఘాల అధ్యక్షులు, పార్టీ కార్యాలయ వద్ద పార్టీల అధ్యక్షులు జాతీయ జెండా ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతదేశానికి స్వాతంత్రం సిద్ధించే 78 సంవత్సరాలు గడుస్తున్న సందర్భంగా స్వాతంత్రం యొక్క విశిష్టతను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో బాలయ్య, తాజా మాజీ ఎంపీపీ కల్లూరి అనిత శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు ప్రజాహిత ఫౌండేషన్ అధ్యక్షులు మామిడి మోహన్ రెడ్డి, బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి బాగన్నగారి రవీందర్ రెడ్డి, ఏపీఎం ప్రసాద్, ఎంపీఓ శ్రీనివాస్, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు వెంకటేశ్వర శర్మ, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు తప్పటి సుధాకర్, మాజీ ఎంపీటీసీ రాజు గౌడ్, ప్రత్యేక అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, ఉపాధ్యాయులు, యువజన సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ - కొండపాక

కొండపాక మండలంలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. కొండపాకలోని సమీకృత కార్యాలయ భవనం వద్ద తహసీల్దార్ దిలీప్ నాయక్ జాతీయ పతకాన్ని ఎగరవేశారు. కార్యక్రమంలో ఎంపీడీవో వెంకటేశ్వర్లు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. అలాగే అన్ని గ్రామాల్లో గ్రామ పంచాయతీల వద్ద ప్రత్యేక అధికారులు జెండా ఎగరవేశారు. కొండపాక సత్యసాయి ప్రశాంతి నికేతనం కళాశాల ఆవరణలో జరిగిన స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో ప్రముఖ పారిశ్రామికవేత్త కూర శ్రీనివాస్, గట్టు రవి పాల్గొని సహకారం అందించారు. ఈ సందర్భంగా విద్యార్థులు పలు సాంస్కృతి కార్యక్రమాలు నిర్వహించారు. అలాగే తిమ్మారెడ్డిపల్లి గ్రామంలో దేవస్థాన కమిటీ చైర్మెన్ గోవర్ధన్ రెడ్డి విద్యార్థులకు బహుమతులు అందజేశాడు.

నవతెలంగాణ-సిద్దిపేట అర్బన్

78 ఏండ్ల స్వాతంత్ర్య భారతవనిలో ప్రజలందరూ ఆరోగ్యం..స్వచ్ఛతలో భాగస్వామ్యమవ్వాలని డాక్టర్ సాయిరాం అన్నారు.గురువారం పట్టణంలోని సిరి పిల్లల ఆస్పత్రి అవరణం వద్ద డాక్టర్ సాయిరాం, డాక్టర్ రమేశ్ నాయక్, ఆస్పత్రి నిర్వహణ డైరెక్టర్ ఎండీ ఇమ్రాన్ ఆస్పత్రి సిబ్బందితో కలిసి స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా డాక్టర్ సాయిరాం జాతీయ మువ్వెన్నెల జెండాను ఆవిష్కరించారు.

నవతెలంగాణ -నంగునూరు

స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా నంగునూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన ఆట పోటీలలో గెలుపొందిన విజేతలకు గురువారం నంగునూరు యూనియన్ బ్యాంక్ బ్రాంచ్ మేనేజర్ అనిల్ కుమార్ తన సొంత ఖర్చులతో సుమారుగా 13,000 విలువ చేసే బహుమతులను పంపిణీ చేశారు. నల్ల పోచమ్మ దేవాలయ కమిటీ చైర్మెన్ కోల మహేందర్ గౌడ్, మాజీ ఎంపీటీసీల ఫోరం మండల కన్వీనర్ చౌడుచర్ల జయపాల్ రెడ్డి చేతుల మీదుగా విద్యార్థులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు గోట్టిపర్తి రామస్వామి గౌడ్, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సబ్ మేనేజర్ సాయి ప్రతాప్ ,అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మెన్ భాగ్యలక్ష్మి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొనగా, బహుమతులకు ఆర్థిక సహాయం చేసిన బ్యాంకు మేనేజర్ అనిల్ కుమార్‌కు ఉపాధ్యాయులు, విద్యార్థులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

నవతెలంగాణ- గజ్వేల్

గజ్వేల్ కోర్ట్ ఆవరణంలో గురువారం 78వ స్వతంత్ర దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ ఆడిషనల్ జూనియర్ సివిల్ జడ్జ్ శ్రీమతి బి. ప్రియాంక పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నేటి ఈ స్వాతంత్ర సంబరం ఎందరో త్యాగధనుల వీరవరుల త్యాగ ఫలం అని భారతమాత దాస్య శృంకలాలకు విమ్మెచనం కలిగిన శుభ దినం అని వారు చూపిన దారిలో పయనించి అభివృద్ధి చెందిన భరత్ గా ప్రపంచం మెచ్చిన భరత్ ముందుకు సాగుదాం అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు పాండరి, న్యాయవాదులు ప్రజాప్రతినిధులు అధికారులు వివిధ పార్టీల నాయకులు ప్రముఖులు కోర్ట్ సిబంది పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ముట్రాజ్‌పల్లి వార్డు ఆఫీస్‌లో

స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని 5వ వార్డు ముట్రాజ్‌పల్లి వార్డు ఆఫీస్ లో జాతీయ జెండాను సీర్ల శ్యామల మల్లేష్ యాదవ్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతీయులందరికీ పండుగ దినం దాదాపు రెండు వందల సంవత్సరాలు పాలించిన బ్రిటిష్ వారు దేశాన్ని వదిలి వెళ్ళిన రోజు బానిస సంకెళ్ల తెంచుకొని ఒక స్వాతంత్ర్య దేశంగా మన భారతదేశం సంతరించుకుందన్నారు గొప్ప వ్యక్తులను స్మరించుకొని వారిలా మన దేశఅభివృద్ధి కోసం మన వంతు ప్రయత్నం చేద్దాం అని కోరారు. ఈ కార్యక్రమం లో గ్రామ పెద్దలు యువకులు పాల్గొన్నారు.

కిరాణా అసోసియేషన్ ఆధ్వర్యంలో

గజ్వేల్ పట్టణ కేంద్రంలో కిరాణా అసోసియేషన్ ఆధ్వర్యంలో గురువారం ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించారు. కిరాణా అసోసియేషన్ కార్యాలయంలో జాతీయ జెండా ఎగురవేసి స్వాతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించారు. అనంతరం గత 50 ఏళ్లుగా కిరాణా షాప్ నడిపిస్తూ ప్రజల్లో మంచి గుర్తింపు పొందిన ప్రముఖ వ్యాపారవేత్త మర్యాల లింగం ను కిరాణా అసోసియేషన్ అధ్యక్షులు సిద్ది బిక్షపతి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మున్సిపల్ చైర్మెన్ రాజమౌళిమాట్లాడుతూ అందరికీ స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. గజ్వేల్ కిరాణా అసోసియేషన్ పలువురికి ఆదర్శంగా నిలుస్తూ మంచి గుర్తింపు తెచ్చుకున్నారని, ప్రత్యేకంగా ఒక భవనం నిర్మించుకొని అందరూ ఏకతాటిపై నడుస్తూ, సమాజ సేవలో తమ వంతు పాత్ర పోషించడం అభినందనీయమని, స్వాతంత్ర దినోత్సవ వేడుకలు గణతంత్ర దినోత్సవ వేడుకలు మరువకుండా చేసుకోవడం హర్షించదగ్గ విషయం అని, ఈ కార్యక్రమంలో కిరాణా అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు, ఆర్యవైశ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-మర్కుక్

78వ స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని మండల కేంద్రమైన మర్కుక్ ఎంపీడీవో కార్యాలయం వద్ద ఎంపీపీడీవో అఫ్జలుద్దీన్, తహసీల్దారు కార్యాలయం వద్ద తహసీల్దారు ఆరిఫా, ప్రభుత్వం ఆసుపత్రి వద్ద డా.దీపా, పోలీసు స్టేషన్‌లో ఎస్ఐ ఓ.దామోదర్, రైతు వేదిక వద్ద ఎవో నాగేందర్ రెడ్డి, జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు వెంకటేష్, అన్ని గ్రామపంచాయతీ కార్యాలయాల వద్ద ప్రత్యేక ఆదికారులు, వివిధ పార్టీల నాయకులు, యువజన సంఘాల అధ్యక్షులు జెండాను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ తాండ పాండు గౌడ్, జెడ్పీటీసీ యెంబరి మంగమ్మ రామచంద్రం యాదవ్, వైస్ ఎంపీపీ మంద బాల్ రెడ్డి, బీజేపీ మర్కుక్ మండలాధ్యక్షులు సాయిరెడ్డి రాంరెడ్డి, కాంగ్రెస్ పార్టీ మర్కుక్ మండలాధ్యక్షులు తాండ కనకయ్య గౌడ్, పశు వైద్యాధికారి శిరీష, నాయకులు అచ్చంగారి భాస్కర్, సాయిని మహేష్, బబ్బూరి సతీష్ గౌడ్, అంగన్‌వాడీ టీచర్స్, వివిధ పాఠశాల ఉపాధ్యాయులు,తదితరులున్నారు.

నవతెలంగాణ - సిద్దిపేట

పట్టణంలోని ఫార్మర్స్ ఫస్ట్ ఫౌండేషన్ కార్యాలయం వద్ద స్వతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని జాతీయ జెండాను ఫౌండేషన్ చైర్మన్ చక్రధర్ గౌడ్ ఎగరవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంతోమంది త్యాగధనుల ఫలితంగా మనము స్వేచ్ఛను అనుభవిస్తున్నామని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రైతులను రుణాల నుంచి బంధ విముక్తి చేయడానికి రెండు లక్షల రుణాలను మాఫీ చేసిందని అన్నారు. ప్రభుత్వానికి రైతుల పక్షాన కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు శివ, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-దుబ్బాక రూరల్

సిద్దిపేట జిల్లా దుబ్బాక మండల పరిధిలో 30 గ్రామాల్లో జాతీయ జెండా రెపరెపలాడింది. గురువారం 78వ స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా గ్రామపంచాయతీల్లో, అంగన్వాడీ సెంటర్లు, ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలలు, డ్వాక్రా మహిళా సంఘ భవనాల ఎదుట స్పెషల్ ఆఫీసర్లు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, అంగన్వాడీ టీచర్లు, సీసీలు జెండాను ఎగరవేసి జాతీయ గీతాన్ని ఆలపించారు. ఈ సందర్భంగా స్వాతంత్రం సిద్ధించడానికి మహాత్మా గాంధీ, భగత్ సింగ్, సుభాష్ చంద్రబోస్ లాంటి వీరులు చేసిన పోరాటాన్ని గుర్తు చేసుకున్నారు. 78వ స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా పాఠశాలలో విద్యార్థులకు నిర్వహించిన ఆటల పోటీల్లో గెలిచిన వారికి బహుమతులు ప్రధానం చేశారు. అంతకుముందు విద్యార్థులు స్వాతంత్ర్య సమరయోధుల వేషధారణ, నృత్యాలు అందర్నీ అలరించాయి. పద్మనాభునిపల్లి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో నెలకొన్న త్రాగునీటి సమస్య తీర్చడానికి గన్నెబోయిన సతీష్ గౌడ్ తన వంతు సహకారార్థం పాఠశాల ఆవరణలో నూతన వేయిస్తానని ప్రధానోపాధ్యాయులకు హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా వారిని పాఠశాల యాజమాన్యం, గ్రామస్తులు, యువత అభినందించారు. కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం, అంగన్వాడీ టీచర్లు, గ్రామస్తులు యువత తదితరులు ఉన్నారు

నవతెలంగాణ-కొమురవెల్లి

మండలంలో 78 స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. తహసీల్దార్ కార్యాలయంలో ఎమ్మార్వో లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో జాతీయ జెండాను ఆవిష్కరించారు. మల్లన్న ఆలయంలో ఆలయ ఈవో బాలాజీ, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో కుమారస్వామి, స్థానిక పోలీస్ స్టేషన్లో ఎస్సై రాజు గౌడ్, జాతీయ జెండాలను ఆవిష్కరించారు. కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మండల అధ్యక్షులు మహాదేవుని శ్రీనివాస్, బీజేపీ పార్టీ ఆధ్వర్యంలో మండల అధ్యక్షులు బూర్గోజు నాగరాజు, బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మండల అధ్యక్షులు గీస బిక్షపతి జాతీయ జెండాలను ఆవిష్కరించారు.

నవతెలంగాణ-తొగుట

మండల వ్యాప్తంగా స్వతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. గురువారం మండల పరిషత్ కార్యాలయం ముందు 78 స్వాతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని ఎస్సీ కార్పొరేషన్ ఈడీ, మండల ప్రత్యేక అధికారి శ్రీరాం రెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించారు. మండల కేంద్రంలో ప్రభుత్వ కార్యాలయాలలో అధికారులు, గ్రామ పంచాయతీ, పాఠశాలలో ప్రధానోపాధ్యా యులు, పార్టీ కార్యాలయాల్లో అధ్యక్షులు, యువ జన, ప్రజా సంఘాలలో జండాను ఆవిష్కరించి స్వతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వ హించారు. ఈ కార్యక్రమంలో ఆయా కార్యాలయాల సిబ్బంది, మాజీ ప్రజా ప్రతినిధులు, యువకులు, అధికారులు, ఎంపీడీఓకార్యాలయం వద్ద ఎంపీడీవో శ్రీనివాస్ రెడ్డి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

నవతెలంగాణ-అక్కన్నపేట

అక్కన్నపేట మండలం మల్చేరుతండా గ్రామంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. సందర్భంగా జెండా ఆవిష్కరించి నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో మల్చేరు తండా రవీందర్ నాయక్, తదితరులు, పాల్గొన్నారు.

నవతెలంగాణ-తొగుట

విద్యార్థులు ఉన్నత లక్ష్యంతో ముందుకు సాగాలి మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు జీడిపల్లి రాంరెడ్డి అన్నారు. గురువారం 78వ స్వాతంత్ర్య దినోత్సవం పురస్కరించుకొని ప్రాథమిక, జడ్పీహెచ్ఎస్ వెంకట్రావుపేట పాఠశాలలో విద్యార్థు లకు ప్రధానోపాధ్యాయులు, మాజీ ప్రజా ప్రతి నిధులతో కలిసి బహుమతుల ప్రధానం చేశారు. విద్యార్థులు ఉన్నత లక్ష్యం తో ముందుకు సాగా లని పిలుపు నిచ్చారు. స్వతంత్ర దినోత్సవం సంద ర్భంగా విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతో ఆకట్టుకున్నాయి. అంతకు ముందు.గ్రామానికి చెందిన సహజ కవి, అష్టావధా ని బండకాడి అంజయ్య గౌడ్ రచించిన పుస్తకాల ను లైబ్రరీకి అందించారు. వనం చెరువు వద్ద అయన చేతుల మీదుగా త్రివర్ణ పథకాన్ని ఆవిష్కరిం చారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు పులిగారి శివయ్య ఆధ్వర్యంలో తెలంగాణ తల్లి విగ్రహం వద్ద బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో జెండా పండుగ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.

నవతెలంగాణ-కోహెడ

కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం తో పాటు మండల పరిషత్ కార్యాలయం, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాల, ప్రభుత్వ కళాశాల, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, ఆయా శాఖల అధికారుల చేతుల మీదుగా స్వాతంత్ర్య వేడుకలను పురస్కరించుకొని మువ్వెన్నెల జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమాలలో తహసీల్దార్ సురేఖ, ఎంపీడిఓ కార్యాలయంలో ప్రత్యేక అధికారి హరీష్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎండీ మహమూద్, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ రవీందర్ రెడ్డి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యురాలు డా. నిమ్రా తరుణమ్, మండలంలోని అన్ని గ్రామాల్లోని పాఠశాలలు, ప్రభుత్వ కార్యాలయాల వద్ద ఆయా శాఖల అధికారులు, ప్రత్యేక అధికారుల ఆధ్వర్యంలో స్వాతంత్ర్య వేడుకలను ఘనంగా నిర్వహించారు. అలాగే కోహెడ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆవరణలో అధ్యక్షులు పేర్యాల దేవేందర్ రావు జాతీయ జెండా ఎగరవేశారు. సహకార సంఘం ఉపాధ్యక్షులు బండారి బాల్ రాజు సహకార సంఘం కార్యవర్గ సభ్యులు మ్యాకాల సురేందర్ ,నీరటి దేవయ్య, కొండల్ రెడ్డి,సి ఈ ఓ ముంజ మల్లికార్జున్, మాజీ సర్పంచ్ దొమ్మాట జగన్ రెడ్డి, లయన్స్ క్లబ్ అధ్యక్షులు సంతోష్ రెడ్డి, పెరియాల రాజేశ్వరరావు, సిబ్బంది, రైతులు, తదితరులు పాల్గొన్నారు.





































రక్తదానం.. ప్రాణదానంతో సమానం



నవతెలంగాణ-కొల్చారం

రక్తదానం ప్రాణదానంతో సమానమని మాజీ ఆత్మకమిటి డైరెక్టర్ ఆంజనేయులు, సంతోష్ రావు, రవితేజ రెడ్డి లు పేర్కొన్నారు. గురువారం నర్సాపూర్ ఎమ్మెల్యే వాకిటి సునితా లక్ష్మారెడ్డి ఆద్వర్యంలో స్వర్గీయ వాకిటి లక్ష్మారెడ్డి 25వ వర్ధంతిని పురస్కరించుకుని నర్సాపూర్ లోని లక్ష్మారెడ్డి మెమోరియల్ అండ్ చారిటబుల్ ట్రస్ట్ లో నియోజకవర్గ స్థాయి రక్తదాన శిబిరం నిర్వహించారు. ఇందులో భాగంగా కొల్చారం మండలానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు తుంకలపల్లి సంతోష్ రావు, తుక్కాపూర్ ఆంజనేయులు, యాబన్నగారి రవితేజ రెడ్డి, మాజీ ఎంపీటీసీ అరట్ల ఎల్లయ్య లు రక్తదానం చేసినట్లు తెలిపారు. రక్తదానం చేయడం వల్ల ఎంతో మంది ప్రాణాలను కాపాడినట్లు అవుతుందని భావిస్తున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో రంగంపేట సహకార సంఘం చైర్మన్ అరిగె రమేష్ కుమార్, వైస్ చైర్మన్ మోతుకు మల్లేశం, మాజీ సర్పంచ్ భానుప్రకాష్ రెడ్డి, ఎల్లేషం, లింగంపల్లి మల్లేశం, నర్సింలు, షాదుల్ల, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న జ్వర సర్వే



నవతెలంగాణ-పెద్దశంకరంపేట

మండలంలో జ్వర సర్వే కొనసాగుతోంది. గురువారం మండల పరిధిలోని బూర్గుపల్లి గ్రామంలో పల్లె దవాఖాన వైద్యులు సునీల్ కుమార్ ఆధ్వర్యంలో ఇంటింటి సర్వే చేపట్టారు. ప్రస్తుతం సీజనల్ వ్యాధులతో పాటు మలేరియా, డెంగ్యూ తదితర రోగాల వల్ల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, వాటి నివారణ కోసం ప్రజలు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని, వైద్యసిబ్బంది సూచనలు పాటించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో వైద్యసిబ్బంది యాదయ్య. సాయిలు, వెంకటేశం, ఆశావర్కర్లు తదితరులున్నారు.

విద్యార్థులకు నోట్ బుక్స్ పంపిణీ



నవతెలంగాణ-నిజాంపేట

మండల పరిధిలోని 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా ఆదరణ చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ డైరెక్టర్ ఏ రాజు చల్మెడ గ్రామ ప్రాథమిక ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు నోట్ బుక్, స్టడీ మెటీరియల్ పెన్నులను అందజేశారు. ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ విద్యార్థులకు స్టడీ మెటీరియల్స్ అందజేయడం చాలా సంతోషంగా ఉందన్నారు. భవిష్యత్తులో కూడా ఇంకా అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం జయరామ గౌడ్, ట్రస్ట్ సభ్యులు నవీన్, సామెల్, సునీత, ఆనంద్, అభిగాయల్, తదితరులు పాల్గొన్నారు

ఘనంగా పంద్రాగస్టు వేడుకలు



నవతెలంగాణ-నిజాంపేట

మండల కేంద్రంలోని ప్రభుత్వ కార్యాలయాలలో ప్రైవేటు పాఠశాలల్లో జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాల , ప్రాథమిక పాఠశాలలో పంద్రాగస్టు వేడుకలను ఘనంగా నిర్వహించారు. తహసిల్దార్ కార్యాలయం వద్ద సురేష్ కుమార్ జెండాను ఎగరవేశారు. పోలీస్ స్టేషన్లో ఎస్సై శ్రీనివాస్ రెడ్డి, మండల ప్రజా పరిషత్తు కార్యాలయం ఆవరణలో ఎంపీడీవో రాజిరెడ్డి జెండా ఎగురవేశారు. సబ్ స్టేషన్లో ఏఈ గణేష్ జాతీయ జెండాను ఎగరవేశారు. గ్రామపంచాయతీ కార్యాలయం ఆవరణలో గ్రామ కార్యదర్శి నర్సింలు జండా ఎగరవేశారు. ఈ సందర్భంగా తహసిల్దార్ సురేష్ కుమార్ మాట్లాడుతూ మహనీయుల త్యాగఫలమే స్వాతంత్ర దినోత్సవ వేడుకలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ జైపాల్ రెడ్డి ,ఆర్ ఐ గంగాధర్ గౌడ్ , సీనియర్ అసిస్టెంట్ రమేష్, జూనియర్ అసిస్టెంట్ కళ్యాణ్, శివ, కంప్యూటర్ ఆపరేటర్ స్వాతి, శ్రీకాంత్ గౌడ్, రికార్డ్ అసిస్టెంట్ రమణ, రాజలింగం, బత్తుల శ్రీనివాస్,

స్కూలుకు కలర్ ప్రింటర్స్ బహుమానం



నవతెలంగాణ-నిజాంపేట

స్వాతంత్ర దినోత్సవం సదర్భంగా రాంపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థుల ప్రోత్సహానికి, మండల బీజేవైఎం అధ్యక్షుడు పొన్నబోయిన ప్రవీణ్, ప్రధాన ఉపాధ్యాయులు పద్మారెడ్డి, స్కూల్ ఉపాధ్యాయులకు కలర్ ప్రింటర్‌ను బహుమతిగా అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రైమరీ స్కూల్ ప్రధానోపాధ్యాయులు, కో ఆప్షన్ మెంబర్ యండీ.గౌస్, పొన్నాబోయన కర్ణకర్, జెల్ల లక్మన్, యాదరం స్వామీ గౌడ్, యాదగౌడ్ , గ్రామ పెద్దలు యువకులు తదితరులు పాల్గొన్నారు.

అవార్డు రావడం బాధ్యతను పెంచింది

పంచాయతీ కార్యదర్శి రాఘవేంద



నవతెలంగాణ-టేక్మాల్

స్వాతంత్ర్య దినోత్సవం పురస్కరించుకుని గ్రామ పంచాయతీ నందు ఉత్తమ సేవలు అందించినందుకు గాను ఉత్తమ పంచాయతీ కార్యదర్శిగా ఏల్పుగొండ గ్రామ పంచాయతీ కార్యదర్శి రాఘవేందర్ అవార్డు అందుకున్నారు. ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు, కలెక్టర్‌లను ఈ అవార్డును అందజేశారు. ఈ అవార్డు రావడం తనకు ఎంతో సంతోషంగా ఉందని అలాగే మరింత బాధ్యత పెంచుతుందని, తనలాంటి వారికి ఈ అవార్డులు రావడం మరింత ఉత్సాహన్ని నింపుతుందన్నారు. అదే ఉత్సవంతో ఇక ముందు పని చేస్తామని భరోసా కల్పించారు.

సీనన్న యువసేన భారీ బైక్ ర్యాలీ



నవతెలంగాణ- కౌడిపల్లి

స్వాతంత్ర్యవేడుకలు పురస్కరించుకొని మండల కేంద్రమైన కౌడిపల్లిలో గురువారం మండల యువ నాయకులు శ్రీనివాస్ గుప్త ఆధ్వర్యంలో శీనన్న యువసేన సభ్యులు భారీ బైక్ ర్యాలీని నిర్వహించారు గ్రామంలోని ప్రధాన వీధుల గుండా స్వాతంత్ర దినోత్సవ నినాదాలు చేస్తూ బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శీనన్న యువసేన నాయకులు చంద్రం మనోహర్ గౌడ్, జక్కి, విజయ్, రమేష్, శ్రీను, వెంకటేష్ గుప్తా,కుర్మా లక్ష్మణ్,అలీమోద్దీన్ ,సాగర్ ,శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు

ప్రశంసాపత్రం అందుకున్న ఎస్ఐ శివానంద్



నవతెలంగాణ-తూప్రాన్

స్వాతంత్ర దినోత్సవ వేడుకలలో ఉత్తమ ఎస్ఐగా శివానంద్ అవార్డు అందుకున్నారు. ముఖ్య అతిథిగా సలహాదారులు కె.కేశవరావు ప్రశంసాపత్రాన్ని అందించారు.

ఆటలలో విజేతలైన విద్యార్థులకు బహుమతులు ప్రదానం



నవతెలంగాణ-నార్సింగి

మండల పరిధి గ్రామమైన శంఖాపూర్ గ్రామంలో ప్రతి సంవత్సరం ఏర్పాటు చేసే విధంగా ఈ ఏడాది కూడా 78 వ స్వాతంత్ర దినోత్సవం సందర్బంగా గ్రీన్ కో సోలార్ కంపెనీ యాజమాన్యం క్లస్టర్ ఇంచార్జి ఏసు బాబు ఆదేశాల మేరకు సైట్ ఇన్చార్జి మహేష్ బొజ్జ హెచ్.ఆర్ వారి ఆధ్వర్యంలో గ్రామం లోనీ ప్రభుత్వ ప్రాథమిక ఉన్నత పాఠశాల ఆవరణలో ఇండోర్ గేమ్స్ ఏర్పాటు చేశారు. ఆటలలో గెలిచిన విజేతలకు స్వాతంత్ర దినోత్సవ కార్యక్రమంలో సర్టిఫికెట్లు, షీల్డ్ లు, మోమెంటో లు, బహుమతులు ప్రదానం చేశారు. పాఠశాల విద్యార్థులకు స్వీట్లు, పండ్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మహేష్ గౌడ, సాయిబాబా, అభిలాష్ గౌడ్, గణేష్, సాయి, వినోద్, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

జాతీయ రహదారి నిర్వాసితులకు నష్టపరిహారం ఇవ్వాలి

సీపీఐ(ఎం) నాయకులు బి నాగేశ్వరరావు



నవతెలంగాణ-పటాన్ చెరు

జాతీయ రహదారి వెడల్పులో భాగంగా ఇండ్లు కోల్పోతున్న నిర్వాసితులకు కష్టపరిహారం అందించిన తర్వాతనే రహదారి విస్తరణ పనులు చేపట్టాలని సీపీ(ఐ)ఎం పార్టీ నాయకులు బి నాగేశ్వరరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మియాపూర్ నుంచి సంగారెడ్డి వరకు 6 లైన్ల జాతీయ రహదారిని విస్తరించే పనులు ప్రారంభం అయ్యాయని, పటాన్‌చెరు నియోజక వర్గంలో లింగంపల్లి, అశోక్ నగర్, రామచంద్రపురం, పటాన్ చెరు, ముత్తంగి, ఇస్నాపూర్, రుద్రారం గ్రామాల్లో ఎంతో మంది తమ జీవన ఆధారమైన షాపులు,ఇండ్లు,భూములు కోల్పోతున్నారన్నారు.ఇప్పటికే రహదారి విస్తరణ పనులు భూమిని చదును చేసే పనులు జరుగుతున్నాయని, ఇప్పటి వరకు ఏ ఒక్కరికీ నోటీసులు ఇవ్వకుండానే పనులు ప్రారంభించడంతో భూములు, ఇండ్లు కోల్పోతున్న నిర్వాసితులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారని వాపోయారు. దాదాపు 13 వందల కోట్ల రూపాయలతో ఈ రహదారి విస్తరణ పనులు జరుగుతున్నాయని, ఇందులో 700 కోట్లు రహదారి విస్తరణ పనులకు పోను, మిగతా 600 కోట్ల రూపాయలు నిర్వాసితులకు కేటాయించినట్లుగా తెలుస్తుందని, ఇప్పటి వరకు ఎక్కడ కూడా సమావేశం కానీ నిర్వహించలేదన్నారు. ఏ అధికారులను కలవాలో నిర్వాసితులకు తెలియడం లేదన్నారు. వంద ఫీట్ల వరకు చదును చేసే పనులు జరుగుతున్నాయని, రోడ్లు, భవనాల శాఖ అధికారులు నిర్వాసితులతో చర్చించాలని,లేని పక్షంలో నిర్వాసితులను సమీకరించి ఉద్యమం చేపడతామని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను హెచ్చరించారు.

మహనీయుల త్యాగాలను ఆదర్శంగా తీసుకోవాలి



నవతెలంగాణ-జహీరాబాద్

దేశం కోసం ప్రాణాలర్పించిన మహనీయుల త్యాగాల స్ఫూర్తితో విద్యార్థులు, యువతీ యువకులు ముందుకు నడవాలని శ్రామిక్ విజ్ఞాన కేంద్రం కార్యదర్శి డాక్టర్ కె. శివ బాబు పిలుపునిచ్చారు. 78వ స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని శ్రామిక్ విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో 350 మందికి పైగా విద్యార్థులు, యువతీ యువకులతో గురువారం ప్రదర్శన నిర్వహించారు. స్థానిక ఇనస్పెక్షన్ బంగ్లా నుంచి యస్.జి.ఓ కాలనీలోని శ్రామిక్ విజ్ఞాన కేంద్రం వరకు ఈ ర్యాలీ జరిగింది. అనంతరం జరిగిన స్వాతంత్ర దినోత్సవ సభలో డా.శివ బాబు మాట్లాడుతూ.. స్వాతంత్రోద్యమ స్ఫూర్తితో విద్యారంగం, మహిళా సాధికారత, పర్యావరణ రంగాల అభివృద్ధికై జహీరాబాద్ ప్రాంతంలో శ్రామిక్ విజ్ఞాన్ కేంద్రం కృషి చేస్తున్నదన్నారు. శ్వేత, యూసుఫ్ టీచర్ సభకు అధ్యక్షత వహించారు. ఈ సభలో శ్రామిక్ విజ్ఞాన కేంద్రం ట్రస్ట్ సభ్యులు డాక్టర్ ఎ.విజయలక్ష్మి, ట్రస్టీలు బి.రాంచందర్, యస్.మహిపాల్, ఆర్గనైజింగ్ కమిటీ సభ్యులు బి.వెంకటేశం, వలి టీచర్, రామచంద్రయ్య టీచర్, నర్సింలు, పవన్, శ్రీనివాస్, చంద్రశేఖర్, సువర్ణ టీచర్ తదితరులు పాల్గొన్నారు. పస్తాపూర్, కుప్పానగర్, పిచేరిగడి, హౌసింగ్ బోర్డు, పీఎస్ఎస్ ట్రస్ట్ లెర్నింగ్ కేంద్రాల నుంచి 300మంది విద్యార్థులు పాల్గొన్నారు. స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని నిర్వహించిన పోటీల్లో గెలిచిన వంద మందికి పైగా విజేతలకు సర్టిఫికెట్లు, బహుమతులు అందజేశారు. శ్రామిక్ విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న టైలరింగ్ శిక్షణా కేంద్రంలో ఉత్తీర్ణులైన 11వ బ్యాచ్ మహిళలకు కూడా ఈ సందర్భంగా సర్టిఫికెట్లు అందజేశారు. లెర్నింగ్ కేంద్రాల్లో బోధిస్తున్న టీచర్లను, దేశభక్తుల వేషధారులను అభినందిస్తూ మొక్కలను జ్ఞాపికగా బహూకరించారు. ఈ సభలో విద్యార్థులుదేశభక్తి గేయాలు ఆలపించారు. దేశభక్తియుత నృత్యరూపకాలను ప్రదర్శించారు.

పడాలపల్లి బురద రోడ్లకు మరమ్మత్తులు





నవతెలంగాణ-తూప్రాన్

మెదక్ జిల్లా తూప్రాన్ మున్సిపల్ పరిధిలోని 11వ వార్డు పడాలపల్లిలోని ప్రధాన దారి పూర్తిగా గుంతల మయం అయ్యింది.వర్షాకాల సీజన్ కావడంతో వర్షాలు తాకిడికి చిత్తడి చిత్తడిగా మారి రాకపోకలకు అంతరాయం ఏర్పడిందని గతంలో వార్త కథనాలలో ప్రచురమైన మున్సిపల్ అధికారులు, ప్రజా ప్రతినిధులు మరమ్మత్తులు చేపట్టే పరిస్థితుల్లో లేరని సంబంధిత కౌన్సిలర్ బొంది అరుణ వెంకట్ గౌడులు వారి సొంత నిధులను వెచ్చించి ప్రధాన దారిపై ట్రాక్టర్ల ద్వారా మోరముతో గుంతలను జేసిబి సహాయంతో మట్టి పోసి చేసారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ అరుణ మాట్లాడుతూ నూతనంగా వచ్చిన ప్రభుత్వం మున్సిపల్ లోని 11 వ వార్డులో నిధులు నిలిపివేశారని తెలుపుతూ గ్రామపంచాయతీగా ఉన్న పడాలపల్లిని తూప్రాన్ మున్సిపల్ లో విలీనం చేయడం జరిగిందన్నారు.మున్సిపల్లోని ఓ భాగమేనని ప్రజా ప్రతినిధులు అధికారులు 11వ వార్డును గుర్తించాలని కౌన్సిలర్ బొంది అరుణ వెంకటగౌడు లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో 11వ వార్డు నాయకులు మెట్టెల ఆంజనేయులు యాదవ్, ఐలయ్య యాదవ్, గండి మల్లయ్య, కాసుకుంట సుదర్శన్, లంబ రమేష్, పాల్గొన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎండ గట్టాలి



నవతెలంగాణ-పెద్దశంకరంపేట

మండల కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహా రెడ్డి భూపాల్ రెడ్డి పాల్గొని జెండా ఆవిష్కరణ చేశారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టాలని కార్యకర్తలకు సూచించారు. త్వరలో వచ్చే స్థానిక సంస్థ ఎన్నికల్లో కార్యకర్తలు కలిసికట్టుగా పనిచేసి ప్రతి గ్రామంలో సర్పంచ్ ఎంపీటీసీ లను అధిక మెజార్టీతో గెలిపించుకోవాలని అలాగే జెడ్పిటిసి స్థానాన్ని కూడా కైవసం చేసుకోవాలని వారికి దిశ నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ ఎంపీపీ జంగం శ్రీనివాస్, వైస్ ఎంపీపీ రమేష్, మాజీ రైతు సమన్వయ సమితి అధ్యక్షులు సురేష్ గౌడ్, తాజా మాజీ కో ఆప్షన్ యాదుల్,మాణిక్ రెడ్డి, అంజయ్య తాజా మాజీ ఎంపీటీసీలు రమేష్, యాకూబ్,దత్తు, నాయకులు విట్టల్, రామకృష్ణ, చందు, విట్టల్, మల్లేశం, తాజా మాజీ సర్పంచ్ లు శంకర్ గౌడ్, విట్టల్ గౌడ్, రవి, నాయకులు సంగమేశ్వర్ సేట్, మహేష్, రమేష్, మహేష్, అంజయ్య రాములు, అరుణ్, గోపాల్, రమేష్, రామ్ రెడ్డి, సురేష్, వెంకట్, పోశెట్టి, విటల్, భూమ్ రెడ్డి తదితరులు ఉన్నారు

త్రివర్ణ పతాకావిష్కరణ చేసిన బిజెపి నాయకులు



నవతెలంగాణ-తూప్రాన్

స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా తూప్రాన్ బీజేపీ మున్సిపల్ అధ్యక్షుడు భూమన్నగారి జానకిరామ్ గౌడ్ ఆధ్వర్యంలో మహంకాళి ఆలయం వద్ద త్రివర్ణ పతాకావిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు దుర్గరాజ్ యాదవ్,తాటి విఠల్ ,తూప్రాన్ మండల ఇంచార్జ్ రామునిగారి మహేష్ గౌడ్ , అసెంబ్లీ కన్వీనర్ సాయిబాబా , టౌన్ వైస్ ప్రెసిడెంట్ పోతరాజు నాగరాజు,తాటి వెంకటేశం ,వెంకట్ ,ఏపూరి రాజు ,శ్రీశైలం,టౌన్ జనరల్ సెక్రటరి శరత్ ,టౌన్ సోషల్ మీడియా కన్వీనర్ వినయ్ తదితరులు పాల్గొన్నారు.

బీజేపి రాష్ట్ర నాయకులు బాషబోయిన చంద్రశేఖర్‌ముదిరాజ్



నవతెలంగాణ-మనోహరాబాద్

ప్రభుత్వ పాఠశాలలోనే విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తారని ప్రతి ఒక్కరు ప్రభుత్వ పాఠశాలలోనే చదువకోవాలని బీజేపి రాష్ట్ర నాయకులు బాషబోయిన చంద్రశేఖర్‌ముదిరాజ్ పేర్కొన్నారు. 78వ స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని కోనాయిపల్లి పాఠశాలలో జరిగిన వివిద పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు ఆయన బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలోనే క్రమశిక్షణతో కూడిన చదువు ఉంటుందని తెలిపారు. మంచి చదువు నైపుణ్యం కలిగిన ఉపాధ్యాయులు ఉంటారని దాంతో ప్రతి విద్యార్థిపై శ్రద్ధతో చదువు చెబుతారని తెలిపారు. ప్రభుత్వం కూడా పాఠశాలలను గతంలో లాగా కాకుండా కార్పోరేట్ విద్యాసంస్థలకు ధీటుగా తయారు చేసి మంచి విద్యనందిస్తున్నట్టు తెలిపారు. ప్రైవేటు పాఠశాలలో కాకుండా ప్రతి తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలలోనే చదివించే విదంగా చూడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రదానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, కార్యదర్శి వేణుగోపాల్‌రెడ్డి, నాయకులు కళ్యాన్‌తో పాటు గ్రామ ప్రజలు అందికంగా పాల్గొన్నారు.

పోస్ట్ ఆఫీస్ ఏర్పాటు పట్ల ధన్యవాదాలు తెలిపిన ప్రజలు



నవతెలంగాణ-సదాశివపేట

కంబాలపల్లిలో పోస్ట్ ఆఫీస్ ఏర్పాటు చేయడం పట్ల గ్రామస్తులు సంబంధిత అధికారులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ మేరకు ఆ గ్రామ తాజా మాజీ సర్పంచ్‌తో పాటు మాజీ పాలకవర్గం మరియు గ్రామపెద్దలు తపాలా మండల అధికారి, సూపరింటెండెంట్ ఆఫ్ పోస్ట్ ఆఫీస్ ఎల్.వి మురళి కుమార్‌ను గురువారం శాలువాతో ఘనంగా సన్మానించారు. ఎన్నో ఏండ్లుగా గ్రామంలో పోస్ట్ ఆఫీస్ లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ఈ నేపథ్యంలో పోస్ట్ ఆఫీస్ ఏర్పాటు చేయడం పట్ల మురళి కుమార్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కంబాలపల్లి గ్రామం నందికంది సబ్‌పోస్ట్ ఆఫీస్ పరిధిలో వస్తుందని.. కంభాలపల్లి కేంద్రంగా కంభాలపల్లి, రేజింతల్ గ్రామాలకు పోస్టాఫీస్ సేవలు అందుబాటులోకి రానున్నాయి. ఈ సందర్భంగా డివిజనల్ ఎస్పీ మాట్లాడుతూ.. తాజా మాజీ సర్పంచ్, గ్రామస్తుల కోరిక మరియు కృషి మేరకు బ్రాంచ్ ఆఫీస్ ఏర్పాటు చేసినట్లు చెప్పారు. పోస్ట్ ఆఫీస్‌లోని ప్రతీ పథకాన్ని ప్రతీ ఇంటి గడపకు తీసుకువెళ్లి పోస్ట్ ఆఫీస్ అభివృద్ధికి కృషి చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో తాజా మాజీ ఉపసర్పంచ్ సుభాష్, మాజీ ఉపసర్పంచ్ జానీ, నాయకులు మరియు గ్రామ పెద్దలు సుధీర్ రెడ్డి, జంగయ్య, వీరయ్య, శేఖర్, శ్రీరామ్, బాబర్, రమేష్, సద్దామ్, తదితరులు పాల్గొన్నారు.

పీఏసీఎస్‌లో పతాకావిష్కరణ



నవతెలంగాణ-తూప్రాన్

78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలో భాగంగా తూప్రాన్ పిఎసిఎస్ కార్యాలయంలో చైర్మన్ మెట్టు బాలకృష్ణా రెడ్డి ఆధ్వర్యంలో జెండావిష్కరణ కావించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడాతూ ఇచ్చిన మాట ప్రకారం రుణమాఫీ మూడు విడతలుగా పూర్తి చేయడంతో రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ దీపక్ రెడ్డి, డైరెక్టర్లు సంతోష్ రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, ధరావత్ గోపి, సరిత, యాద గౌడ్ , ముత్యాలు, గుర్రని సత్యనారాయణ, వెంకటరెడ్డి, వెంకటమ్మ జావిద్ పాషా, శ్రీనివాస్ రెడ్డి,సీఈవో దినేష్,పిఎసిఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

టీపీసీసీ సోషల్ మీడియా కోఆర్డినేటర్‌గా రామాంజనేయులు



నవతెలంగాణ-కౌడిపల్లి

కౌడిపల్లి మండల టీపీసీసీ సోషల్ మీడియా కోఆర్డినేటర్‌గా రామాంజనేయులును నియమించారు. టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డి నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా రామాంజనేయులు మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే మదన్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్, రాష్ట్ర నాయకురాలు సుహాసినీ రెడ్డి, శేషాయి రెడ్డిలకు ధన్యవాదాలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత అన్ని గ్యారెంటీలు అమలు చేసిందన్నారు. కాంగ్రెస్ పార్టీ చేసే ప్రతి సంక్షేమ పథకాన్ని సోషల్ మీడియా ద్వారా ప్రజలకు చేరవేస్తామన్నారు. మండల అధ్యక్షులు శ్రీనివాసరావు కాంగ్రెస్ నాయకులు పాషా, ప్రవీణ్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్ వీర గౌడ్, రాజు లక్ష్మణ్, విష్ణు వర్ధన్ రెడ్డి, సుధాకర్ ప్రభాకర్, చారీ కిరణ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు

మోకుదెబ్బ ఉమ్మడి జిల్లాల ఇంచార్జీల నియామకం



నవతెలంగాణ-నార్సింగి

నిర్మల్ జిల్లా కేంద్రం లోని దివ్యా నగర్ లో గల గౌడ జన హక్కుల పోరాట సమితి మోకుదెబ్బ పొలిట్ బ్యూరో సమావేశం జరిగిందని సమితి జాతీయ ప్రధాన కార్యదర్శి కొండాపురం బాలరాజు గౌడ్ తెలిపారు. తెలంగాణ గౌడ సంఘాల జేఏసీ రాష్ట్ర చైర్మన్ అమరవేణి నర్సాగౌడ్ అధ్యక్షతన సమావేశం జరిగిందని, సమావేశంలో పలు తీర్మానాలు ఏకగ్రీవంగా చేశారన్నారు. సమావేశం లో జరిగిన తీర్మానాల గురించి బాలరాజు గౌడ్ వివరిస్తూ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 374 వ జయంతి వారోత్సవాలను ఈ నెల 18 నుంచి 25 వ తేదీ వరకు దేశ వ్యాప్తంగా, గ్రామ గ్రామాన ఎస్సి, ఎస్టీ, బీసీ, మైనారిటీ లను కలుపుకుని విగ్రహాలు ఉన్న చోట విగ్రహాల ముందు, విగ్రహాలు లేని చోట్లలో చిత్ర పటాలను ఏర్పాటు చేసి నివాళులు అర్పించాలని నిర్ణయించారని తెలిపారు. మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, తమిళనాడు రాష్ట్ర మహాసభలను ఏర్పాటు చేయాలని, సమావేశాలకు జాతీయ కమిటీ నాయకులు ఏర్పాట్లు చేయనున్నట్లు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాలలో కమిటీల నియామకం చేసి కొత్త నాయకత్వాన్ని చేర్చి రాష్ట్రం లో బలమైన సంఘంగా మోకుదెబ్బ ను తీర్చిదిద్దే బాధ్యత అప్పగించాలని, పొలిట్ బ్యూరో సభ్యులను, జాతీయ నాయకులను తెలంగాణ రాష్ట్ర ఉమ్మడి జిల్లాలకు ఇంచార్జీలుగా నియమించారని పేర్కొన్నారు. సమావేశం లో తీర్మానించి న ప్రకారం నిజామాబాద్, మహబూబ్ నగర్ జిల్లాలకు అమరవేణి నర్సాగౌడ్, రాగుల సిద్దిరములు గౌడ్ కు ఖమ్మం, మెదక్ జిల్లా కు కొండాపురం బాలరాజు గౌడ్, ఏవీ బాలేషం గౌడ్ కు రంగారెడ్డి జిల్లా, హైదరాబాదు, కరీం నగర్ లకు బాలసాని సురేష్ గౌడ్, ముత్యం నర్సింలు గౌడ్ కు నల్లగొండ, వరంగల్ కు అనంతుల రమేష్ గౌడ్, ఆదిలాబాద్ జిల్లా కు కేసరి ఆంజనేయులు గౌడ్ లను ఇంచార్జీలుగా నియమించారని వివరించారు. ఈ సమావేశంలో సిద్దిపేట, కామారెడ్డి, ఖమ్మం జిల్లాల అధ్యక్షులు పచ్చిమడ్ల స్వామి గౌడ్, కొండగోని రవీందర్ గౌడ్, మంద రామారావు గౌడ్ తదితరులు పాల్గొన్నారు

రైతులు, కార్మికుల శ్రేయస్సే లక్ష్యం



నవతెలంగాణ-జహీరాబాద్

నియోజకవర్గ రైతులు, కార్మికుల శ్రేయస్సే తమ లక్ష్యమని ట్రైడెంట్ పరిశ్రమ డైరెక్టర్ ఖిజర్ యఫై అన్నారు. గురువారం స్వతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని జహీరాబాద్ మండల పరిధిలోని ట్రైడెంట్ చక్కెర పరిశ్రమలో జాతీయ జెండాను ఎగురవేసిన ఎగరవేశారు. అనంతరం కార్మికులను, రైతులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ.. విద్యుత్ సరఫరా ప్రారంభమైన వెంటనే పరిశ్రమ సర్వీసింగ్ పనులు మొదలుపెడతామన్నారు. కార్మికులతో ముఖాముఖిగా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కార్మికులు డైరెక్టర్ దృష్టికి తీసుకువచ్చిన సమస్యలన్నింటినీ శాసశక్తుల పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కార్మిక నాయకులు రాములు యాదవ్ మాటాడుతూ. స్థానిక యాజమాన్యం ఉండటం రైతులకు, కార్మికులకు ఊరట కల్గించే అంశమన్నారు.కార్యక్రమంలో మొహమ్మద్ ఉమర్, మొహమ్మద్ రహేమన్, కార్మిక నాయ కులు, పరిశ్రమ కార్మికులు జగదీష్, రాజశేఖర్ రెడ్డి, తాహేర్ అలీ, తుక్కరం, ఆదర్శ్ కులకర్ణి, నగేష్, శంకర్, దిడిగి శంకర్, సీనియర్ పాత్రికేయులు టిడబ్ల్యూజెఎఫ్ నియో జాక వర్గ అధ్యక్షుడు సయ్యద్ మహెబూబ్ అలి తదితరులు పాల్గొన్నారు.

ఇన్స్‌పైర్ అవార్డు స్కాలర్ షిప్స్‌కు ఎంపికైన గీతా కళాశాల విద్యార్థులు



నవతెలంగాణ-మనోహరాబాద్

కేంద్ర ప్రభుత్వం నుంచి ప్రకటించే ఇన్స్‌పైర్ అవార్డు స్కాలర్ షిప్స్‌కు తమ కళాశాల నుంచి ఐదుగురు విద్యార్థులు ఎంపికైనట్లు గీతా కళాశాల ప్రిన్సిపల్ టి. రాజు పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం నిన్న ప్రకటించిన ఇన్స్‌పైర్ అవార్డు మరియు స్కాలర్ షిప్స్‌కు ఎంపికైన వారిలో కళాశాలకు చెందిన ఎస్‌కె. కౌసర్, శ్రీజా, ఆర్,లహరి, బి స్వప్న, డి అభినయశ్రీలు ఎంపికైనట్టు తెలిపారు. ఈ సందర్బంగా కళాశాల కరస్పాండెంట్ రామాంజనేయులు, చైర్‌పర్సన్ ఉషా, ప్రిన్సిపల్ టి. రాజు, ఉపాద్యాయ బృందం విద్యార్థులను అభినందించారు. అనంతరం కళాశాల ప్రిన్సిపల్ టి. రాజు మాట్లాడుతూ తమ కళాశాల నుంచి ఐదుగురు విద్యార్థులు ఇన్స్‌పైర్ అవార్డు మరియు స్కాలర్ షిప్స్‌కు ఎంపికకావడం ఎంతో ఆనందంగా ఉందని తెఇపారు. ఎంపికైన విద్యార్థులకు కేంద్రప్రభుత్వం నుండి సంవత్సరానికి 80 వేల చొప్పున ఐదు సంవత్సరాలకు గాను నాలుగు లక్షల రూపాయలను అందజేస్తారని ఆయన తెలిపారు.

50 క్వింటాళ్ల రేషన్ బియ్యం పట్టివేత



నవతెలంగాణ-జగదేవపూర్

జగదేవపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని దౌలాపూర్ గ్రామ శివారులో మాలోతు శ్రీకాంత్, గ్రామం పుట్టగూడెం,మండలం రాజుపేట, జిల్లా యాదాద్రి భువనగిరి అశోక్ లీలాండ్ వాహనం నెంబర్ టీఎస్ 08యూజీ 4454 గల దానిలో ఎలాంటి ప్రభుత్వ అనుమతి లేకుండా ప్రభుత్వ రేషన్ బియ్యం అక్రమంగా తరలిస్తున్నారని నమ్మదగిన సమాచారంపై గజ్వేల్ రూరల్ సీఐ మహేందర్ రెడ్డి, జగదేవపూర్ ఎస్ఐ చంద్రమోహన్, సిబ్బందితో కలిసి వెళ్లి పట్టుకొని కేసు నమోదు చేసి పరిశోధన ప్రారంభించారు. ఈ సందర్భంగా గజ్వేల్ రూరల్ సీఐ మహేందర్ రెడ్డి జగదేవపూర్ ఎస్ఐ చంద్రమోహన్ లు మాట్లాడుతూ పోలీస్ కమిషనర్ ఆదేశానుసారం జిల్లాలో ఎక్కడైనా ప్రభుత్వ అనుమతి లేకుండా ఇసుక పీడీఎస్ రైస్ అక్రమ రవాణా చేసిన నిల్వ ఉంచిన, చట్ట ప్రకారం కేసులు నమోదు చేసి చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. జూదం, గ్యాంబ్లింగ్ చట్ట వ్యతిరేక కార్యక్రమాలపై పటిష్టమైన నిఘా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. గ్రామాలలో,పట్టణాలలో ఇసుక అక్రమ రవాణా చేసిన, పీడీఎస్ రైస్ అక్రమంగా దాచిపెట్టిన రవాణా గ్యాంబ్లింగ్, పేకాట, గుట్కాలు కలిగి ఉన్న రవాణా చేసిన, మరిఏదైనా చట్ట వ్యతిరేకమైన కార్యక్రమాలు ఎవరైనా నిర్వహిస్తున్నట్లు తెలిస్తే వెంటనే డయల్ 100 లేదా జగదేవాపూర్ పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. సమాచారం అందించిన వారి పేర్లు గోప్యంగా ఉంచుతామన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ రమణారెడ్డి, హెడ్ కానిస్టేబుల్ తాజుద్దీన్, పోలీస్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

పోతాన్ పల్లిలో త్రివర్ణ పతాకావిష్కరణ



నవతెలంగాణ - తూప్రాన్

పోతాన్ పల్లి గ్రామంలో 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద పంచాయతీ కార్యదర్శి అశోక్ జెండా ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా స్వాతంత్ర్య సమరయోధులను గుర్తు చేస్తూ వారి త్యాగాలను,బ్రిటిష్ తెల్ల దొరలపై పోరాటాలను స్మరించుకున్నారు. పోతాన్ పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు బాగారెడ్డి జెండా ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచి కారింగుల సంతోషా సిద్దిరెడ్డి,మాజీ మండల కో ఆప్షన్ సభ్యులు మహ్మద్ అలీ, మాజీ సర్పంచ్ గోకని జగన్ గౌడ్,జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాగారెడ్డి, ఉపాధ్యాయులు హరికిషన్ రెడ్డి,విష్ణువర్ధన్,నందు,శిల్ప, భాస్కర్,నాగరాజు,గ్రామ పుర ప్రముఖులు వడ్ల రాజు,నల్ల ఇంద్రసేన రెడ్డి,గుర్రం శ్రీకాంత్,గోకని మహేష్ గౌడ్,జోడు పోచయ్య,ఫీల్డ్ అసిస్టెంట్ ఎర్ర యాదగిరి,యువజన సంఘం నాయకులు సల్ల వెంకటేష్, మాజీ ఆర్మీ జవాన్ బలిజ వీరేష్, అంగన్వాడీ టీచర్లు సిద్ధమ్మ,లలిత, సీఏ షబానా బేగం, ఆశా వర్కర్ స్వప్న,మహిళా సమైక్య నాయకురాలు హేమలత,స్కూల్ చైర్మన్ బాలమణి,తదితరులు పాల్గొన్నారు.